


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★



దేశాన్ని ఇరకాటంలోకి నెట్టిన నరేంద్ర మోదీ సామర్థ్యం 04

02 జపాన్ తొలి మహిళా ప్రధానిగా సనే తకచి

ఎక్కడా కనిపించని దీపావళి ఆంక్షలు 05



సంపుటి 08, సంచిక: 320 | బుధవారం | 22-10-2025 | ఖమ్మం | Published from: **Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar** | పేజీలు: 12+8 | వెల రూ. 5.00




# జనంలోకి రండి

- దేశాభివృద్ధిలో భాగస్వాములు కండి... తెలంగాణ పునర్నిర్మాణం కోసం విధులు నిర్వర్తించండి

## మావోయిస్టులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

- శాంతి భద్రతలు కాపాడటంలో అమరులవుతున్న పోలీసులు
- వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండ
- పోలీసు అమరుల సంస్మరణ కార్యక్రమంలో సిఎం శ్రద్ధాంజలి



ప్రజాపక్షం/హైదరాబాద్

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని, ఇటీవల అనేక మంది లొంగిపోయారని. మిగతా వారు కూడా లొంగిపోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, తెలంగాణ పునర్నిర్మాణం కోసం తమ విధులను నిర్వర్తించేందుకు జనజీవన స్రవంతిలో కలవాని సూచించారు. 2008లో ఒడిశాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు హైదరాబాద్‌లోని గాజుల రామారంలో 200 గజాల స్థలం కేటాయించామని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోషామహల్ పోలీసు గ్రౌండ్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమానికి సిఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సిఎం ఆవిష్కరించి.. తొలి ప్రతిని డిజిపి శివధర్‌కు అందించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తూ.''పోలీసు అంటే సమాజానికి నమ్మకం, భరోసా. మన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులు ఎందరో ఉన్నారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందాలను నియమించాం.

### ఏమిచ్చినా మీ రుణం తీర్చుకోలేము ..

తెలంగాణ పోలీసు శాఖ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబి, ఎసిబి,సిఐడి, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సిసిఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపిఎస్‌ల సారథ్యం వహించడం తరువాయి 2లో



# బిజెపికి చంద్రబాబు మద్దతు ఎంతకాలం?

- మోదీ, అమిత్‌షాకు ఎపి సిఎం ఎందుకు తలవంచుతున్నారు
- సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా నిలదీత
- బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులతో ప్రమాదమని ఆందోళన

**అమరావతి :** గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి ప్రజలు పూర్తిస్థాయి మెజార్టీ ఇవ్వలేదని, అది బిజెపికి ఒక రాజకీయ పరాజయమని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా పునరుద్ఘాటించారు. చంద్రబాబు, నితీశ్‌కుమార్ మద్దతుతోనే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కొనసాగుతోందన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ కలిసి భారత్‌ను ఫాసిస్టు దేశంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి ప్రతికూల పార్టీ అయిన బిజెపికి చంద్రబాబు ఎంతకాలం మద్దతు ఇవ్వబోతున్నారంటూ సూటిగా ప్రశ్నించారు. మోదీ, అమిత్‌షాకు చంద్రబాబు ఎందుకు తలవంచుతున్నారని నిలదీశారు. సిపిఐ ఎపి రాష్ట్ర సమితి సమావేశం విజయవాడలోని తరువాయి 2లో

సిపిఐ ఎపి రాష్ట్ర కార్యదర్శిగా

# గుజ్జుల ఈశ్వరయ్య



సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడ దాసరిభవన్‌లో మంగళవారం సిపిఐ ఎపి రాష్ట్ర సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి రామకృష్ణ పాండ హాజరయ్యారు. పి.దుర్గాభవానీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శిగా ఈశ్వరయ్య పేరును జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ప్రతిపాదించగా... పార్టీ సీనియర్ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు బలపర్చారు. కడప జిల్లాకు చెందిన ఈశ్వరయ్య విద్యార్థి దశ నుంచి ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్‌లో తరువాయి 2లో

# ఇద్దరు పిల్లల నిబంధనకు ఆర్డినెన్స్

ముసాయిదాను 23న జరిగే కేబినెట్‌లో ఆమోదించి గవర్నరకు పంపాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయం



ప్రజాపక్షం/హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికలలో ఇద్దరు పిల్లలకు మించిన వారు పోటీకి అనర్హులనే నిబంధనను ఎత్తివేసేందుకు ఆర్డినెన్స్ తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి 'ఆర్డినెన్స్ ముసాయిదా' ఈ నెల 23న జరిగే రాష్ట్ర మంత్రివర్గంలో ఆమోదించి, ఆ తర్వాత గవర్నర్ వద్దకు పంపించనున్నారు. ఇద్దరు పిల్లల నిబంధనను తొలగిస్తూ ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకు మించిన వారు పోటీకి అనర్హులుగా ఉన్న తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 21(3) ను సడలించే దస్త్రాంపైన మంత్రి దనసరి అనసూయ సీతక్క మంగళవారం సంతకం చేశారు. రాష్ట్ర మంత్రివర్గం ముసాయిదా బిల్లును గవర్నర్ వద్దకు పంపించనున్నారు. అలాగే ఇటీవల తరువాయి 2లో

# రియాజ్ ఎన్‌కౌంటర్

- కానిస్టేబుల్ గన్ లాక్కొని ట్రిగ్గర్ నొక్కే ప్రయత్నం
- ఆర్ఐ కాల్పుల్లో హతం :సిపి
- ప్రమోద్ కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా




ప్రజాపక్షం/నిజామాబాద్

కానిస్టేబుల్‌ను దారుణంగా పొడిచి చంపిన పాత నేరస్తుడు రియాజ్ పోలీసుల కాల్పుల్లోమృతి చెందినట్లు సిపి సాయిచైతన్య వెల్లడించారు. సారంగాపూర్ ప్రాంతంలో అరెస్ట్ చేసిన అనంతరం గాయపడిన రియాజ్‌ను ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందించామని ఈ క్రమంలోనే సోమవారం ఉదయం ఆస్పత్రిలోని 4వ అంతస్తులో రియాజ్ బందోబస్తు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ గన్ లాక్కొని ట్రిగ్గర్ నొక్కే ప్రయత్నం చేశాడన్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్రమత్తమైన (ఆర్ఐ) రియాజ్‌పై కాల్పులు జరపడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సిపి స్పష్టం చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌పై దర్యాప్తు కొనసాగుతుందన్నారు. ఇదిలా ఉండగా రియాజ్ మృతితో ప్రభుత్వ ఆస్పత్రి బయట పోలీసులు, ప్రజలు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. నిజమైన నరకాసుర సంహారణ జరిగిందని ప్రజలు సంబరాల్లో పాల్గొన్నారు. రియాజ్ ఎన్‌కౌంటర్‌తో కానిస్టేబుల్ ప్రమోద్ ఆత్మకు శాంతి చేకూరిందని పలువురు పేర్కొన్నారు. ప్రమోద్ కుటుంబ సభ్యులు రియాజ్ తరువాయి 2లో

# గాజా కాల్పుల విరమణ గాలిలో దీపం!

- ఒప్పందాన్ని హమాస్ ఉల్లంఘించిందని ట్రంప్ బహిరంగ వ్యాఖ్యలు
- సరిదిద్దుకోకపోతే మీ సంగతి చూస్తామని హెచ్చరిక
- పది రోజుల్లో 80 మంది పాలస్తీనియన్లు మృతి



**జెరూసలెం:** గాజాలో మళ్ళీ ఆందోళనకర పరిణామాలు నెలకున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని హమాస్ ఉల్లంఘించిందని వైట్‌హౌస్‌లో పాత్రికేయులవద్ద ట్రంప్ బహిరంగ వ్యాఖ్యలు చేశారు. హమాస్ తనను తాను సరిదిద్దుకోకపోతే మేమే వారి సంగతి చూస్తామని హెచ్చరిక చేశారు. ఆదివారం ఇజ్రాయెల్ సైన్యం దాడుల తర్వాత ట్రంప్ పైవిధంగా వ్యాఖ్యానించారు. దీంతో కాల్పుల విరమణ ఒప్పందం గాలిలో రెపరెపలాడే దీపంలా మారింది. ప్రత్యర్థి తెగల ముఠాలపై హమాస్ దాడులు, వారిని బహిరంగంగా ఉరితీయడాన్ని కూడా ట్రంప్ ప్రస్తావించారు. 20 అంశాల శాంతి ప్రణాళిక ప్రకారం గాజాలో ఈనెల 11వ తేదీన కాల్పుల విరమణ అమలులోకి వచ్చినప్పటినుండీ ఒప్పందాన్ని ఉల్లంఘించారంటూ హమాస్–ఇజ్రాయెల్ సైనిక దళాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇజ్రాయెల్ సైన్యం తరువాయి 2లో





# పాతవారికి వర్తించదు

హెచ్–1బి వీసా పొందేందుకు లక్ష డాలర్ల నిబంధనపై అమెరికా స్పష్టీకరణ

**న్యూయార్క్:** అమెరికా వెళ్ళేందుకు హెచ్–1బి వీసా పొందడానికి లక్ష డాలర్లు ఒకేసారి చెల్లించాలనే నిబంధన పాత వారికి వర్తించదని ఇప్పటికే ఒక క్లారిటీ వచ్చింది. అదేవిధగా కొత్త మార్గదర్శకాల ప్రకారం అమెరికాలో తమ నివాసాన్ని పొడిగించుకోవాలని కోరుకునేవారికి, తమ స్టేటస్‌ను మార్చుకోవాలని కోరుకునేవారికి కూడా ఈ వీసా కింద లక్షడాలర్లు చెల్లించాలనే నిబంధన వర్తించదు. హెచ్–1 బి వీసాకు సంబంధించిన తాజా మార్గదర్శకాలు పాతవారికి చాలా ఉపశమనాలు కలిగిస్తున్నాయి. ఈ వీసాలను మంజూరు చేయడానికి ఇక మీదట తరువాయి 2లో

# 'జూబ్లీహిల్స్'కు ముగిసిన నామినేషన్లు

## అర్ధరాత్రి వరకూ కొనసాగిన ప్రక్రియ : భారీగా దాఖలు




ప్రజాపక్షం/హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కీలకమైన నామినేషన్‌ల ఘట్టం మంగళవారం ముగిసింది. చివరి రోజు 3 గంటలలోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో గేట్‌లోపల ఉన్నవారందరికీ నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం కల్పించారు. మధ్యాహ్నం 3 గంటలలోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చిన వారికి ఎన్నికల అధికారులు టోకెన్లు ఇచ్చారు. రాత్రి 9 గంటల వరకు 110 నామినేషన్‌లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. నామినేషన్‌ల తరువాయి 2లో






# ప్రపంచం
WORLD NEWS

## మడగాస్కర్ ప్రధానమంత్రిగా రాజోనరివెలో

**ఆంటనానరివో :** ఆగ్నేయ ఆఫ్రికా తీరప్రాంత దేశం మడగాస్కర్‌కు రాజోనరివెలో ప్రధానమంత్రిగా నియమితులయ్యారు. సైనిక కుట్రద్వారా అధికారం చేజిక్కించుకుని గడచిన శుక్రవారం దేశాధ్యక్షుడుగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సైనిక నాయకుడు రాండ్రియా నిరినా కొత్త ప్రధానమంత్రిగా రాజోనరివెలోను నియమించారు. దేశ మాజీ ప్రధానమంత్రి ఆండ్రీ రాజోలినా ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ సహాయంతో ఆ దేశ యుద్ధవిమానంలో సురక్షిత ప్రాంతానికి వెళ్ళిపోయిన తర్వాత ఈ పరిణామాలు సంభవించాయి. దేశంలో తనకు ప్రాణహాని ఉందని, అందుకే దేశం వదలివెళ్ళిపోతున్నానని, ఐనాగానీ ప్రధానమంత్రి పదవి తనదేనని ఆయన ప్రకటించారు. కానీ పార్లమెంటు ఆయనను అభిశంసన తీర్మానం ద్వారా పదవి నుండి తొలగించింది. ఈ లోపు సైనిక నాయకుడు దేశాధికారం స్వాధీనం చేసుకున్నారు. దేశంలో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగిపోవడంతో యువకులు వీధుల్లోకి వచ్చి గడచిన కొద్ది వారాలుగా హింసాత్మక ప్రదర్శనలు చేసిన తర్వాత ఈ పరిణామాలన్నీ సంభవించాయి.

## జపాన్ తొలి మహిళా ప్రధానిగా సనే తకచి

### తొలి మహిళా ఆర్థికమంత్రిగా కటయామా





**టోక్యో:** జపాన్‌లో మొట్టమొదటిసారి ఒక మహిళ ప్రధానమంత్రిగా సనే తకచి (64) ఎన్నికయ్యారు. అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ నాయకురాలు తకచిని ఆదేశ పార్లమెంటు ప్రధానమంత్రిగా ఎన్నుకుంది. జపాన్ ఇన్నొవేషన్ పార్టీతో కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకుకు లిబరల్ డెమోక్రటిక్‌పార్టీకి ఒప్పందం కుదిరింది. 1993 నుండి 2003 వరకూ తకచి చట్టసభలో సభ్యురాలుగా ఉన్నారు. తర్వాత 2005 నుండి విరామం లేకుండా దిగువసభకు ఎన్నిక అవుతున్నారు. గతంలో అమె అనేక మంత్రిపదవులు నిర్వహించారు. షింజో అబే, ఫుమియో కిషిదా ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేశారు. లిబరల్ డెమోక్రటిక్‌పార్టీకి దిగువసభలో 196 స్థానాలు ఉండగా, ఆమె కూటమిలో భాగస్వామి జపాన్ ఇన్నొవేషన్ పార్టీకి 35 స్థానాలున్నాయి. 465 స్థానాలున్న దిగువసభలో ఏ పార్టీ మెజార్టీ పొందాలన్నా 233 స్థానాలు గెలుచుకోవాలి. ప్రస్తుతం దిగువసభలో ఏ పార్టీకీ పూర్తి మెజారిటీ లేదు. ప్రధాన ప్రతిపక్షం సిడిపికి 148 స్థానాలున్నాయి. దిగువసభలో తకచీకి 237 ఓట్లు వచ్చాయి. అమెపై పోటీ పడిన కాన్సిట్యూషనల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ జపాన్ నాయకుడు యషిహికో నోడాకు 149 లభించాయి. దీంతో ఆమె రన్నాఫ్ ఓటింగ్ తప్పించుకున్నారు. ఓటింగ్ సమయంలో ఆమెపై ప్రశంసలు కురిపించిన సభ్యులు ఎన్నికైన తర్వాత కూడా ఆగకుండా కరతాళ ధ్వనులు చేస్తూ ఆమెకు స్వాగతం పలికారు. ఐతే ఎగువసభ సెనేట్‌లో ఆమె రన్నాఫ్‌లోనే పదవిని గెలుచుకున్నారు. లిబరల్ డెమోక్రటిక్ పార్టీకి ఎగువసభలో మెజారిటీ లేదు. మొదటి రౌండులో ఆమెకు సెనేట్‌లో మెజారిటీ రాలేదు. మొత్తం 246 స్థానాలున్న సెనేట్‌లో రెండో రౌండులో ఇన్నొవేషన్ పార్టీ మద్దతుతో ఆమెకు బొటాబొటీగా 123 ఓట్లు రాగా, ప్రత్యర్థికి 120ఓట్లు లభించాయి. అదేవిధంగా జపాన్ మొట్టమొదటి మహిళా ఆర్థికమంత్రిగా సత్సుకి కటయామాకు ఆమె మంత్రివర్గంలో అవకాశం లభించింది. ఇంతకుముందు ఆర్థికశాఖలో ఆమె ఉన్నతాధికార బాధ్యతలు నిర్వహించారు. ఆమె మాజీ మంత్రి కూడా. సంప్రదాయ భావాలకు పుట్టినిల్లులాంటి ఆలోచనలుగల చట్టసభ సభ్యుడు మినోరూ కిహారాను చీఫ్ క్యాబినెట్ కార్యదర్శిగా నియమితులయ్యారు. అన్ని కీలక మంత్రిత్వశాఖలను ఆయన సమన్వయం చేస్తారు. దీంతో మొదటిసారి జపాన్ ప్రభుత్వ పరిపాలన మహిళల చేతుల్లోకి వెళ్ళింది. జపాన్‌లో అనేక సంవత్సరాలుగా ప్రధానమంత్రులు అవినీతి ఆరోపణలతో రాజీనామాలు చేస్తూ వస్తున్నారు.

## చైనాలో ప్రపంచ హైస్పీడ్ బుల్లెట్ రైలు

### గంటకు 453 కి.మీ. వేగంతో ప్రయాణం



**బీజింగ్ :** ప్రపంచంలో ఏ దేశంలో లేనివిదంగా హైస్పీడుతో ప్రయాణం చేయగల రైలును ప్రయోగ ప్రాతిపదికపై చైనాలో నడిపారు. ప్రత్యేకంగా నిర్మించిన రైల్వే మార్గంలో ఈ వరల్డ్ హై స్పీడు రైలు గంటకు 453 కి.మీ (దాదాపు 280 మైళ్ళు) వేగంగా ప్రయాణం చేసింది. సిఆర్–450 పేరుతో పిలిచే ఈ ప్రపంచ హైస్పీడు బుల్లెట్ రైలును ప్రయోగ ప్రాతిపదికపై నడిఇపించి ప్రయాణికులను తీసుకువెళ్ళడానికి ఇక సిద్ధమైందని, ఈ సిఆర్–450కి ప్రయాణికులను మోసుకెళ్ళే అన్ని అర్హతలూ వచ్చాయని అధికారులు నిర్ధారించారు. ఐతే వాణిజ్య సేవల నిమిత్తం 400 కి.మీ వేగంతో మాత్రమే దీనిని నడుపుతారు. ఈ రైలు అంతవేగంగా ప్రయాణం చేస్తూ కేవలం 4.40 నిమిషాల్లో కదలకుండా ఆగిపోగలస్థితికి రాగలదు. ఎదురు–బదురు ప్రయాణం చేసే ఈ రైళ్ళు ఉమ్మడిగా ఇంతకుముందు చైనా ప్రవేశపెట్టిన సిఆర్–400 రైలుతో పోల్చి చూస్తే ఈ రైలు సొగసైన ముక్కు ఇంకా చాలా పొడవుగా సూదిగా ఉంటుంది. ఏరోడైనమిక్స్‌లో 50 టన్నుల బరువు తగ్గుతుంది. మొత్తం 896 కి.మీ వేగంగా ప్రయాణం చేయగలవు. ఈ రైలు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఆరు లక్షల కి.మీ ప్రయాణం చేయగలదు.

చైనా తూర్పు ప్రాంతం షాంఘై నుండి చైనా పశ్చిమ ప్రాంతంలో ఉన్న నగరం చెంగ్డూ వరకూ ఈ హైస్పీడ్ సిఆర్–450ని ఇకమీదట రాకపోకలు సాగించేందుకు సన్నద్ధమైనట్లు ''సైన్స్ అండ్ టెక్నాలజీ'' డైలీ సోమవారం ప్రకటించింది. గత ఏడాది నవంబరు 26న చైనా అధికారికంగా ప్రపంచం ముందుకు తీసుకువచ్చింది. ఈ రైలులో గాలి ధ్వని వినబడేందుకు అవకాశం లేకుండా పూర్తి ఏర్పాట్లు ఉంటాయి. అదేవిధంగా విశాలమైన క్యాబిన్‌లో సైకిళ్ళు, వీల్‌ఛైర్లు తీసుకువెళ్ళడానికి ఏర్పాట్లు ఉన్నాయి. దీనివల్ల బీజింగ్–షాంఘై మార్గంలో రైల్వే ప్రయాణికుల ప్రయాణ సమయం దాదాపు మూడు గంటలు తగ్గిపోతుంది. ప్రయాణికులకు మూడు గంటలు సమయం ఆదా అవుతుంది.

## ఫ్రెంచ్ మాజీ అధ్యక్షుడు సర్కోజీకి నేటి నుండి ఐదేళ్ళు జైలుశిక్ష

**పారిస్:** అవినీతి ఆరోపణల కేసులో నేరస్థుడుగా రుజువైన ఫ్రెంచ్ మాజీ అధ్యక్షుడు సర్కోజీ (70)కి మంగళవారం నుండి జైలుశిక్ష అమలు చేయడం ప్రారంభించారు. ఐదు సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించేందుకు ఆయనను పారిస్‌లో ప్రధాన జైలుకు తరలించారు. ఫ్రాన్స్ చరిత్రలో ఏ దేశాధ్యక్షుడూ ఈ విధంగా ఇప్పటివరకూ చెరసాల పాలు కాలేదు. 2007 మే నుంచి 2012 మే వరకూ ఆయన ఫ్రెంచ్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. లిబరల్ కన్జర్వేటివ్‌లకు చెందిన ద రిపబ్లికన్స్‌పార్టీ నాయకుడు సర్కోజీ. ఎన్నికల్లో విజయం సాధించేందుకు లిబియా నియంత గడాఫీ నుండి అక్రమంగా దేశానికి నిధులు తెచ్చుకున్నారన్న ఆరోపణలు న్యాయస్థానంలో రుజువు కావడంతో ఆయనకు ఐదేళ్ళు జైలుశిక్ష పడింది. పారిస్‌లోని 16వ జిల్లాలో ఉన్న ఆయన విల్లా నుండి భార్య కార్లా బ్రూనీ సర్కోజీ చేతిలో చేయివేసుకుని జైలుకు వెళ్ళేందుకు బయటకు నడచివెళుతుంటే చుట్టూ చేరిన ఆయన అభిమానులు జేజేలు పలికారు. ఆయన ఇద్దరు కుమారులు కూడా ఆయన వెంటే ఉన్నారు. మోంట్‌పార్నస్సే జిల్లాలోని 19వ శతాబ్దంనాటి జైలుకు చేరుకోగానే జైలు వెలుపల వందల మంది అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు ఆయన జైలు గదిలోకి ప్రవేశించారు.

## అమెరికా–ఆస్ట్రేలియా మధ్య అరుదైన ఖనిజ వాణిజ్య ఒప్పందం



**వాషింగ్టన్:** అమెరికా–ఆస్ట్రేలియా మధ్య అరుదైన ఖనిజాలపై వాణిజ్య ఒప్పందం జరిగింది. ఒప్పందం ప్రకారం రాబోయే ఆరునెలల్లో ఈ ప్రాజెక్టులను ప్రారంభించేందుకు రెండు దేశాలూ 100 కోట్ల డాలర్ల పెట్టుబడులు సమకూరుస్తాయి. అమెరికాలో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్ వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో సమావేశం సందర్భంగా ఈ ఒప్పందంపై నాయకులు ఇద్దరూ సోమవారం సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ఆస్ట్రేలియాకు అతిపెద్ద వ్యూహాత్మక విజయంగా గార్డియన్ పత్రిక పేర్కొంది. గనుల తవ్వకం దగ్గర నుండి ప్రాసెసింగ్ ఎగుమతుల వరకూ ఈ రెండు దేశాల భాగస్వామ్యం ఉంటుంది.

ఇండో–పసిఫిక్ ప్రాంతంలో ఒక భద్రతా కూటమిగా ఏర్పడిన (అమెరికా,బ్రిటన్, ఆస్ట్రేలియా) 'అకుస్'పై ట్రంప్ ఇచ్చిన అస్పష్టమైన వాగ్దానాలకు ఆస్ట్రేలియా ప్రభుత్వం కేరింతలు కొట్టడాన్ని చైనా పరిశీలకులు ప్రస్తావిస్తూ, అమెరికాతో ఉన్న బలమైన మిత్రత్వాన్ని దీర్ఘకాలంలో కాపాడుకోవడంలో ఆస్ట్రేలియా భవిష్యత్తులో చాలా సమస్యలు ఎదుర్కొంటుందని విమర్శించారు. ఈ అరుదైన ఖనిజాల ఎగుమతులపై ఇటీవల చైనా ప్రభుత్వం కొత్త నియంత్రణలు విధించిన తర్వాత చైనా–అమెరికా మధ్య మళ్ళీ వాణిజ్య ఉద్రిక్తతలు తలెత్తిన పూర్వరంగంలో ఆస్ట్రేలియాతో ట్రంప్ చేసుకున్న ఈ వాణిజ్య ఒప్పందం ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. ఐతే చైనా పరిశీలకులు మాత్రం స్వల్పకాలంలో చైనా సరఫరా వ్యవస్థ ఈ ఒప్పందం వల్ల చెక్కుచెదిరే అవకాశం లేదని అన్నారు. ఎ.ఐ, సెల్‌ఫోన్లు వంటి కీలకమైన సాంకేతిక పరికాలను తయారు చేయడానికి ఉపయోగపడే అరుదైన మూలకాలను సరఫరా చేయడంలో ప్రపంచవ్యాప్తంగా చైనా దేశమే అగ్రస్థానంలో ఉంది. తన దేశీయ ప్రయోజనాలకే చైనా అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని వీటిపై నియంత్రణల సందర్భంగా చైనా ప్రకటించింది.

## ట్రంప్–పుతిన్ భేటీలో నేనూ పాల్గొంటా : జెలెన్‌స్కీ విజ్ఞప్తి

**కీవ్ :** బుడాపెస్ట్‌లో త్వరలో ట్రంప్–పుతిన్ మధ్య రెండోసారి శిఖరాగ్ర సమావేశానికి తాను కూడా వెళతానని ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. యూరప్ కూడా ఆయన విజ్ఞప్తికి మద్దతు పలికింది. హంగేరీ మధ్యవర్తిగా నాయకులిద్దరి మధ్య త్వరలో సమావేశానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రష్యాతో జరిగే యుద్ధంలో ఉక్రేన్ గెలిచే అవకాశాలు లేవని ట్రంప్ తాజాగా బహిరంగ వ్యాఖ్యలు చేసిన తరుణంలో యూరోపియన్ యూనియన్ ప్రతినిధులు కూడా బుడాపెస్ట్ సమావేశంలో భాగస్వాములు కావాలని గట్టిగా కోరుతున్నారు. గాజాలో ఒప్పందం కుదిరిన తర్వాత గత వారం లో జెలెన్‌స్కీ వాషింగ్టన్ వెళ్ళి ట్రంప్‌తో సమావేశమయ్యారు. తోమాహక్ క్షిపణులు సరఫరా చేయాలని అడిగారు. కానీ అందుకు ట్రంప్ తిరస్కరించి పుతిన్‌తో త్వరగా ఒప్పందం చేసుకోవాలని హితవాక్యాలు పలికి పంపారు. ఇంతకుముందు అలాస్కాలో జరిగిన శిఖరాగ్ర సదస్సులో కూడా తనను భాగస్వామిగా చేర్చాలని జెలెన్‌స్కీ కోరారు. తాము లేకుండా ఉక్రేన్‌పై చర్చలు సఫలమయ్యే అవకాశం లేదని కూడా జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. ఇప్పుడు కూడా అదే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేస్తున్నారు. చర్చలు వాయిదా వేసేందుకు పుతిన్ ప్రయత్నం చేస్తున్నారని, ఒక గడువంటూ లేకుండా కాలయాపన చేస్తున్నారనీ యూరోపియన్ యూనియన్ నాయకులు విమర్శిస్తున్నారు. అదేవిధంగా రష్యా దళాలు ఆక్రమించిన భూభాగాన్ని తిరిగి ఇచ్చేందుకు కూడా పుతిన్ ఇష్టపడటంలేదని విమర్శించారు. అంతర్జాతీయ సరిహద్దులను బలవంతంగా మార్చకూడదన్న నిబంధనలకు కట్టుబడి ఉండాలని కూడా వారు కోరుతున్నారు.

## నిబంధన ఎత్తివేతకు ఆర్డినెన్స్

(మొదటి పేజీ తరువాయి)

బిసి రిజర్వేషన్ల అంశంపైన సుప్రీం కోర్ట్ ఇచ్చిన పూర్తి తీర్పుపైన కూడా మంత్రివర్గంలో చర్చించి, దీనికి సంబంధించి ఒక నిర్ణయానికి వచ్చే అవకాశాలు ఉన్నాయనే ఉహాగానాలు వినిపిస్తున్నాయి. కాగా ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు చెందిన బిల్లులు, స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్లు మించరాదనే బిల్లు కూడా పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే.

## గుజ్జుల ఈశ్వరయ్య

(మొదటి పేజీ తరువాయి)

క్రియాశీలక పాత్ర పోషించారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, రైతు తదితర ఉద్యమాల్లో తనదైన ముద్రవేశారు. ప్రజా సమస్యల పరిష్కారంపై నిరంతర పోరాటాలు నిర్వహించారు. ఇంతవరకు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగాను, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈశ్వరయ్య ఇకపై ఎపి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈశ్వరయ్యకు డి.రాజా, రామకృష్ణ పాంద, కె.రామకృష్ణ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈశ్వరయ్య నేతృత్వాన పార్టీ బలోపేతం కావాలని, బలమైన ప్రజా ఉద్యమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఒంగోలులో ఆగస్టు 23 నుంచి 25 వరకు సిపిఐ ఎపి రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఆ సందర్భంగా సిపిఐ ఎపి రాష్ట్ర నూతన సమితి 102 మందితో ఏర్పడింది. వారిలో 33 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికవ్వగా, రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక వాయిదా పడింది. జాతీయ మహాసభల అనంతరం రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకుంటామని పార్టీ నాయకత్వం ప్రకటించింది. జాతీయ మహాసభలు ముగియడంతో, తాజాగా ఈశ్వరయ్య ఏకగ్రీవ ఎన్నికను అధికారికంగా డి.రాజా ప్రకటించారు.

## జనంలోకి రండి

(మొదటి పేజీ తరువాయి)

మా ప్రభుత్వానికి గర్వకారణమని అన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డిసిపిలుగా ఏడుగురు మహిళా అధికారులే అని చెప్పారు. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపిఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోందన్నారు. ఒకవైపు నేరాల అదుపు, మరోవైపు నేరాల విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, పగటి గస్తీ, రాత్రి గస్తీ, బందోబస్తు, ఇంతటి కఠినమైన సవాళ్లతో బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 16 వేల మంది కానిస్టేబుల్స్, ఎస్ఐలను రిక్రూట్ చేసింది. రాజకీయ జోక్యం లేకుండా పోలీసులు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పించాం. సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్ళల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం. మెడికల్ సీట్లలోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నామన్నారు.

**రాష్ట్రంలో ఆరుగురు అమరులైన పోలీసులు..**

డిజిపి బి.శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. తీవ్రవాదం, ఉగ్రవాదం, మతతత్వ ధోరణులు, సంఘ విద్రోహ శక్తులు, అసాంఘిక శక్తులను, వ్యవస్థీకృత నేరస్థులను ఎదుర్కొంటూ, ప్రాణాలను ఫణంగా పెట్టి దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 191 మంది పోలీసులు వీరమరణం పొందారు. అందులో తెలంగాణకు చెందిన ఆరుగుర మరణించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రేహౌండ్స్ కమాండోలు.. టి.సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్‌లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం చెందారని, . అదేవిధంగా అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించగా మూడు రోజుల కింద నిజామాబాద్‌లో సిసిఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిజిపిలు అధికారులు మహేందర్‌రెడ్డి,డాక్టర్ జితేందర్, మాజీ ఐపిఎస్‌లు రతన్, అరుణ బహుగుణ, బి.మల్లారెడ్డిలతో పాటు సీనియర్ ఐపిఎస్‌లు సివి ఆనంద్, శిఖాగోయల్, అభిలాషబిస్త్, స్వాతిలక్రా,మహేష్ మురళీధర్ భగవత్, విజయ్‌కుమార్, బి.సుమతి, ఎం.రమేష్, విసి సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

## గాలిలో దీపం..!

(మొదటి పేజీ తరువాయి)

వరుస దాడులు కొనసాగిస్తోంది.

ఇజ్రాయెల్ దాడుల్లో మంగళవారం వరకూ 80మంది మరణించారు. ఒక్క ఆదివారం గాజాలో ఐడిఎఫ్ దాడుల్లో పిల్లలతో సహా 42 మంది మరణించారు. హమాస్ తమ ఇద్దరు సైనికులను కాల్చి చంపిందని, దీనికి ప్రతీకారంగా తాము గగనతల దాడులు చేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఆదివారం దాడుల తర్వాత అదేరోజు సాయంత్రం నుండీ తిరిగి కాల్పుల విరమణ ఒప్పందం అమలు ప్రారంభమైందని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఈ పరిస్థితుల్లో తిరిగి హమాస్‌పై దాడులు చేసేందుకు ఇజ్రాయెల్ సైన్యానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా వత్తాసు పలికే అవకాశాలు పెరుగుతున్న వాతావరణం కనిపిస్తోంది.

గాజాలో నిర్దేశిత ప్రాంతం నుండి ఇజ్రాయెల్ సైన్యం వైదొలగిన తర్వాత గాజాస్ట్రిప్‌పై తన పట్టు బిగించేందుకు హమాస్ ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించిందని, వివిధ గ్రామాలలో తమ భద్రతా సిబ్బందిని మోహరించిదని, తమపై వారు దాడులు చేస్తున్నారని ఇజ్రాయెల్ సైన్యం ఆరోపణలు చేస్తున్నది. దీనిని ఇప్పటికే ట్రంప్ కూడా ధృవీకరించారు. ఈ నేపథ్యం లో మళ్ళీ ఉద్రిక్తతలు పెరుగుతూ ఉండటంతో కాల్పుల విమరణ ఒప్పందం అమలు సందేహంలో పడుతోంది. ఈ సంక్లిష్ట పరిస్థితులమధ్య హమాస్ నిజాయతీగా మరో ఇజ్రాయెల్ బందీ మృతదేహాన్ని రెడ్‌క్రాస్ ద్వారా నెతన్యాహూ ప్రభుత్వానికి స్వాధీనం చేసింది. దీంతో ఇంకా హమాస్ వద్ద 15 మంది బందీల మృతదేహాలు మిగిలిపోయాయి. వారిని కూడా అప్పగించేందుకు హమాస్ ముమ్మర గాలింపు చర్యలు కొనసాగిస్తోంది.

గాజాలో 2023 అక్టోబరు 7 వ తేదీన సరిహద్దు కంచె బద్దలుకొట్టుకుని హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై బాంబులు, క్షిపణులతో భీతావహ దాడులు ప్రారంభించారు. ఆ తర్వాత గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం ప్రకటించింది. ఈ యుద్ధంలో ఇప్పటివరకూ 746 రోజులుగా జరుగుతున్న యుద్ధంలో 68,216 మంది పాలస్తీనియన్లు మరణించారు. మరో 1.70,000 మంది గాయపడ్డారు.

**మా సైన్యం భయంతోనే హమాస్ లొంగి వచ్చింది : నెతన్యాహూ**

ఇదిలా ఉండగా పశ్చిమ ఆసియాలో ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్‌కాఫ్, వైట్‌హౌస్ సలహాదారు, ట్రంప్ అల్లుడు కుష్నెర్ మంగళవారం టెల్‌అవీవ్‌లో హమాస్ చెర నుండి విడుదలైన బందీలను కలుసుకున్నారు. వారితో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి బందీతోనూ విడివిడిగా మాట్లాడి బందీలుగా ఉన్న సమయంలో వారు ఎదుర్కొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కాల్పుల విరమణ అమలులోకి వచ్చిన తర్వాత ఈ 11 రోజుల్లో విట్‌కాఫ్,కుష్నెర్ ఇజ్రాయెల్ పర్యటన ఇది రెండోసారి. ఆదివారం వారు టెల్‌అవీవ్‌కు చేరుకోగానే తాజా పరిస్థితులను చర్చించారు. సోమవారం నెతన్యాహూ ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించారు. ఈనాడు కుదిరిన ఒప్పందం ఏడాది క్రితమే అందుబాటులోకి వచ్చిందన్న వాదనలను ఆయన తోసిపుచ్చారు. హమాస్ ఏనాడూ బందీలను విడుదల చేసేందుకు ఇష్టపడలేదని, ఈనాటి ఒప్పందం ఇంతకుముందు అందుబాటులో లేదన్నారు. గాజాలో ఇంకా మిగిలిపోయాన బందీల మృతదేహాలపేర్లు పార్లమెంటుకు తెలియజేశారు. యుద్ధ లక్ష్యాలు పూర్తిచేసేందుకు తాము కృతనిశ్చయంతో ఉన్నామన్నారు.

గాజాలోకి ఇజ్రాయెల్ సైన్యం ప్రవేశించినందువల్లనే బందీలను తాము తీసుకురాగలిగామన్నారు. సైన్యం వెళ్ళిన తర్వాత హమాస్‌కు నిజాలు అర్థమయ్యాయని, ఇక తమను అంతం చేయడంకోసమే సైన్యం వచ్చిందని వారు నిర్ధారించుకుని భయపడ్డారని, లేకపోతే ఈనాడు బందీలను హమాస్ వదిలిపెట్టేది కాదని అన్నారు. ఇంతకుముందు అందరూ ఒత్తిడి చేసిన విధంగా తాను లొంగిపోయి ఉంటే ఈపాటికి హమాస్ తమపై బ్రహ్మాండమైన విజయం సాధించి అణచివేతకు గురిచేసి ఉండేదన్నారు. మరోవైపు ఇజ్రాయెల్ ప్రభుత్వం గాజాకు స్వాధీనం చేసిన పాలస్తినా ఖైదీల మృతదేహాలను గాజా వైద్యులు గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. వారి దేహాలపై పోలీసులు చిత్రహింసలకు గురిచేన గుర్తులు ఉన్నాయని వైద్యులు ప్రకటించారు. ఇప్పటివరకూ ఇజ్రాయెల్ 120 మంది ఖైదీల మృతదేహాలు స్వాధీనం చేసింది.

## ముగిసిన నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

దఖాలు ప్రక్రియ అర్ధరాత్రి వరకు కొనసాగే అవకాశం ఉందని ఎన్నికల అధికారులు చెప్పారు. నామినేషన్ దాఖలకు మంగళవా రం చివరి రోజు కావడంతో భారీ సంఖ్యలో దాఖలయ్యాయి. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రులు అభ్యర్థులు, రిజినల్ రింగ్ రోడ్(ఆర్ఆర్ఆర్) నిర్వాసిత రైతులు, నిరుద్యోగులు, పలువురు ఒయు విద్యార్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బిఆర్ఎస్ నుంచి మాగంటి సునీత, బిజెపి నుంచి లంకల దీపక్ రెడ్డి నామినేషన్ వేశారు. ఈనెల 22న నామినేషన్‌లను అధికారులు పరిశీలించనున్నారు. నామినేషన్‌ల ఉపసంహరణకు ఈనెల 24ను ముగినుంది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. నవంబర్ 14వ తేదీన ఓట్ల లెక్కింపు జరపనున్నారు.

## రియాజ్ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

మరణం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నరహంతకుడికి సరైన శిక్ష పడిందని ప్రమోద్ కుటుంబ సభ్యులు అన్నారు.

**ప్రమోద్ అసలైన పోలీసు :** ప్రమోద్ అసలైన పోలీసని, ప్రమోద్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కంఠేశ్వర్ బ్యాంకు కాలనీలోని కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పోలీస్ కమీషనరేట్‌లోని కమాండ్ కంట్రోల్ హామాల్‌లో విలేకరులతో మాట్లాడారు. సిఎం రకేవంత్‌రెడ్డి జరిగిన అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రమోద్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం జరిగిందన్నారు. కానిస్టేబుల్ ప్రమోద్‌కు సెప్టెంబర్‌లో వచ్చిన జీతం రిటైర్ అయ్యే వరకు వారి కుటుంబానికి అందజేయనున్నామన్నారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు **300** గజాల స్థలం, పోలీస్ డిపార్ట్‌మెంట్ ద్వారా వచ్చే ఇన్సూరెన్స్, ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని రకాల సౌకర్యాలు కల్పించనున్నామన్నారు. విధి నిర్వహణలో నిజాయితీగా పని చేసేవాడని, అలాంటి పోలీస్‌ను కోల్పోవడం బాధాకరమన్నారు. ప్రాణాలు కోల్పోయిన ప్రమోద్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఎన్‌కౌంటర్‌పై హ్యూమన్ రైట్స్ నుంచి నోటీసులు వచ్చాయన్నారు. సోమవారం సాయంత్రం జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టి అనంతరం పోస్టుమార్టం నిర్వహించారన్నారు. తెలంగాణలో మావోయిస్టులు వరుసగా లొంగిపోతున్నారని ఇంకెంత మంది ఉన్నారని అడగగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి ఓపెన్ ఆఫర్ ఇవ్వటం జరిగిందని, జనజీనవ స్రవంతిలో కలవాలని ఈ సందర్భంగా కోరారని, ఇంకా 65 మంది ఉన్నట్లు తెలుస్తుందని, నాయకత్వ స్థాయిలో 45 వరకు ఉన్నారని వారు కూడా పొలిటికల్ ద్వారా గానీ, పోలీసుల ద్వారా గానీ, మీడియా ద్వారా అయినా పరవా లేదు. లొంగిపోవచ్చని, మావోయిస్టులు నిశ్చింతగా బయటకు రండి జనజీనవ స్రవంతిలో కలవాలన్నారు. అనంతరం రియాజ్‌ను పట్టుకునేందుకు ప్రయత్నించి గాయాల పాలైన ఆఫీస్ భార్యకు 50 వేల రివార్డు అందజేశారు.

## పాతవారికి వర్తించదు

(మొదటి పేజీ తరువాయి)

కొత్తవారు లక్ష డాలర్లు చెల్లించాలనే నిబంధనను సెప్టెంబరు 21వ తేదీ తెల్లారకముందే అర్ధరాత్రి నుండి ట్రంప్ అమలులోకి తీసుకువచ్చారు. ఇక అప్పటినుండీ ట్రంప్‌పై తీవ్ర వ్యతిరేకత పెరిగింది. అమెరికా కంపెనీలకు చాలా నష్టం వాటిల్లుందని విమర్శలు వెల్లువెత్తాయి. ఆ తర్వాత వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని కొత్త నిబంధనలు రూపొందించారు. ''నో కింగ్ ఇన్ అమెరికా'' పేరుతో ఆదివారం అమెరికా వ్యాప్తం గా లక్షలమంది ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన తెలియజేయడంతో ట్రంప్ పాలనాధికారులు బెంబేలెత్తారు.

ప్రధానంగా వలస విధానం, షట్‌డౌన్, టారిఫ్‌లు, దేశంలోని సంక్షేమ నిధుల్లో కోతలు వంటి చర్యలను వ్యతిరేకిస్తూ ఈ ప్రదర్శనలు జరిగిన రెండు రోజులకే ట్రంప్ యంత్రాంగం వలసలకు సంబంధించిన హెచ్–1 బి వీసాలపై ఈ కొత్త నిబంధనలను జారీ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం హెచ్–1 బి వీసాలు ఉన్నవారు అమెరికాకు రావడానికి, అమెరికా నుండి వెళ్ళడానికి రాకపోకలు చేయడానికి ఎలాంటి అభ్యంతరాలూ ఉండవు. వలస విధానం ద్వారా కఠినమైన అణచివేతలకు ట్రంప్ పాల్పడతారని భావించినప్పటికీ తాత్కాలికంగా పాతవారందరి కీ ఉపశమనం లభించింది. ఇటీవలి సంవత్స రాలలో భారత్ నుండి 71 శాతం వల దరఖాస్తు దారులకు హెచ్–1 బి వీసా క్లియరెన్సు లు లభించాయి.

## ఎంతకాలం?

(మొదటి పేజీ తరువాయి)

దాసరిభవన్‌లో మంగళవారం జరిగింది. సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్యను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈశ్వరయ్యకు జాతీయ, రాష్ట్ర సమితి సభ్యులు, నేతలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యదర్శులు రామకృష్ణ పాండ, కె.రామకృష్ణ, నూతన కార్యదర్శి ఈశ్వరయ్య, రాష్ట్ర నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావుతో కలిసి రాజా విలేకరుల సమావేశంలో మాట్లాడా రు. పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఈశ్వరయ్యకు రాజా శుభాకాంక్షలు తెలిపారు.

కడప జిల్లాకు చెందిన ఈశ్వరయ్య యువజన, విద్యార్థి విభాగాల్లోను, పార్టీలోను ప్రజాఉద్యమాల ద్వారా చురుకైన పాత్ర పోషించారని కొనియాడా రు. ఇటీవల చండీగఢ్‌లో జరిగిన జాతీయ మహాసభ లో జాతీయ కార్యదర్శిగా రాష్ట్రం నుంచి ఎన్నికైన రామకృష్ణకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మతోన్మాద బిజెపి, ఆర్ఎస్ఎస్ విధానాలతో దేశానికి అత్యంత ప్రమాదం పొంచి ఉందని, దేశ ప్రయోజనాలను విస్మరించి... అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కనుసన్నల్లో ప్రధాని నరేంద్ర మోదీ నడుస్తున్నారని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా విమర్శించారు. బిహార్ ఎన్నికల ఫలితాలు కీలకం కానున్నాయని, ఆ ఫలితాలు దేశంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయన్నారు. అందుకోసం బీహార్‌లో ఎన్‌డిఎ కూటమి ఓటమే లక్ష్యంగా అందరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఆ కూటమి ఓటమి కోసం ఇండియా ఐక్య సంఘటన శక్తివంచన లేకుండా పాటుపడుతోందన్నారు. వాస్తవంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో రాష్ట్రానికి ఇచ్చిన ఒక్క హామీనైనా కేంద్రం అమలు చేసిందా అని రాజా ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, సరైన ఆర్థిక మద్దతు ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం అన్ని లౌకిక, ప్రజాస్వామిక పార్టీలతో కలిసి బిజెపి, ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా బలమైన ఐక్య పోరాటానికి సిపిఐ సన్నద్ధమవుతోందన్నారు. ఇతర వామపక్ష పార్టీలు, ప్రజాతంత్ర, లౌకిక పార్టీలు కలిసి రావాలని, ఇది దేశానికి చారిత్రక అవసరమని నొక్కిచెప్పారు. దేశం ఒక సెక్యులర్, డెమోక్రటిక్‌గా కొనసాగాలంటే, సంక్షేమ దేశంగా విలసిల్లాలంటే అన్ని ప్రజాస్వామ్య, లౌకికవాద పార్టీలు బలమైన పోరాటం చేయాల్సిన అవసరముందన్నారు. ఈనెల 25న ఢిల్లీలో జరగనున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సమావేశంలో జాతీయ స్థాయిలో ఉద్యమ కార్యాచరణపై చర్చిస్తామని రాజా తెలిపారు. దళితులపై దాడులు, అన్యాయాలు పెరిగిపోతున్నాయని వివరించారు.

**సహకరించిన అందరికీ ధన్యవాదాలు: రామకృష్ణ**

ఇంతకాలం సిపిఐ ఎపి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన తనకి సహకరించిన అందరికీ సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నూతన కార్యదర్శిగా ఎన్నికైన ఈశ్వరయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. నవంబర్ 2,3 తేదీల్లో జరగనున్న రాష్ట్ర సమావేశాల్లో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేస్తున్నదని, దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు.

**అందరికీ కృతజ్ఞతలు: ఈశ్వరయ్య**

తనకు పార్టీ కార్యదర్శిగా అవకాశం ఇచ్చిన అందరికీ ఈశ్వరయ్య ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని వెల్లడించారు. ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## పోలీసు సంక్షేమ నిధికి రూ.8 లక్షల విరాళం

ప్రజాపక్షం/హైదరాబాద్: ఛామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలైట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ట్రోఫీని పోలీస్ క్రికెట్ టీం గెలుపొందింది. ఈ నెల 9, 10 తేదీల్లో ఉప్పల్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ టోర్నమెంట్ ఫైనల్‌లో టాలీవుడ్ టీంపై పోలీస్ క్రికెట్ టీం విజేతగా నిలిచింది. విన్నర్ టీమ్‌కు లభించిన ఐదు లక్షలు, రన్నర్ టీమ్‌కు లభించిన 3 లక్షల రూపాయల నగదు బహుమతిని పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని పోలీసు సంక్షేమ నిధికి అందచేస్తూ ఈ చెక్కును రాష్ట్ర ప్రభుత్వ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సివి ఆనంద్‌కు మంగళవారం సచివాలయంలో నిర్వాహకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ క్రికెట్ టీమ్ సభ్యులతో పాటు, బిసిసిఐ, ప్రణవ గ్రూప్ ప్రతినిధులు పాల్గొననున్నారు.



# గరిష్ఠ స్థాయిలో రైతులకు ప్రయోజనం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రజాపక్షం/హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేంద్ర రాష్ట్ర వాటాలతో అమలయ్యే పథకాలన్నింటినీ ఒక్కొక్కటిగా పునరుద్ధరిస్తూ, గరిష్ఠ స్థాయిలో రైతుల ప్రయోజనం చేకూరేలా వ్యవసాయ, ఉద్యాన శాఖలు చర్యలు చేపట్టాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జాతీయ ఆహార భద్రతా పథకం కింద నాణ్యమైన పప్పుదినుసుల వంగడాలను, పొద్దుతిరుగుడు, కుసుమ వంగడాలను సబ్సిడీపై రైతులకు అందచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర వాటా విడుదల చేయకపోవడంతో రాష్ట్ర రైతాంగం గత పదేళ్లలో దాదాపు రూ.3000 కోట్ల మేరకు నష్టపోయిందని, కేంద్ర ప్రభుత్వాలు కూడా రాష్ట్రానికి కేటాయించిన ఆ నిధులను తిరిగి అవే రాష్ట్రాలకు తరువాత కేటాయిస్తే కనీసం రాష్ట్రాల ప్రాథమిక హక్కులను, ఆ రాష్ట్రాల రైతులు ప్రయోజనాలను కాపాడే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించినట్లు ఉండేదన్నారు. కేంద్రం అలా చేయకపోవడంతో అప్పటి ప్రభుత్వ రాజకీయ దురుద్దేశాలకు రైతులు నష్టపోయాయరని మంత్రి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులను పూర్తి స్థాయిలో వాడుకోవాలని, దానికి తగిన రాష్ట్ర వాటా నిధులు విడుదల చేసి రాష్ట్ర రైతులకు ఆర్థికాభివృద్ధికి పాటుపడాలని కృతనిశ్చయంతో ఉన్నదని మంత్రి తెలిపారు. రైతుల ప్రయోజనాలే ప్రజా ప్రభుత్వానికి పరమావధి అని, అందుకు తగిన ఆర్థిక వెసులుబాటు రాగానే ఒక్కొక్క పథకాన్ని పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో వరితో పాటు పప్పు దినుసులు, నూనె గింజల సాగును కూడా పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఈ పథకంలో భాగంగా ఈ యాసంగిలో రూ.2.68 కోట్ల సబ్సిడీతో 49,397 ఎకరాలకు సరిపడా 5825 క్వింటాళ్ల శనగ విత్తనాలు 14 జిల్లాలలో పంపిణీకి వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. 2025–26లో రూ.48.54 కోట్లతో జాతీయ ఆహార భద్రత పథకాన్ని అమలు చేస్తున్నామని, విత్తనాలతో పాటు ప్రదర్శన క్షేత్రాలు, విత్తనోత్పత్తి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రైతువేదికల వద్ద రైతులని సమీకరించి ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పథకాలు, రైతులకు లబ్ధి కలిగించే పూర్తి సమాచారాన్ని పక్కాగా అందించాల్సిన బాధ్యత డిఎఓ, ఎఓ, ఎఈఓ తీసుకోవాలని, ఇందుకు అవసరమైన శాస్త్రవేతలను, వ్యవసాయ నిపుణలను ఆహ్వానించి రైతులకు వ్యవసాయ ఉత్పతులకు, మార్కెటింగ్‌పై అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు.

**పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

పత్తి కొనుగోలు మంగళవారం నుంచి ప్రారంభమైనట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. మొత్తం 317 జిన్నింగ్ మిల్లులను సిసిఐ నోటిఫై చేశారని అన్నారు. సీసీఐ వారు తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 21,07,272 మంది రైతులు రిజిస్టర్ చేసుకున్నారని, దీంతో వారు అనుకూలమైన సమయం చూసుకుని వారి పంటను అమ్ముకోవడానికి స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఖమ్మంలో బుధవారం, ఈ నెల 24న నల్గొండ జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయని మంత్రి ప్రకటించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1800 599 5779 ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ఈ టోల్ ఫ్రీ నంబర్ ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు రైతులకు అందుబాటులో ఉంటుందని, 24 గంటలలో రైతుల సమస్యకు పరిష్కరించే విధంగా ఒక సీనియర్ అధికారితో పర్యవేక్షణ ఉంటుందని వివరించారు.

## మాఫియా, డాన్లు, కాంట్రాక్టులు, కమీషన్లు అంటూ
# బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడడం హాస్యాస్పదం

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ప్రజాపక్షం/హైదరాబాద్: మాఫియా, డాన్లు, కాంట్రాక్టులు, కమీషన్ల గురించి బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడడం హాస్యాస్పదమని, బ్లాక్ మెయిలింగ్ చేయడంలో దిట్ట అయిన బాల్క సుమన్, ఆర్ ఎస్.ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ మంత్రుల గురించి మాట్లాడే ముందు కెసిఆర్ పదేళ్ల పాలనపై ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కెసిఆర్ కుటుంబంతో సన్నిహితంగా మెలిగే బాల్క సుమన్ వారి అండతో చేసిన అరాచకాలపై చర్చకు సిద్ధమా, శాంతి భద్రతల గురించి మాట్లాడుతున్న ప్రవీణ్ కుమార్ బిఆర్‌ఎస్ హయాంలో కెసిఆర్ కుటుంబం చేసిన ఫోన్ ట్యాపింగ్, దౌర్జన్యాల గురించి చర్చకు మందుకొస్తారా అని మంత్రి సవాల్ చేశారు. గాంధీభవన్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ హయాంలో గురుకులాలు అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ నోరు ఎత్తని ప్రవీణ్ కుమార్ ఇప్పుడు రాజకీయాలు చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో గురుకులాల పరిస్థితిని, ప్రస్తుతం గురుకులాలలో పరిస్థితులను బేరీజు వేసుకుంటే బడుగు బలహీనవర్గాల విద్యార్థుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతను ఇస్తుందో స్పష్టమవుతుందన్నారు. కొందరు గురుకులాల విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రలోభాలకు గురిచేసి సొంత సైన్యాన్ని నిర్మించుకుని ప్రవీణ్ కుమార్ చేసిన అరాచకాలు బహిరంగ రహస్యమేనని మంత్రి లక్ష్మణ్ అన్నారు. ఐపిఎస్ అధికారిని అని చెప్పుకునే ప్రవీణ్ కుమార్ తెలంగాణలో సంచలనం రేపిన నేరెళ్ల సంఘటనపై ఎందుకు నోరు మెదపలేదని, అప్పుడు బిఆర్‌ఎస్ నేతలను కెసిఆర్ ప్రభుత్వం కాపాడుతుంటే దళితులకు న్యాయం కోసం ప్రవీణ్ కుమార్ ఎందుకు ముందుకు రాలేదని ప్రశ్నించారు. ఉద్యమం పేరుతో యువతను, విద్యార్థులను రెచ్చగొట్టిన బాల్క సుమన్ బిఆర్‌ఎస్‌లో పదవులు అనుభవించారే కానీ, యువత కోసం ఎప్పుడు పోరాడలేదని, బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామకాలు లేకుండా యువత ఉద్యమిస్తుంటే యువనేతగా చెప్పుకునే సుమన్ ఎక్కడ దాక్కున్నారని మంత్రి నిలదీశారు. సొంత కుటుంబ సభ్యులు, మంత్రుల ఫోన్ ట్యాపింగ్ చేసి తమ చెప్పుచేతల్లో పెట్టుకున్న కెసిఆర్ కుటుంబానికి దాసోహమైన ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్‌లకు కాంగ్రెస్ మంత్రుల గురించి మాట్లాడే హక్కే లేదన్నారు. సోషల్ మీడియాలో కేసీఆర్ ప్రభుత్వం అరాచకాలను ప్రశ్నించిన వారిని వేధించిన ఘటనలను ప్రవీణ్ కుమార్ మర్చిపోయారన్నారు.

# భూరి విరాళం



### సిపిఐ శతాబ్ది ఉత్సవ సభ ముగింపు సభకు రూ.3.88 లక్షల చెక్కు అందజేసిన ఏదులాపురం గ్రామ శాఖ

ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ : ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి ఊతగా నిలుస్తున్న ఏదులాపురం పాత పంచాయతీ సిపిఐ శాఖ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నది. ప్రజా ఉద్యమాలలో తమదైన రీతిలో పాల్గొంటున్న శాఖ ఖమ్మంలో జరుగుతున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు భూరి విరాళాన్ని అందించింది. మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్‌కు రూ.3,88,000లను అందించి పార్టీ పట్ల తమకున్న అంకిత భావాన్ని చాటారు. రూరల్ మండల సమావేశంలో ఈ విరాళాన్ని అందించారు. ఏదులాపురం పాత గ్రామ పంచాయతీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు సత్యనారాయణ పురం తాళ్లేసేతండా కార్యకర్తల సమావేశం మంగళవారం దరావత్ కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సురేష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీకి భారత దేశ రాజకీయాలలో ఒక ప్రత్యేక స్థానం ఉందని అధికారం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం, హక్కులు, సంక్షేమం సాధనే లక్ష్యంగా పనిచేసిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో సాయుధ తెలంగాణ పోరాటం ఒక ఉద్యమ ఘట్టమైతే ఖమ్మం జిల్లా అందులో కీలక భూమిక పోషించిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ చరిత్ర, ఉద్యమ నేపథ్యానికి అనుగుణంగా ముగింపు సభకు భారీ సంఖ్యలో తరలి రావడంతో పాటు ఇంటింటికి ఉద్యమ చరిత్రను తెలియజేయాలని ఆయన కోరారు. నేటి తరానికి ఉద్యమ చరిత్రను అందించడంతో పాటు కార్యోన్ముఖులను చేయడమే శతాబ్ది ఉత్సవ ముగింపు లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడికంటి వెంకటరెడ్డి, ఐఎఎల్ జాతీయ సమితి సభ్యులు ఓరుగంటి శేషగిరిరావు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, బానోత్ రాంకోటి, మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి, నాయకులు మామిడి శంకర్‌రెడ్డి, బాబురెడ్డి, దొంతగాని వెంకన్న, మేళ్లచెరువు వీరబాబు, గణపారపు ఉపేందర్, మిడికంటి అభిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కెసిఆర్ సహా 40 మంది స్టార్ క్యాంపెయినర్లు

ప్రజాపక్షం/హైదరాబాద్: జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల్లో బిఆర్‌ఎస్ తరపున ఆ పార్టీ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ రావుతో పాటు మొత్తం 40 మంది స్టార్ క్యాంపెయిన్ జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆమోదించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్టార్ క్యాంపెయిన్‌గా బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు, మాజీ మంత్రులు తన్నీరు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు ఎంఎల్‌ఎల పేర్లను చేర్చారు. అయితే గ్రేటర్ హైదరాబాద్‌లో రెండవ సారి జరుగుతున్న ఉపఎన్నికల్లో కెసిఆర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారా?, లేదా? అనేది పార్టీ శ్రేణులలో చర్చనీయంశంగా మారింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం పర్వం మొత్తం కెటిఆర్ నేతృత్వంలోనే సాగుతాయని, ఎన్నికల ప్రచారానికి కెసిఆర్ దూరంగానే ఉండే అవకాశాలు ఉన్నాయని కొందరు పార్టీ వర్గాలు చెబుతున్నారు.

స్టార్ క్యాంపెయిన్ జాబితాలో కెసిఆర్ పేరు ఉన్నప్పటికీ ఆయన మాత్రం ఉప ఎన్నికల ప్రచారానికి దూరంగానే ఉంటూ తన వ్యవసాయ క్షేత్రం నుంచే సమన్వయం చేస్తున్నారని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. స్టార్ క్యాంపెయిన్ జాబితాలో మాజీ మంత్రులు వి.ప్రశాంత్ రెడ్డి, జి.జగదీష్ రెడ్డి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి, ఎస్. నిరంజన్ రెడ్డి, మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు, వి.శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్‌తో పాటు ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు ఉన్నారు.

## వైన్ షాప్ టెండర్లలో ఆంధ్ర వ్యాపారుల పెత్తనం



ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు గడుస్తున్న ఆంధ్ర వ్యాపారుల పెత్తనం వైన్ షాప్ టెండర్లలో కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఆరోపించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా వారికి సహకరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ మేరకు హైదరాబాద్ నాంపల్లి అబ్కారి భవన్‌లోని ఎక్సైజ్ శాఖ కమిషనర్‌ను దామోదర్‌గౌడ్‌ను కలిసి సమస్యను వివరించారు. ఆంధ్ర సిండికేట్ వ్యాపారులు తెలంగాణలో చొరబడి అక్రమంగా వ్యాపారాలు చేస్తూ తెలంగాణ వ్యాపారుల పొట్ట గొడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఆంధ్ర వ్యాపారుల కోసమే టెండర్ల గడుపు తేదీని ఎక్సైజ్ శాఖ అధికారులు పెంచినట్టు ఉన్నారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జోక్యం చేసుకుని ఆంధ్ర వ్యాపారులకు కేటాయించిన టెండర్లను రద్దు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రజా ఆరోగ్యాన్ని పక్కన పెట్టిన ప్రభుత్వం

### బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు



ప్రజాపక్షం/హైదరాబాద్: కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజా ఆరోగ్యాన్ని పూర్తిగా పక్కన పెట్టిందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు ఆరోపించారు. బస్తీ దవాఖానలోని సిబ్బందికి నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, బస్తీ దవాఖానల్లో మందులు అందుబాటులో లేవన్నారు. ఖైరతాబాద్‌లోని ఇబ్రహీంనగర్ బస్తీ దవాఖానను కెటిఆర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ డయాగ్నస్టిక్స్ సేవలు కూడా దెబ్బతిన్నాయన్నారు. నాటి సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో పేదల కోసం నాలుగు టీమ్స్, వెయ్యి పడకల ఆసుపత్రులను ప్రారంభించామని, 2000 పడకల నిమ్స్ విస్తరణ పనులను 90 శాతం పూర్తి చేశామని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన 10 శాతం పనులు కూడా చేయలేకపోతోందని మండిపడ్డారు. నగరంలో సక్రమంగా చెత్త ఎత్తడం లేదని, దోమల బెడద పెరిగిందని, తద్వారా ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారని చెప్పారు. ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మరో 450 దవాఖానాలను ఏర్పాటు చేయాలని, టీమ్స్ ఆసుపత్రులను వెంటనే పూర్తి చేసి ప్రజల అందుబాటులోకి తీసుకురావాలని, లేదంటే త్వరలో టీమ్స్ ఆసుపత్రుల వద్ద ధర్నా చేస్తాం కెటిఆర్ హెచ్చరించారు. మాజీ మంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులపై నివేదిక సిద్ధం చేసి త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తాన్నారు. దానం నాగేందర్ బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ అయినప్పటికీ, ఆయన పేరు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో కనిపించడం ఆశ్చర్యకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్యతో పాటు పలువురు బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లల గొంతు నులిమి తల్లీ ఆత్మహత్య

### కుటుంబ కలహాలతో కలత చెంది బలవన్మరణం



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : కుటుంబ కలహాలతో తల్లి, ఇద్దరు పిల్లలు మృతి చెందిన హృదయ విదారక సంఘటన నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా జనకవరం గ్రామానికి చెందిన కుంచాల రమేష్ నాగలక్ష్మి దంపతులు, కొండమల్లేపల్లి మండల కేంద్రానికి మూడు సంవత్సరాల క్రితం బతుకు దెరువు కోసం వచ్చి ఆర్.టి.సి బస్టాండ్ వెనుక ఒకరి ఇంట్లో కిరాయికి ఉంటున్నారు. భర్త రమేష్ తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. గత కొన్ని రోజుల నుండి భార్య భర్తల మధ్య కుటుంబ సమస్యల విషయంతో గొడవలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో వారు ఇద్దరు ఎప్పటి మాదిరిగానే ఆదివారం రాత్రి గొడవ పడ్డారు. భర్త రమేష్ ఇంటి నుండి బయటికి వెళ్ళి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకోవడంతో క్షణికావేశంలో ఆవేదనకు గురైన భార్య నాగలక్ష్మి(30) రాత్రి 9 గంటల తర్వాత తన కుమారుడు భువన్ సాయి(9), కుమార్తె అవంతిక (7)లను ఊపిరి ఆడకుండ చేసి గొంతు నులిమి చంపి ఆమె కూడా ఇంటిలోని చీరతో ఉరి వేసుకొని చనిపోయింది. తెల్లవారిన తరువాత ఇంట్లోవారు ఎవరు బయటికి రాకపోవడంతో గమనించిన ఇరుగుపొరుగు వారు తలుపులు తెలిచి చూడగా తల్లి, పిల్లలు, విగతజీవులుగా కనిపించగా పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి పంచనామ నిర్వహించి, మృతురాలి తండ్రి తన్నీరు పెద్దరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నటు సి.ఐ నవీన్ కుమార్ తెలిపారు.

# నలుగురు మావోయిస్టులు లొంగుబాటు

### పోరు కన్నా ఊరు మిన్న... మన ఊరు తిరిగి రండి.. అవగాహన కార్యక్రమం విజయవంతం



ప్రజాపక్షం/ములుగు : ములుగు జిల్లా పోలీసులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టిన పోరు కన్నా ఊరు మిన్న మన ఊరుకి తిరిగి రండి అనే అవగాహన కార్యక్రమం ఫలితంగా నిషేధిత సిపిఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన నలుగురు అజ్ఞాత సాయుధ దళ సభ్యులు మంగళవారం ములుగు జిల్లా పోలీస్ సూపరింటిండెంట్ డాక్టర్ శబరీష్ ఐపిఎస్ సమక్షంలో లొంగిపోయారు. వీరిలో ముగ్గురు పార్టీ సభ్యులు కాగా, ఒకరు మిలీషియా కమాండర్‌గా పనిచేశారు. లొంగిపోయిన ఈ నలుగురికి తెలంగాణ ప్రభుత్వం సరెండర్ పాలసీ ప్రకారం ప్రతి ఒక్కరికి రూ.25వేల చొప్పున పునరావాస నిమిత్తం నగదు రివార్డు ములుగు జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్ పి స్వయంగా అందజేశారు. ఈ సంవత్సరం జనవరి 2025 నుండి ఇప్పటి వరకు ములుగు జిల్లాలో మొత్తం 84 మంది నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ హోదాల్లో ఉన్న సభ్యులు స్వచ్ఛందంగా ములుగు పోలీసుల సమక్షంలో జనజీవన స్రవంతిలో కలిశారు. వీరిలో డివిసిఎంఎస్ 3, ఏసిఎంఎస్ 11, పార్టీ సభ్యులు 28, మిలీషియా సభ్యులు 32, ఆర్‌పిసి 2 ఒక్కరు, డిఏకెఎంఎస్ ఇద్దరు, సిఎన్‌ఎం సభ్యులు 7 మంది ఉన్నారు. వీరందరికి తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తగిన ఆర్థికసాయం, వైద్య సేవలు, జీవనోపాధి అవకాశాలు కల్పించబడతున్నాయన్నారు. మావోయిస్టు పార్టీ బలహీనపడుతున్న నేపథ్యంలో క్రింది స్థాయి క్యాడర్లపై నాయకత్వంపై అసంతృప్తితో రహస్య జీవితం వదిలి కుటుంబాలతో కలిసి శాంతియుత జీవితం గడపాలనే సంకల్పంతో లొంగిపోతున్నారని జిల్లా ఎస్‌పి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమ సరెండర్ పాలసీని అమలు చేస్తుందని, లొంగిపోయిన వారికి నగదు రివార్డు, వైద్య సేవలు, పునరావాస సదుపాయాలు, సమాజంలో తిరిగి స్థిరపడేందుకు పూర్తి మద్దతు అందిస్తుందన్నారు. అలాగే అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులను వివిధ పద్దతుల్లో, మాధ్యమాల ద్వారా ప్రజా స్రవంతిలో కలవాలని పోలీస్‌శాఖ విజ్ఞప్తి చేస్తోంది. లొంగిపోయిన వారిలో కోమటిపల్లికి చెందిన మడావి కోసి మడారి ఎదుర్నే, ముచాకి దేవా వెంకటాపురం, జన్నగూడకు చెందిన మడకం బండిలు ఉన్నారు. ములుగు జిల్లా పోలీసులు మావోయిస్టులకు శాంతి మార్గం వైపు తిరిగి రావాలని విజ్ఞప్తి చేస్తూ సమాజంలో సుస్థిర అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు.

## బంగాళాఖాతంలో వాయుగుండం

### తెలంగాణలో ఐదు రోజులు భారీ వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో రాగల ఐదురోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం మంగళవారం ఉదయం అల్పపీడనంగా మారిందని తెలిపారు. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ బుధవారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందన్నారు. ఆ తర్వాత పశ్చిమవాయువ్య దిశగా కదిలి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ 24 గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణలో ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పారు. మంగళవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వండి

### కోదండరామ్‌కు టిపిసిసి చీఫ్ లేఖ





ప్రజాపక్షం/హైదరాబాద్: జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతు ఇవ్వాలని టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్‌ను టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ కోరారు. ఈ మేరకు ఆయన కోదండరామ్‌కు లేఖ రాశారు. ప్రస్తుత తరుణంలో వచ్చిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు అత్యంత కీలకమని, అందుకే బిఆర్‌ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఇప్పటికే సిపిఐ, సిపిఐ(ఎం), ఎంఐఎం పార్టీలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గత బిఆర్‌ఎస్ పాలనలో కెసిఆర్ ఎంతటి విధ్వంసానికి పాల్పడ్డారో ‘మీకు’ (కోదండరామ్) బాగా తెలుసని, అర్ధరాత్రి ‘మీ’ ఇంటి తలుపులు పగులగొట్టి ఒక ఉగ్రవాది తరహాలో అరెస్ట్ చేసిన ఉదంతాన్ని తెలంగాణ సమాజం ఇంకా మరచిపోలేదని మహేష్ కుమార్ గౌడ్ ఆ లేఖలో పేర్కొన్నారు. గత 22 నెలలుగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలన రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుస్తోందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ ఆ లేఖలో పేర్కొన్నారు.

## ఆ స్కామ్‌కు.. ఐటి శాఖ పేషీతో సంబంధం లేదు: మంత్రి ఓఎస్‌డి స్పష్టం

ప్రజాపక్షం/హైదరాబాద్: ఐటి ప్రాజెక్ట్ ఇప్పిస్తామని మోసగించిన స్కామ్ లో ఐటి శాఖ పేషీలో ఎవరికి సంబంధంలేని అదంతా ప్రైయివేట్ వ్యక్తుల ప్రమేయంతో జరిగిందని ఐటి మంత్రి శ్రీధర్‌బాబు ఓఎస్‌డి రఘురామశర్మ ఒక ప్రకటనలో స్పష్టత ఇచ్చారు. ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియాలో సచివాలయంలో ఐటి మంత్రి పేషీ పేరిట ‘ఐటీ ప్రాజెక్ట్ ఇప్పిస్తామంటూ రూ.1.77 కోట్లు స్వాహా’ అంటూ వస్తున్న వార్తా కథనంపై మంత్రి శ్రీధర్‌బాబు ఓఎస్‌డి రఘురామ శర్మ వివరణ ఇచ్చారు. ఈ ఘటన సుమారు నాలుగు నెలల కిందట జరగడంతో సైఫాబాద్ పోలీసు స్టేషన్‌లో ఈ ఏడాది జూన్ 3న ఎఫ్‌ఐఆర్ నమోదు అయ్యిందని తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు స్వయంగా తానే సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. ఇందుకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కూడా కోరడం జరిగిందన్నారు.

ఈ వ్యవహారంలో ఆరుగురికి ప్రమేయం ఉన్నట్లుగా గుర్తించిన సైఫాబాద్ పోలీసులు వారిపై కేస్ నమోదు చేసి... దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు. ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి జైలుకు కూడా పంపించారన్నారు. తీవ్రత దృష్ట్యా కేసును పోలీసులు తాజాగా సైఫాబాద్ పిఎస్ నుంచి హైదరాబాద్ సిసిఎస్‌కు బదిలీ చేశారు. అందుకే గతంలో జరిగిన ఈ ఘటన ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చిందని అన్నారు. ఈ ఘటనలో తమ పేషీకి గానీ, సిబ్బందికి గానీ ఎలాంటి సంబంధం లేదు. మీడియా ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.


తెలంగాణ ప్రభుత్వం
**పర్యవేక్షక అధికారి కార్యాలయం, నీటి పారుదల శాఖ, కామారెడ్డి జిల్లా**

టెండర్ నోటీస్ నంబర్: 14/SE/IC/KMR/2025-26, Dt: 14-10-2025 రూ. 45.459 లక్షలకు పని లభ్యమగు తేదీ: 21-10-2025, ఉదయం 11:00 గం. నుండి 04-11-2025 సాయంత్రం 5:00 గం. వరకు టెండర్లు ఆహ్వానించనైనది.
మిగతా వివరాలకు మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in లో చూడగలరు.
Sd/- I/c. Superintending Engineer, Irrigation Circle, Kamareddy.
DIPR R.O. No. : 9498-PP/CL/ADVT/1/2025-26 Date: 21-10-2025

hmda Growing Global
**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
**హైదరాబాద్ ఏకీకృత మహానగర రవాణ అథారిటీ కార్యాలయం**
7వ ఫ్లోర్, నార్త్ వింగ్, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్.

NIT No.116/ HMDA/ HUMTA/SKYWALK-JNTUH/2025 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్ తేదీ: 21.10.2025

‘జెఎన్‌టియు-హైదరాబాద్ పరిసరాల్లో పాదచారుల స్కైవాక్ కోసం వివరణాత్మక ప్రాజెక్ట్ రిపోర్టును తయారుచేయడానికి కన్సల్టెన్సీ సేవలు పని కోసం’ చెల్లుబాటు అయ్యే రిజిస్టర్డ్ సంస్థల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై టెండర్లు ఆహ్వానించబడ్డాయి. బిడ్డింగ్ ప్రక్రియ షెడ్యూల్ ఈ క్రింది విధంగా చూపబడింది.

| క్ర.సం. | ఈవెంట్ వివరణ | తేదీ |
|---|---|---|
| 1. | RFP పేపర్ పబ్లికేషన్ ఇష్యూ | 23.10.2025 |
| 2. | ప్రశ్నలు /వివరణలు స్వీకరించడానికి చివరి తేదీ | 28.10.2025 సాయంత్రం 5: 00 గంటల వరకు |
| 3. | ప్రీ-బిడ్ సమావేశం తేదీ | 30.10.2025 @ 3: 30PM. |
| 4. | సాంకేతిక బిడ్ & : ఫైనాన్షియల్ బిడ్ సమర్పణ | 11.11.2025 3:00 PM వరకు |
| 5. | అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్స్ హార్డ్ కాపీలను సమర్పించడానికి చివరి తేదీ | 13.11.2025 మధ్యాహ్నం 3గంటలకు. O/o MD, HUMTA, HMDA. |
| 6. | సాంకేతిక బిడ్ తెరవడం | 13.11.2025 @ 3 : 30 PM. |
| 7. | ఫైనాన్షియల్ బిడ్ తెరవడం | 28.11.2025. |

మరిన్ని వివరాలకు https://tender.telangana.gov.in
సం/- మేనేజింగ్ డైరెక్టర్ HUMTA, HMDA.
DIPR R.O. No. : 9526-PP/CL/ADVT/1/2025-26, Date: 21-10-2025


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బాదావత్తు బాలకిషన్
తాజా మాజీ సర్పంచ్ నాజీతండా
బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు


కా॥ పల్లా వెంకటరెడ్డి
మాజీ ఎమ్మెల్యే
సిపిఐ జాతీయ కార్యదర్శి
కా॥ కూనంనేని సాంబశివరావు
ఎమ్మెల్యే కొత్తగూడెం
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి
కె. శ్రీనివాస్‌రెడ్డి
మీడియా అకాడమీ చైర్మన్
కా॥ నెల్లికంటి సత్యం
సిపిఐ ఎమ్మెల్సీ
పాఠకులకు, పాత్రికేయులకు, యాజమాన్యానికి, సిబ్బందికి
ప్రజాపక్షం దినపత్రికకు
7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
- కలకొండ సంజీవ
ప్రజాపక్షం రిపోర్టర్
సంస్థాన్ నారాయణపురం, యాదాద్రి భువనగిరి జిల్లా


Keerti Hospital
Women and Children
WE CARE FOR EVERY MOTHER & CHILD
MATERNITY | GYNECOLOGY | PEDIATRICS
GYNECOLOGY
Menstrual problems
PCOD
Infertility
Normal delivery
Cesarean delivery
Pain less delivery
Laparoscopy surgeries
PAEDIATRICS
NICU
PICU
Phototherapy
Baby Spa & Hydrotherapy
Ventilator
Vaccination
Paediatric Superspeciality
All private Health Insurances& Reimbursement facilities available
9305 444 555, 9014 140 455
Opp: CMR Shopping Mall Lane, Beside Rang Bar Lane, Naim Nagar, Hanamkonda


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వరంగల్ జిల్లా ప్రజలకు, అక్కలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
కార్తీక మాస శుభాకాంక్షలు
డా॥ ఎ. నరేష్
MD, FIRH (Manipal)
సీనియర్ రుమటాలజిస్ట్
(కీళ్ళ వైద్య నిపుణులు)
Dr. NARESH
డా॥ నరేష్ ఆర్థరైటిస్ & రుమటిజం సెంటర్
ప్రభుత్వ ఐ.ఇడి కాలేజ్ ఎదురుగా, లష్కర్‌బజార్, హన్మకొండ.
సెల్: 9492831111, 9492841111


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
STATE BEST SCHOOL AWARDEE
41 Years of Excellence in Education
KAKATIYA
BRILLIANT STARS
HIGH SCHOOL (E.M)
Nursery - X | Day & Residential
IIT & NEET Foundation
SSC RESULTS - 2025
100% First Division
ADMISSIONS OPEN
RUDRAGUDEM
Nallabelly Mdl., Warangal Dist., TG
9177995833, 9951132266, 9908762234


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
THALLADA MANDAL SCHOOL GAMES CHAMPION
UNIVERSAL VIDYALAYAM
(Recognized by Govt. of Telangana) Nursary to X Class E.M.
Thallada, Khammam Dist. 507 167


ప్రజాపక్షం
దిన పత్రికకు
7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజల గొంతుకగా పనిచేస్తూ,
ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా
ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా,
అక్షరమే ఆయుధంగా
వెలువడుతున్న ప్రజాపక్షం దిన పత్రికకు
7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బుర్రని శ్రావణి-బాలు


పాఠకులకు, పాత్రికేయులకు, యాజమాన్యానికి, శ్రేయోభిలాషులకు...
ప్రజాపక్షం దినపత్రిక 7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
School Correspondant


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
హెల్త్ ప్లస్ హాస్పిటల్స్
HEALTH PLUS Hospitals
రోడ్డు యాక్సిడెంట్స్ లేదా
ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు
ప్రతి క్షణం విలువైనదే...
AMBULANCE
24 hr
24/7 అన్ని సమయాల్లో అన్ని రకాల
ఎమర్జెన్సీ మరియు క్రిటికల్ కేర్ సేవలు...
ఐ.సి.యు. మరియు వెంటిలేటర్ సదుపాయాలు కలవు.
ప్రాణాపాయ పరిస్థితుల్లో
ప్రతిక్షణం అమూల్యమైనదే...
తక్షణ వైద్యం అందించడం
అత్యంత ఆవశ్యకం
+91 769 108 108 4
+91 9010862108



ప్రజాపక్షం దినపత్రికకు
7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాపక్షం
ప్రభుత్వాలకు ,ప్రజలకు వారధిగా పనిచేస్తూ..
ప్రజా గొంతుకై నిలుస్తున్న ప్రజాపక్షం దినపత్రికకు
7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీకాంతప్ప
నిట్టలాక్ష్మప్ప
ఆకుల శ్రీనివాస్


ప్రజాపక్షం దినపత్రిక
7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బొమ్మల మైసయ్య
కాసాల విఠల్


ప్రజాపక్షం
దినపత్రికకు
7వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
'ప్రజాపక్షం' దినపత్రికకు
7వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు


పాఠకులకు, పాత్రికేయులకు, యాజమాన్యానికి, శ్రేయోభిలాషులకు...
7 వ వార్షికోత్సవ
ప్రజాపక్షం దినపత్రిక
శుభాకాంక్షలు...


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి
వరంగల్ పశ్చిమ MLA, గారికి
కార్తీకపౌర్ణమి
శుభాకాంక్షలు...
అభివృద్ధే... నాయిని ఎజెండా...
శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు
MLA వరంగల్ పశ్చిమ
హృదయపూర్వక అభినందనలు...
బంక సంపత్ యాదవ్ - నాయిని లక్ష్మారెడ్డి



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## నామినేషన్ వేసిన వెంటనే ఆర్‌జెడి అభ్యర్థి అరెస్టు

**ససారామ్ :** బిహార్‌లోని ససారాం అసెంబ్లీ స్థానం నుండి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన వెంటనే అభ్యర్థి సతేంద్ర సాహ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతడిపై నాన్‌బెయిలబుల్ వారెంట్ పెండింగ్‌లో ఉన్నందున సతేంద్రను జార్ఖండ్ పోలీసులు అరెస్టు చేశారని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు తెలిపారు. సతేంద్ర సోమవారం ససారాం స్థానం నుండి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి సంబంధిత సర్కిల్ అధికారి కార్యాలయానికి చేరుకోనేగానే జార్ఖండ్ పోలీసు అధికారులు అతడిపై పెండింగ్‌లో ఉన్న ఎన్‌బిడబ్ల్యును అమలు చేయడానికి అక్కడికి వచ్చారని, అతను నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి అనుమతించినప్పటికీ ఆ తరువాత అతన్ని అరెస్టు చేసినట్లు రోహ్తాస్ జిల్లాకు చెందిన ఒక సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. గర్వా జిల్లాలోని చిరౌంజియా మోర్‌లో 2004లో జరిగిన బ్యాంకు దోపిడీ కేసులో అతను నిందితుడని జార్ఖండ్ పోలీసులు తెలిపారు. ఈఅరెస్టును ఖండిస్తూ సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ఒక ప్రకటన విడుదల చేసింది. 'రాజకీయ ప్రేరేపిత అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## బోనస్ ఇవ్వలేదని టోల్‌ప్లాజా గేట్లు ఎత్తేసిన సిబ్బంది



**ఫతేహాబాద్ :** దీపావళి పండుగకు సరిపడా బోనస్ ఇవ్వలేదన్న కారణంతో సిబ్బంది విధులను పక్కనబెట్టి టోల్ గేట్లను ఎత్తేశారు. దీంతో వేలాది వాహనాలు ఎలాంటి చార్జీలు చెల్లించకుండానే ఉచితంగా వెళ్లిపోయాయి. ఉత్తరప్రదేశ్‌లోని ఫతేహాబాద్‌లో అత్యంత రద్దీగా ఉండే ఆగ్రా–లక్నో ఎక్స్‌ప్రెస్‌వేపై సోమవారం ఈ ఘటన జరిగింది. టోల్ బూత్‌ల గుండా వాహనాలు స్వేచ్ఛగా కదులుతున్నట్లు ఫుటేజ్‌లో చూపించారు. ఈ నిరసన వల్ల కేంద్ర ప్రభుత్వానికి లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని భావిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని కీలక మార్గం అయిన ఈ ఎక్స్‌ప్రెస్‌వే, ఆగ్రా, లక్నో మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటుంది. యమునా ఎక్స్‌ప్రెస్‌వే ద్వారా ఢిల్లీ–ఎన్‌సిఆర్‌ను కూడా అనుసంధానిస్తుంది. జీతాలు తరచుగా ఆలస్యం అవుతాయని, కంపెనీ ఎటువంటి బోనస్ ఇవ్వకుండా వాటిని భర్తీ చేయాలని చెప్పిందని ఉద్యోగులు చెబుతున్నారు. శనివారం రాత్రి, శ్రీ సాయి, దాతర్ కంపెనీలకు చెందిన 21మంది ఉద్యోగులు నిరసనగా టోల్ ప్లాజా బూమ్‌ను ప్రారంభించారు. ధర్నా 10 గంటల పాటు కొనసాగింది. అధికారులు బోనస్ అందిస్తామని హామీ ఇచ్చే వరకు టోల్ ప్లాజా పనిచేయలేదు. కంపెనీ గత వారం బోనస్‌లకు హామీ ఇచ్చిందని, కానీ ఆ మొత్తం ఇంకా జమ కాలేదని ఉద్యోగులు చెబుతున్నారు. అయితే ఈ నిరసన దీపావళి బోనస్ రూ. 1,100పై జరిగిందని తెలుస్తోంది. ఇది గత సంవత్సరం రూ. 5,000 బోనస్ ఇవ్వగా, ఈసారి భారీగా తగ్గించడంపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ఘటనకు సంబంధించి కంపెనీ ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు.

## ఎక్కడా కనిపించని దీపావళి ఆంక్షలు

ఐదేళ్ళలో లేనంతగా ఢిల్లీలో పెరిగిన కాలుష్యం

బాణసంచా అరికట్టలేకపోయారు

ప్రతి మనిషి రోజుకు పది సిగరెట్టు కాల్చినట్టే!



**న్యూఢిల్లీ:** దీపావళి వేడుకల తర్వాత ఢిల్లీ నగరంలో గాలి నాణ్యతా ప్రమాణాలు కనిష్ఠస్థాయికి క్షీణించాయి. కాలుష్య ధూళి మేఘం ఢిల్లీని దుప్పటిలా కప్పేసింది. ఢిల్లీలో పీల్చేగాలిలో నాణ్యతా ప్రమాణాలు పెంచడానికి ఎన్నో ఆంక్షలు అమలు చేస్తున్నప్పటికీ ప్రజలు సహకరించడంలేదని దీపావళి మరునాటి కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఏడాది దీపావళి పండుగ బాణసంచా వేడుకలు ఇటీవలి సంవత్సరాలలో అత్యంత దారుణమైన కాలుష్యం సృష్టించాయని సంబంధిత నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఎన్‌సిఆర్‌లో ఇప్పటికే ఊహించనిస్థాయిలో గాలి కాలుష్యం ఉండగా, బాణసంచాను అనుమతించడంతో తట్టుకోలేనంతస్థాయిలో ఈ ఏడాది దీపావళికి కాలుష్యం పెరిగింది. దీనివల్ల కాలుష్య రేణువుల చిక్కదనం గాలిలో అతి తీవ్రస్థాయికి చేరింది.దీ సిగరెట్టు అలవాటు లేకపోయినాగానీ ఈ గాలి పీలిస్తే రోజుకు 10 సిగరెట్లు కాల్చినట్లే అవుతుందని వైద్యులు హెచ్చరించారు. ఇది సుదీర్ఘంగా కొనసాగితే ఆస్తమా తీవ్రస్థాయికి చేరుతుంది. శ్వాసకోశ సమస్యలు, గుండెకు రక్తాని సరఫరా చేసే నాళాలకు అతి తీవ్రమైన వ్యాధులు సోకే ప్రమాదం ఉంటుంది. గుండె వ్యాధులు పెరిగే అపాయం ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గణాంకాల ప్రకారం, గుండె ఆరోగ్యానికి ప్రధానమైన స్వచ్ఛమైన గాలిలో కాలుష్య కారక రేణువులు దీపావళి పండుగ మరునాటికల్లా ఢిల్లీలో గణనీయ స్థాయిలో పెరిగిపోయాయి. ఊపిరి పీల్చుకున్నప్పుడు శ్వాసకోశాల ద్వారా ఈ కాలుష్య కారక రేణువులు శరీరంలో ప్రవేశించి ఆరోగ్యానికి తీవ్ర హాని చేస్తాయి.ఢిల్లీలో దీపావళి తర్వాత గాలిలో ఈ కాలుష్య కారక రేణువులు ఐదేళ్ళలో ఎన్నడూ లేనంతగా (పిఎం 2.5) పెరిగాయి. ఇరవై నాలుగు గంటల వ్యవధిలో కాలుష్య కారక రేణువుల చిక్కదనం గాలిలో ఒక్కొక్క క్యుబిక్ మీటరుకు 488 మైక్రోగ్రాములకు పెరిగిపోయింది. పండుగకు ముందు గాలిలో ఈ రేణువుల చిక్కదనం ఒక క్యుబిక్ మీటరుకు 156.6 మైక్రోగ్రాములుగా ఉండేది. సోమవారం నుండీ బాణసంచా కాల్చిన తర్వాత 24గంటల్లో ఈ కాలుష్య కారక రేణువులు ఒక్కొక్క క్యుబిక్ మీటరుకు 350 మైక్రోగ్రాములు పెరిగాయి. 2021 నుండి 2025 వరకూ చూసినప్పుడు ఈ కాలుష్య కారకాలు ఈ ఏడాదిలో అనూహ్యంగా ఐదేళ్ళ గరిష్ఠస్థాయికి పెరిగాయి. ఈ కాలుష్య కారకమైన రేణువుల పరిమాణం అంటే పిఎం 2.5 విలువ స్థిరంగా పెరగుతోంది. 2021 నుండీ లెక్కవేస్తే ఇప్పటివరకూ ఐదేళ్ళలో దీపావళి రోజు రాత్రిళ్ళు ప్రతి సంవత్సరం ఈ కాలుష్య కారకాలు గణనీయంగా స్థిరంగా పెరగుతున్నాయి. 2021లో పిఎం 2.5 స్థాయి ముందురోజు క్యుబిక్ మీటరుకు 163.1 మైక్రో గ్రాములుండగా తర్వాత 454.5 మైక్రోగ్రాములకు పెరిగింది. 2022లో దీపావళి ముందురోజు 129.3 నుండి 168 మైక్రోగ్రాములకు, 2023లో 92.9 నుండి 319.7 మైక్రోగ్రాములకు, 2024లో 204 నుండి 220 మైక్రోగ్రాములకు పెరుగుతూ వచ్చాయి. ఈ ఏడాది ఇంకా గణనీయంగా ఒక క్యుబిక్ మీటరుకు 488 మైక్రోగ్రాములకు పెరిగిపోయింది.

అనేక సంవత్సరాలుగా ఢిల్లీలో కాలుష్యం అతి పెద్ద సమస్యగా మారడంతో సర్వోన్నత న్యాయస్థానం కూడా దీనిపై దృష్టి కేంద్రీకరించి కాలుష్య నియంత్రణ చర్యలకు ఆదేశాలు ఇచ్చింది. కానీ ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన రాజధాని కాలేజీ ప్రొఫెసర్ ఎస్.కె.ధాకా చెప్పిన ప్రకారం చూస్తే, ఢిల్లీలో గాలి వేగం చాలా చాలా తక్కువగా ఉంది, గాలి చలనానికి అవకాశాలు తగ్గిపోయాయి.. అదే విధంగా హరిత బాణసంచా పేరుతో చలామణీ అవుతున్న టపాసులను కూడా నియంత్రించాలి. వాటి నాణ్యతలను కూడా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్ని ఆంక్షలు విధించినా గానీ, కాలుష్య నియంత్రణ చర్యలను అమలు చేయడంలో ఎన్నో లోపాలు ఎదురవుతున్నాయి. ఆరోగ్యానికి తీవ్రహాని కలుగుతుందని ఎన్ని హెచ్చరికలు చేసినప్పటికీ కూడా ప్రజలు వాటిని గౌరవించకపోవడం, భయపడైనాగానీ అమలు చేయకపోవడం సమస్యగా మారింది. బాణసంచా కాల్చడంవల్ల జరుగుతున్న నష్టాలు ఏమిటో గడచిన ఐదు సంవత్సరాలుగా ప్రత్యక్షంగా అనుభవిస్తున్నప్పటికీ కూడా అదే తప్పు మళ్ళీ మళ్ళీ చేయడం చాలా బాధాకరంగా ఉందని ''క్లైమేట్ ట్రెండ్స్'' వ్యవస్థాపక సంచాలకులు ఆర్తీ ఖోస్లా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 'క్లైమేట్ ట్రెండ్స్' రీసెర్చ్ లీడర్ పాలక్ బాయన్ మాట్లాడుతూ, ఈ ఏడాది దీపావళి ఇటీవలి సంవత్సరాలలో అత్యంత కాలుష్యమైన దీపావళిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సగటు ఉష్ణోగ్రతలు 19 డిగ్రీల సెల్సియస్ నుండి 27 డిగ్రీల సెల్సియస్ ఉండాలి. దీపావళి తర్వాత కాలుష్య రేణువులు పెరగడంవల్ల ఉష్ణోగ్రత కొద్దిగా తగ్గింది. వాహన కాలుష్యంతోపాటు ఎంతమాత్రం అనుకూలంగా లేని వాతావరణ పరిస్థితులు ఈ ఏడాది తోడయ్యాయి. పంటల వ్యర్థాలను కూడా విపరీతంగా దగ్ధం చేయడం మరో ప్రధాన సమస్య. దీనికి తోడు బాణసంచా కాల్చడానికి కూడా బాగా అనుమతించారని స్థానిక వాతావరణ కాలుష్య విభాగం వెల్లడించింది.

## సమాజంలో కొత్తరకంగా నేరాలు, ఉగ్రవాదం

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులకు శ్రద్ధాంజలి



**న్యూఢిల్లీ :** సరిహద్దులో అస్థిరత ఉన్నప్పటికీ సమాజంలో కొత్త రకం నేరాలు, ఉగ్రవాదం, సైద్ధాంతిక యుద్ధాలు ఉద్భవిస్తున్నాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. మంగళవారంనాడు ఆయన పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఇక్కడి జాతీయ పోలీస్ స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ మిలిటరీ, పోలీస్ వేర్వేరు వేదికలుగా పనిచేస్తారని, అయితే వారి లక్ష్యం దేశాన్ని రక్షించడమేనని సింగ్ చెప్పారు. 2047నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే దేశం యొక్క బాహ్య, అంతర్గత భద్రత చాలా ముఖ్యమైనదని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు (సిఎపిఎఫ్), ఢిల్లీ పోలీస్ సంయుక్తంగా కవాతు నిర్వహించారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ నేరాలు మరింత వ్యవస్థీకృతంగా, అదృశ్యంగా మారాయని, సమాజంలో గందరగోళాన్ని సృష్టించడం, విశ్వాసాన్ని దెబ్బతీయడం, దేశ స్థిరత్వాన్ని దెబ్బతీయడమే దీని ఉద్దేశ్యమని ఆయన అన్నారు.త సమాజంపై నమ్మకాన్ని కాపాడుకునే నైతిక విధిని నిర్వర్తిస్తూనే నేరాలను అరికట్టే అధికారిక బాధ్యతను నిర్వర్తించినందుకు మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పోలీసులను ప్రశంసించారు. 'ఈరోజు ప్రజలు ప్రశాంతంగా నిద్రిస్తున్నారంటే దానికి కారణం అనుక్షణం అప్రమత్తంగా ఉంటున్న మన సాయుధ బలగాలు అప్రమత్తంగా ఉన్న మన పోలీసులపై ఉన్న నమ్మకమేనన్నారు. ఇది మన దేశ స్థిరత్వానికి పునాది వేస్తుంది' అని ఈ కార్యక్రమానికి హాజరైన సిబ్బందిని ఉద్దేశించి సింగ్ చెప్పారు. చాలా కాలంగా అంతర్గత భద్రతకు సవాల్‌గా మారిన నక్సల్స్ సమస్యపై దృష్టిని మరల్చుతూ పోలీసులు, సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్ మరియు స్థానిక పరిపాలన యొక్క సమష్టి, వ్యవస్థీకృత ప్రయత్నాలు సమస్య తీవ్రతరం కాకుండా చూసుకున్నాయని, దీంతో వామపక్ష తీవ్రవాద ప్రాబల్యం ఉన్న ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారని చెప్పారు. నక్సల్ సమస్య వచ్చే ఏడాది మార్చి నాటికి ముగుస్తుందనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తంచేస్తున్నారు. అవిశ్రాంత ప్రయత్నాల కారణంగా భద్రతా సమస్య ఇప్పుడు చరిత్రగా మారే దశలో ఉందని అన్నారు. మార్చి 2026నాటికి నక్సల్స్ సమస్య ముప్పు అంతం అవుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించి ఉన్నారు. జాతీయ భద్రతను నిర్ధారించడంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం నిబద్ధతను రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. 'చాలాకాలంగా, మనం, ఒకదేశంగా, పోలీసుల సహకారాన్ని మనం పూర్తిగా గుర్తించలేకపోయాం. అయితే, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం 2018లో మన పోలీస్ దళాల జ్ఞాపకాలను గౌరవించుకోవడానికి జాతీయ పోలీస్ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేసింది' అని రాజ్‌నాథ్‌సింగ్ వెల్లడించారు. 1959లో లద్దాఖ్ ప్రాంతంలో చైనా దళాల ఆకస్మిక దాడిలో మరణించిన 10 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది (సిఆర్‌పిఎఫ్) జ్ఞాపకార్థం ప్రతీ సంవత్సరం పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటాం.

## బిహార్‌లో పోటీ నుంచి తప్పుకున్న జెఎంఎం..

143 మంది అభ్యర్థులను ప్రకటించిన ఆర్‌జెడి

**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్నప్పటికీ విపక్ష ఇండియా కూటమిలో సీట్ల పంపకాలపై ఓ స్పష్టత రాలేదు. దీంతో లాలూ ప్రసాద్ యాదవ్ పార్టీ ఆర్‌జెడి 143 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా, కాంగ్రెస్ 60 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. సీట్ల సర్దుబాటులో కూటమి పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) ఎన్నికల బరి నుంచి తప్పుకుంది. తాము ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ప్రకటించింది. ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగుతామని ప్రకటించిన మరుసటి రోజే ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. కాంగ్రెస్, ఆర్‌జెడి రాజకీయ కుట్ర కారణంగానే తాము ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. 'మహాఘట్‌బంధన్' కూటమిలో భాగంగా తమకు సీట్లు దక్కకుండా ఆర్‌జెడి, కాంగ్రెస్ కుట్ర పన్నాయని జెఎంఎం ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఝార్ఖండ్‌లో కాంగ్రెస్, ఆర్‌జెడిలతో ఉన్న పొత్తును తమ పార్టీ సమీక్షిస్తుందని జెఎంఎం సీనియర్ నేత సుదివ్య కుమార్ తెలిపారు. వారికి తమ పార్టీ తగిన సమాధానం ఇస్తుందని చెప్పారు. మరోవైపు తొలివడతలో భాగంగా పోలింగ్ జరుగనున్న 121స్థానాల్లో విపక్ష కూటమి నుంచి 125మంది పోటీలో ఉన్నారు. కూటమిలో సమన్వయ లోపానికి ఇదే నిదర్శనమని ప్రత్యర్థులు పేర్కొంటున్నారు. కాగా, ఆర్‌జెడి 143 మంది అభ్యర్థులను ప్రకటించడంతో మహాఘట్‌బంధన్‌లో సీట్ల పంపకాలు కూడా ఓ కొలిక్కి వచ్చినట్లేనని అనుకోవాలి. ఆర్‌జెడి 143, కాంగ్రెస్ 55, సిపిఐ(ఎంఎల్) 20, సిపిఐ 6, సిపిఐ(ఎం) 4, విఐపి 15 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. అయితే ఇప్పటికే కాంగ్రెస్ 60 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో కొన్ని చోట్ల విపక్ష కూటమిలోని పార్టీల మధ్య పోటీ తప్పడం లేదు. బిహార్‌లో తొలివిడుత నామినేషన్ల గడువు అక్టోబర్ 17న ముగిసింది. అదేవిధంగా రెండో విడతకు సోమవారమే చివరి రోజు. నవంబర్ 6, 11వ తేదీల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. అదే నెల 14న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను ప్రకటిస్తారు.

## ఎంఇఎ ప్రయత్నాలను తిరస్కరించిన ట్రంప్

రష్యా నుంచి చమురు దిగుమతులు నిలిపేస్తామని మోదీ హామీనిచ్చినట్లు ట్రంప్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ :** మోదీ నేతృత్వంలోని బిజెపి సర్కార్ తీవ్రంగా విరుచుకుపడింది. రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులకు సంబంధించిన అంశాన్ని గత రోజుల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తావించడంపై మండిపడింది. రష్యా నుంచి భారతదేశం చమురు దిగుమతులను నిలిపివేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చిన సంభాషణను తిరస్కరించడానికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ చేసిన ప్రయత్నాలను తొలగించారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. రష్యా నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తే భారతదేశం భారీ సుంకాలు చెల్లించబోతోందని ట్రంప్ చెప్పిన తర్వాత, న్యూఢిల్లీ మాస్కో నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని పునరుద్ఘాటించిన నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీ ఈ ప్రకటన చేసింది. 'రష్యా నుంచి భారతదేశం చమురు దిగుమతులను నిలిపివేస్తుందని అధ్యక్షుడు ట్రంప్ గత ఐదు రోజుల్లో మూడుసార్లు లేవనెత్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ పేర్కొన్నారు. ఈ వారం చివర్లో బుడపెస్ట్‌లో రష్యా అధ్యక్షుడు (వ్లాదిమిర్) పుతిన్‌ను కలవడానికి సిద్ధమవుతున్నందున ట్రంప్ తన వ్యాఖ్యలను ముమ్మరం చేస్తారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ట్రంప్ తన మంచి స్నేహితుడు మిస్టర్ మోదీతో మాట్లాడానని, భారతదేశం ఈ దిగుమతులను నిలిపివేస్తామని హామీ ఇచ్చిందని చెప్పారు. అయితే అటువంటి సంభాషణల గురించి తమకు తెలియదని ఎంఇఎ చెబుతోంది, కానీ ట్రంప్ ఎంఇఎ తిరస్కరించే ప్రయత్నాలను స్పష్టంగా తోసిపుచ్చారన్నారు. కాగా, ట్రంప్ ఆపరేషన్ సిందూర్‌ను ఆపివేసినట్లు లేదా భారతదేశం రష్యా నుండి చమురు దిగుమతులను తగ్గిస్తుందని చెప్పినప్పుడల్లా ప్రధాని అకస్మాత్తుగా 'మౌని బాబా' అవుతారని కాంగ్రెస్ శనివారం పేర్కొంది.

## మహారాష్ట్రలో విషాదం – అగ్నిప్రమాదంలో నలుగురు మృతి

**ముంబయి :** మహారాష్ట్రలోని విషాదం చోటు చేసుకుంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పొరుగున ఉన్న నవీ ముంబయిలోని ఒక బహుళ అంతస్తుల నివాస భవనంలో జరిగిన అగ్నిప్రమాదంలో నలుగురు మృతి చెందగా, మరో 10 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. దీపావళి తెల్లవారుజామున జరిగిన వాషి ప్రాంతంలోని సెక్టార్ 14లోని రహేజా రెసిడెన్సీ, ఎంజిఎం కాంప్లెక్స్‌లోని 10వ అంతస్తులో తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. మంటలు వెంటనే 11, 12వ అంతస్తులకు వ్యాపించాయని అగ్నిమాపక దళ అధికారి తెలిపారు. ఎనిమిది అగ్నిమాపక దళాలు, పోలీసులతో 40 మంది అగ్నిమాపక దళ సిబ్బంది తెల్లవారుజామున మంటలను ఆర్పివేసినట్లు ఆయన తెలిపారు. మృతుల్లో వేదిక సుందర్ బాలకృష్ణన్(6), ఆమె తల్లిదండ్రులు సుందర్ బాలకృష్ణన్(44), తల్లి పూజ రాజన్(39) ఉన్నారు. వీరంతా ఫ్లాట్ 1205లో నివసిస్తున్నారు. కమలా హిరాలాల్ జైన్ (84) అనే మరో మహిళ 11వ అంతస్తులో నివాసముంటున్నారు. ఆమె మంచానికే పరిమితం కాగా, మంటలు చెలరేగిన తర్వాత కదలలేకపోయిందని అధికారి తెలిపారు. రెండు ఆసుపత్రులలో చేరిన గాయపడిన వారిలో ఎక్కువ మంది ఊపిరాడక ఇబ్బంది పడుతున్నట్లు ఫిర్యాదు చేశారని, వారిలో ఏడుగురిని డిశ్చార్జ్ చేయగా, మిగిలిన ముగ్గురి పరిస్థితి నిలకడగా ఉందని, అగ్నిమాపక దళం భవనం నుండి డజనుకు పైగా ప్రజలను రక్షించిందని కదమ్ చెప్పారు. వాషి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడి తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఆయన చెప్పారు.

## ఏదైనా కుట్ర కోణం ఉందా?

అయ్యప్ప దేవాలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువులో వ్యత్యాసంపై దర్యాప్తు చేయాలి

కేరళ హైకోర్టు ఆదేశం

**తిరువనంతపురం :** శబరిమల అయ్యప్ప దేవాలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువులో వ్యత్యాసం కేసులో ఏదైనా కుట్ర జరిగిందా అని దర్యాప్తు చేయాలని కేరళ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్ని కృష్ణన్ పొట్టి వెనుక భారీ శక్తులే ఉన్నాయని అనుమానం వ్యక్తం చేసింది. ఈ కేసులో వేగవంతమైన, కచ్చితమైన దర్యాప్తు జరగాలని సిట్‌ను జస్టిస్ రాజా విజయరాఘవన్ వి,జస్టిస్ కెవి జయకుమార్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. మంగళవారం ఈ కేసుకు సంబంధించిన సిట్ తన తాత్కాలిక నివేదికను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించింది. మరోవైపు దర్యాప్తు గోప్యతను కాపాడేందుకు హైకోర్టు సుమోటోగా కొత్త పిటిషన్‌ను నమోదు చేయాలని నిర్ణయించింది. దీనిలో ప్రస్తుత పిటిషన్‌లోని ఉన్నికృష్ణన్ పొట్టి, స్మార్ట్ క్రియేషన్స్ సంస్థ మినహాయించాలని, బదులుగా ప్రభుత్వాన్ని, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు, పోలీసులను చేర్చాలని ధర్మాసనం స్పష్టం చేసింది. బంగారం దొంగతనం జరిగిన సమయంలో ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు, కమిషనర్ తీసుకున్న చర్యలు అనుమానాస్పదంగా ఉన్నాయని పేర్కొంది. దేవస్థానం బోర్డు అధ్యక్షుడు, ఉన్నికృష్ణన్ పొట్టికు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని తేలికగా తీసుకోలేమని తెలిపింది. దేవస్థానం మాన్యువల్ ఉల్లంఘనలపై కూడా తీవ్ర అనుమానాలు ఉన్నాయని చెప్పింది. ఈ క్రమంలో గత రెండు సంవత్సరాల్లో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, కుట్రలను పూర్తిగా పరిశీలించాలని సిట్‌ను ధర్మాసనం ఆదేశించింది. సుమారు 500 గ్రాముల బంగారం ఎక్కడికి వెళ్లిందో దేవస్థానం అధికారులకే తెలిసి ఉండవచ్చని కూడా కోర్టు వ్యాఖ్యానించింది. ఉన్నికృష్ణన్ పొట్టి ఉద్దేశాలు సరైనవి కాదని, అన్ని సంబంధిత పత్రాలు పరిశీలించి తుది నివేదిక సమర్పించాలని సిట్‌కు సూచించింది. ఈ కేసు కేవలం కేరళ పోలీసుల ప్రతిష్ఠకే కాకుండా, హైకోర్టు నమ్మకానికీ సంబంధించినదని బెంచ్ పేర్కొంది.

## తమిళనాడు అంతా విస్తరించిన ఈశాన్య రుతుపవనాలు

8 జిల్లాలకు రెడ్ అలర్ట్

పరిస్థితిపై సిఎం స్టాలిన్ సమీక్ష

**చెన్నై :** తమిళనాడు అంతటా ఈశాన్య రుతుపవనాలు విస్తరించాయి. దీంతో మంగళవారం ప్రాంతీయ వాతావరణ కార్యాలయం అనేక జిల్లాలకు భారీవర్ష హెచ్చరిక జారీ చేసింది. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అధికారులతో పరిస్థితిని సమీక్షించి, వర్షాల దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో విస్తృత వర్షాలు కురుస్తున్నప్పటికీ, 8 జిల్లాలకు 'రెడ్ అలర్ట్, చెన్నైకి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ తెలిపింది. నగరం, దాని చుట్టుపక్కల జిల్లాలు, నిరంతరం వర్షాలు కురుస్తున్న కావేరి డెల్టా జిల్లాల్లో తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలను స్టాలిన్ సమీక్షించారు. విల్లుపురం, కడలూరు, మైలదుత్తురై, నాగపట్నం, తిరువళ్లూరు, తంజావూరు, పుదుక్కోట్టై, రామనాథపురంలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు ప్రాంతీయ వాతావరణ కేంద్రం (ఆర్‌ఎంసి) అధికారి ఒకరు తెలిపారు. పొరుగున ఉన్న పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతానికి కూడా ఇలాంటి హెచ్చరిక జారీ చేసింది. 'ఉత్తర తీరప్రాంతం అంతటా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది, కానీ పైన పేర్కొన్న జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉంది' అని వాతావరణశాఖ అధికారి తెలిపారు. చెన్నై, తిరువళ్లూరు, చెంగల్పట్టు, కాంచీపురం, కళ్లకురిచ్చి, అరియలూర్, పెరంబలూర్, తూత్తుకుడి, తిరునెల్వేలి, కన్యాకుమారిలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామన్నారు. చెన్నైలో సిఎం స్టాలిన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించి, వర్షంతో ప్రభావితమైన ప్రజల కోసం సహాయ శిబిరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజలకు ఆహారం, తాగునీరు, మందులు సహా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారిక ప్రకటనలో తెలిపారు. వర్షం వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి జెసిబి యంత్రాలు, పడవలు, మోటార్ పంపులు, ట్రక్కులు, రంపాలు వంటి అవసరమైన పరికరాలతో సిద్ధంగా ఉండాలని సిఎం బృందాలకు సూచించారు. తిరునెల్వేలి జిల్లాలోని అంబసముద్రం, చుట్టుపక్కల ప్రాంతా ల్లో గత రెండురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు వేలాది ఎకరాల వరి పంట కోతకు అంతరాయం కలిగించాయని స్థానిక రైతు లు తెలిపారు. కాకనల్లూరు గ్రామానికి చెందిన రైతు పిటిఐతో మాట్లాడుతూ ఈసంవత్సరం నైరుతి, ఈశాన్య రుతుపవనాల మధ్య విరామం లేకపోవడంతో వరి కోతకు సమయం లేదన్నారు.


BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ARB.NO. 09 of 2025
Between:-
Sri Sai Thirumala Chit Funds India Pvt.Ltd., Bhupalpally-Branch ..... Disputant
And
PINGILI NARMADA & Others .....Opponents
To,
1. Pingili Narmada, W/o, Prakash Reddy, Age: 45 Yrs, Occu: Home Maker, R/o:Q.No:T2--611, Krishna Colony, Bhupalpally, Jayashankar Bhupalpally-506169.
2. Poosa Vasanth Kumar, S/o, Ilaiah, Age: 54 Yrs, Occu:Civil Engineer, R/o: Q.No: MD-56, Manjoor Nagar, Bhupalpally, Jayashankar Bhupalpally-506169.
3. Naredla Sarvotham Reddy, S/o, Venkata Papi Reddy, Age: 56 Yrs, Occu: Sanitory Inspector, R/o: Q.No: M-28, G.M.Office, Oppo:Krishna Colony, Bhupalpally, Jayashankar Bhupalpally-506169.
4. Jinna Kondal Reddy, S/o, Prathap Reddy, Age: 58 Yrs, Occu: Electrician, O/o:OC Sector, R/o: Q.No: T2-569,Krishna Colony, Bhupalpally, Jayashankar Bhupalpally-506169.
5. Pingili Prakash Reddy, S/o, Sunder Reddy, Age: 56 Yrs, Occu: Civil Engineer, R/o: Q.No: T2-611, Krishna Colony, Bhupalpally, Jayashankar Bhupalpally-506169.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-11-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.
DEPUTY REGISTRAR OF CHITS WARANGAL

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ARB.NO. 24 of 2025
Between:-
Sri Sai Thirumala Chit Funds India Pvt.Ltd., Bhupalpally-Branch ..... Disputant
And
GORRE ASHOK & Others .....Opponents
To,
1. Gorre Ashok, S/o, Yellaiah, Age: 41 Yrs, Occ: Badili Worker, R/o: H.No: T2-1094, Krishna Colony, Bhupalpally, Jayashankar Bhupalpally.
2. Kola Chandra Mohan, S/o, Balaiah, Age: 45 Yrs, Occ: MV Driver, R/o: H.No:9-48, Vidyanagar, Ramakrishnapur, Mandamarri, Mancheriyal.
3. Marri Anilkumar, S/o, Raja Komuraiah, Age: 35 Yrs, Occ:Badli Worker, R/o:H.No:T2-888, Krishna Colony, Bhupalpally, Jayashankar Bhupalpally.
4. MD. Thasleemareef, S/o, Khaja Moinuddin, Age: 41 Yrs, Occ:General Mazdoor, R/o:H.No:4-170, Gandhinagar, Bhupalpally, Jayashnakarbhupalpally.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-11-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.
DEPUTY REGISTRAR OF CHITS WARANGAL

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ARB.NO. 25 of 2025
Between:-
Sri Sai Thirumala Chit Funds India Pvt.Ltd., Bhupalpally-Branch ..... Disputant
And
BATHINI SUDHARSHAN & Others .....Opponents
To,
1. Bathini Sudharshan, S/o, Veeresham, Age: 51 Yrs, Occ:General Mazdoor, R/o:H.No:T2-411,Krishna Colony, Bhupalpally, Jayashankarbhupalpally.
2. Pasunooti Rajender, S/o, Kanakaiah, Age: 51 Yrs, Occ: general Mazdoor, R/o: H.No: T2-311, Krishna Colony, Bhupalpally, Jayashankarbhupalpally.
3. Maloth Prem Singh, S/o, Cheralu, Age: 51 Yrs, Occ: EP Fitter, R/o: H.No: T2-87, Krishna Colony, Bhupalpally, Jayashankarbhupalpally.
4. Pillala Kumaraswamy, S/o, Cheralu, Age: 51 Yrs, Occ: Fitter, R/o:T2-451,Krishna Colony, Bhupalpally, Jayashankarbhupalpally.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-11-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.
DEPUTY REGISTRAR OF CHITS WARANGAL

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ARB.NO. 26 of 2025
Between:-
Sri Sai Thirumala Chit Funds India Pvt.Ltd., Bhupalpally-Branch ..... Disputant
And
MOHAMMED MOHINUDDIN & Others .....Opponents
To,
1. Mohammed Moinuddin, S/o, Shamuddin Ehatha, Age: 40 Yrs, Occu: Business, R/o:H.No:16-9-207, Kalyan Nagar, Godavarikhani. Peddapally.
2. Sunakari Upender Reddy, S/o, Chandra Reddy, Age: 50 Yrs, Occu:Genaral Mazdoor, O/o:RGM-III, Godavarikhani, R/o:H.No:1-65, Jupaka, Huzurabad, Karimnagar.
3. Gaddam Bhoopal, S/o, Mallaiahy, Age: 50 Yrs,Occu:Genaral Mazdoor, O/o: RGM-III, Godavarikhani, R/o: Q.No:2449,Nagarjuna Colony, C.C.C.Naspur,Mancherial.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-11-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.
DEPUTY REGISTRAR OF CHITS WARANGAL

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT WARANGAL
ARB.NO. 27 of 2025
Between:-
Sri Sai Thirumala Chit Funds India Pvt.Ltd., Bhupalpally-Branch ..... Disputant
And
MOHAMMED MOHINUDDIN & Others .....Opponents
To,
1. Mohammed Moinuddin, S/o, Shamuddin, Age: 40 Yrs, Occu: Business, R/o: H.No: 16-9-207, Kalyan Nagar, Godavarikhani. Peddapally.
2. Merugu Ramesh, S/o, Laxminarayana, Age: 43 Yrs, Occ:Badli Worker, R/o: Q.No: SD-485, B.S.Nagar, Ramakrishnapur, Mandamarri, Mancheriyal.
3. Barnabas Anthony, S/o, Thomas, Age: 50 Yrs, Occ: General Mazdoor, R/o:H.No:14-2-448/1, 1-1-315, Vittalnagar, Godavarikhani, Peddapally.
4. Chedagoppula Srinivas, S/o, Ramaswamy, Age: 52 Yrs, Occ:General Mazdoor, R/o:Q.No:SD-784, Shivajinagarlane, Ramakrishnaour, Peddapally.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-11-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.
DEPUTY REGISTRAR OF CHITS WARANGAL

ప్రజాపక్షం
బుధవారం, 22 అక్టోబరు

# మేధావులకు 'నో ఎంట్రీ'!

దీపావళి మెరుపులు ఢిల్లీలో కాలుష్యాన్ని పెంచిన మరుసటి రోజు ఉదయమే, ఓ రాజకీయ చీకటి కోణం వెలుగు చూసింది. మంగళవారం ఢిల్లీ విమానాశ్రయంలో దిగిన ఫ్రాన్సిస్కా ఓర్సిని దేశంలోకి రావడానికి వీల్లేదంటూ తిరుగు ప్రయాణానికి అధికారులు ఆదేశించడం మేధావుల పట్ల వివక్షకు పరాకాష్ఠ. హిందీ భాషపై విస్తృత పరిశోధనలు చేసి, లండన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఓర్సిని అడ్డుకోవడం జ్ఞాన భావనకు, భారతీయ సంస్కృతికి తీరని అవమానం. ఒక వ్యక్తిని దేశంలోకి అడుగుపెట్టకుండా అడ్డుకునే అధికారం ఎవరికి ఉందో అందరికీ తెలుసు. ఓర్సిని అనుమతిస్తే రాజకీయంగా సమస్యలు వస్తాయేమోనన్న భయం ఎవరిని వేధిస్తున్నదో ఊహించుకోవచ్చు. ఓర్సీ ఘటనను సాధారణమైనది కాదు. తేలిగ్గా కొట్టివేయడానికి వీల్లేదు. ఇది ప్రమాదకర భవిష్యత్తుకు సంకేతం. ఆమె వద్ద అన్ని రకాల అధికారిక పత్రాలు ఉన్నప్పటికీ, అడ్డుకోవడం కేంద్ర ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఒకవైపు దేశాన్ని 'విశ్వగురువు'గా ప్రకటిస్తున్న మోదీ ప్రభుత్వం, మరోవైపు మేధో ప్రవాహాన్ని అడ్డుకోవడం విచిత్రం. మేధస్సుకు కులం, మతం, జాతి, ప్రాంతం వంటి అంతరాలు లేవు. విజ్ఞానానికి అవధులు ఉండవు. సరిహద్దులు గీయడం దుర్మార్గం. ఓర్సిని ఎందుకు వెనక్కు పంపుతున్నారనేది ఓ బ్రహ్మపదార్థం. ఎవరూ నోరు మెదపరు. వివరణ ఇవ్వరు. కనీసం ఓర్సీకి కూడా కారణం చెప్పలేదు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఎన్నో ఏకపక్ష నిర్ణయాల్లో ఇదీ ఒకటి. భారతదేశం గురించి విదేశీయులు అర్థం లేని విషయాలు రాస్తారని, దీనివల్ల దేశ ప్రతిష్ఠ దెబ్బతింటుందని బిజెపి భావన. వారి రచనలను నిరోధించే అవకాశం లేనప్పుడు, వారు దేశంలోకి రాకుండా నిరోధించడమే మేలన్న గొప్ప ఆలోచన! ఓర్సీ ఘటనే ప్రమాణికం.

ప్రొఫెసర్ లిడ్సే బ్రెమ్నర్ లేదా కశ్మీరీ విద్యావేత్త నితాషా కౌల్ లేదా ఫిలిప్పో ఒసెల్లా లేదా ఓర్సీ..అందరూ ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన మేధావులు. మన దేశంలో మాత్రం వారికి 'నో ఎంట్రీ' బోర్డుతో అవమానాలు. ఓర్సీ రచనలు ఎప్పుడు రాజకీయ లేదా విద్యా వివాదానికి దారితీయలేదు. కానీ, ఆమెకు దేశంలోకి అడుగుపెట్టే అవకాశం లభించలేదు. దేశంలో విదేశీ ప్రైవేటు యూనివర్సిటీలను ఆహ్వానించడానికి, విద్యావంతులను, మేధావులను తిరుగుటపాలో పంపడానికి మధ్య పొంతన లేదు. దేశ ఘన చరిత్రను ఒక మతం లేదా వర్గంతో ముడిపెట్టి, పబ్బం గడుపుకొంటున్న తరుణంలో, అందుకు భిన్నమైన వాస్తవాలు బయటపడితే రాజకీయ పునాదులు కదులుతాయని భయం బిజెపిని వెంటాడుతున్నది. విద్యా సంబంధిత కార్యక్రమాలకు ఆహ్వానించే వక్తల జాబితాకు ముందుగానే ఆమోద ముద్ర వేయించుకోవాలంటూ ఆదేశాలు జారీకావడమే ఇందుకు నిదర్శనం. ఇలాంటి చర్యలతో, జాతీయ సరిహద్దులకు అవకాశం లేని విస్తారమైన జ్ఞాన ప్రపంచంలో మనం వినయపూర్వకమైన విద్యార్థులుగా మారే సామర్థ్యాన్ని కోల్పోతున్నామన్నది నిజం. హిందీని జాతీయ భాషగా మార్చాలన్న లక్ష్యాన్ని కేంద్ర సర్కారు పలుమార్లు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రకటించింది. దక్షిణాది రాష్ట్రాలపై బలవంతంగానైనా రుద్దడానికి ప్రయత్నిస్తున్నది. అదే హిందీ భాషలో విస్తారమైన పరిశోధనలు చేసి, ఎన్నో పుస్తకాలు రాసిన ఓర్సిని అడ్డుకుంది. అంటే, భాషపై బిజెపి ప్రేమ ఓ నాటకం. దేశ వాస్తవ చరిత్ర బయటపడుతుందేమోనన్న భయం. దేశ ప్రయోజనాల పేరిట ప్రదర్శిస్తున్న కపటత్వానికి నిదర్శనం. విద్య, సంస్కృతులను సైతం బిజెపి రాజకీయ అస్త్రాలుగా మార్చుకుంటున్న వైనం. అనుమానాస్పద వ్యక్తులకు, మేధావులకు మధ్య తేడాలేదా? అందరినీ ఒకే కర్రతో బెదిరిస్తారా? అవమానించి తరిమేస్తారా? ఇదెక్కడి న్యాయం! విదేశాల్లో ఉంటున్న ఎంతోమంది భారతీయ భాషలు, సాహిత్యాలపై పరిశోధనలు చేస్తుంటే, మన దేశంలో మాత్రం వారిని ఆదరించే వాతావరణం లేకపోవడం అత్యంత బాధాకరం. ఓర్సీ ఘటన తర్వాత మన దేశానికి రావడానికి మేధావులు ఎంత భయపడతారో.. ఎంత ఒత్తిడిని అనుభవిస్తారో.. దీర్ఘకాలంలో వారి ఆసక్తి ఎంతగా మసకబారుతుందో.. ఊహించడానికి భయపడాల్సిన పరిస్థితి. శతాబ్దాలుగా, విదేశీ పండితులు భారతదేశ భాషలు, సాహిత్యాలపై అధ్యయనం చేస్తునే ఉన్నారు. కొన్నిసార్లు వారి పద్ధతులు లేదా దృక్పథాలతో మనం విభేదించవచ్చు, కానీ వారి శ్రమ, అంకితభావం, ప్రమాణాలను సందేహించలేం. వేదకాలాన్ని నిత్యం కీర్తించే బిజెపి, 'అన్ని దిశల నుంచి మనకు గొప్ప ఆలోచనలు రావాలి' అనే రుగ్వేద సూత్రాన్ని ఎందుకు మరచింది? ఓర్సిని నిరోధించడం ముమ్మాటికీ గర్హనీయమే.. చరిత్రను వక్రీకరించే ప్రయత్నమే. వాస్తవాలు ఎక్కడ బయటపడతాయోనన్న భయం బిజెపిలో నరనరాన జీర్ణించుకుంది. అందుకే, మేధోపరమైన అడ్డుకట్టలు వేసి, తన వాదన నిజమని ప్రచారం చేసుకుంటున్నది. కానీ, జ్ఞానాన్ని ఎవరూ నియంత్రించలేరు. దేశ సరిహద్దుల్లో బంధించలేరు.

# దేశాన్ని ఇరకాటంలోకి నెట్టిన నరేంద్ర మోదీ సామర్థ్యం!



ఎం.కోటేశ్వరరావు

అన్నీ వారే చేశారంటూ గాంధీ, నెహ్రూ వంటి నేతలను ఇప్పటికీ ఆడిపోసుకుంటున్నారు. కాంగ్రెస్ ఐదు దశాబ్దాలలో చేయలేనిదానిని తమ మోదీ ఐదేండ్లలో చేశారు చూడండని డబ్బాకొట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు చంద్రబాబు నాయుడు వంటి వారు రంగంలోకి దిగి జిఎస్‌టి సంస్కరణలతో బొందితో కైలాసానికి తీసుకుపోతున్నారన్నట్లుగా ఆకాశానికి ఎత్తుతున్నారు. సెప్టెంబరు మాసంలో దేశ వాణిజ్యలోటు వివరాలు వెల్లడయ్యాయి. ఎగుమతులు 6.7శాతం పెరిగి 36.38 బిలియన్ డాలర్లకు చేరగా దిగుమతులు 16.7శాతం పెరిగి 68.53 బిలియన్ డాలర్లకు చేరాయి. కిందపడ్డా 'గెలిచింది మేమే' అన్నట్లుగా దిగుమతులు అంటే మేం వస్తుకొనుగోలు శక్తి పెంచిన కారణంగానే అవసరం అవుతున్నాయని సమర్థించుకుంటున్నారు. మోదీ మూడోసారి పాలన ఐదేండ్లు గడిచే సరికి ఇప్పుడున్న 89 దాలరుకు ముచ్చటగా వంద రూపాయలకు పతనమైనా ఆశ్చర్యం లేదు.

వికసిత భారత్ 2047 పేరుతో నరేంద్రమోదీ దేశాన్ని ఎక్కడికో తీసుకుపోతామన్నారు, ఇప్పుడు ఎటు తీసుకుపోతున్నారో తెలియదు. కొన్ని చేదు నిజాలను అంగీకరించకతప్పదు. ప్రపంచబ్యాంకు నివేదిక ప్రకారం మన దేశానికి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మోదీ అధికారానికి వచ్చిన తరువాత జిడిపిలో 2.1శాతం ఉండగా 2023 నాటికి 0.8శాతానికి దిగజారాయి. అంకెల్లో చూస్తే 2014 నుంచి 2024 వరకు వచ్చిన మొత్తం 509.69 బిలియన్ డాలర్లు(సగటున ఏడాదికి 46.34బి. డాలర్లు) అధికారానికి వచ్చిన కొత్తల్లో విమానం వేసుకొని దేశదేశాలూ ఎందుకు తిరుగుతున్నారంటే దిగజారిన దేశ ప్రతిష్ట పునరుద్ధరణ, పెట్టుబడుల కోసం అని చెప్పారు. గొర్రెతోక బెత్తెడు అన్నట్లుగా 2016లో 46 బిలియన్ డాలర్లు వస్తే 2024లో 53 బిలియన్ డాలర్లు ఉంది. చైనాకు 2019 నుంచి 21 వరకు మూడు సంవత్సరాల్లో వచ్చిన మొత్తం 787 బిలియన్ డాలర్లు. తరువాత కాలంలో చైనాకు మనదేశానికి వచ్చిన మొత్తం కూడా రాలేదు. 2021లో 344 బిలియన్ డాలర్లు వస్తే 2023లో 51.3, 2024లో 18.6బిలియన్ డాలర్లు మాత్రమే వచ్చాయి. దానికి ఉన్న కారణాల గురించి మరో సందర్భంలో చెప్పుకోవచ్చు. చైనాలో పెరిగిన ఉత్పాదకత ఖర్చులతో వచ్చే లాభదాయకత కంటే అమెరికాలో వడ్డీ రేటు ఎక్కువగా ఉండటం ఒకటి. ఇక్కడ ముఖ్యాంశమేమంటే చైనాకు పెట్టుబడులు ఆగిపోయాయి, మనదేశానికి అవి రూటుమార్చాయి, కంపెనీలు వరుసలో నిలుచున్నాయి అని చెప్పిన వారు యాపిల్ కంపెనీ గురించి పదేపదే చెప్పటం తప్ప చైనాకు తగ్గిన ఎఫ్‌డిఐ మనకు ఎందుకు రాలేదో చెప్పాలి. చైనా కంపెనీలు మనదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధపడితే గత ఐదు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అడ్డుకున్న సంగతి తెలిసిందే. ఆశించిన అమెరికా, ఇతర దేశాల కంపెనీల జాడకనిపించకపోవటంతో ఇప్పుడు చైనా పెట్టుబడులకు ద్వారాలు తెరిచేందుకు మోదీ సర్కార్ పూనుకుంది.

ఇతర అభివృద్ధి చెందిన, చైనా వంటి దేశాలతో పోల్చితే మనదేశంలో కాలం చెల్లిన సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడుల పరిమితం, బలహీనమైన మౌలిక సదుపాయాలు ఆకర్షణీయంగా లేనపుడు రాజకీయ నేతలు, వారికి భజన చేసే మీడియా ఎన్ని కబుర్లు చెప్పినా ఉపయోగం ఉండదు. ఇప్పుడు అమెరికా విధించిన పన్నులతో ఇక్కడ పరిశ్రమలే ఎలా మనుగడ సాగించాలా అని ఆలోచిస్తుండగా కొత్తగా వచ్చేవారి సంగతి వేరే చెప్పనవసరం లేదు. మన కార్పొరేట్ల తీరుతెన్నులు చూస్తే మిగతావారి మాదిరే తమ లాభాలు తప్ప వేరే పట్టవు. కేంద్రంలో అధికారంలో ఎవరున్నా తమకు అనుకూలమైన విధానాలను అమలు చేయిస్తారు. ఇప్పుడు అమెరికా, ఇతర దేశాలతో తలెత్తిన పరిస్థితుల్లో ఏం చేయాలో దిక్కుతోచటం లేదని చెప్పవచ్చు. గతంలో ఆసియన్ దేశాలతో కూడిన ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం (ఆర్‌సిఇపి) కూటమిలో లేదా పసిఫిక్ భాగస్వామ్య కూటమి సిపిటిపిపి(కాంప్రహెన్సివ్ అండ్ ప్రోగ్రెసివ్ ఎగ్రిమెంట్ ఫర్ ట్రాన్స్ పసిఫిక్ పార్టనర్‌షిప్)లో చేరాలా? చేరితే వచ్చే లాభాలేమిటి? నష్టాలేమిటనే గుంజాటనలో పాలకవర్గం దాని ప్రతినిధిగా ప్రస్తుతం ఉన్న నరేంద్రమోదీ సర్కార్ ఉంది.

ముందుగా ఆర్‌సిఇపి గురించి చూద్దాం. ఈ కూటమి ఒప్పందం పై 2020 నవంబరు 15 సంతకాలు చేసింది. అది 2022 జనవరి నుంచి అమల్లోకి వచ్చింది. దీనిలో ఆస్ట్రేలియా, బ్రూనీ, కంపూచియా, చైనా, ఇండోనేషియా, జపాన్, దక్షిణ కొరియా, లావోస్, మయన్మార్, మలేసియా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం ఉన్నాయి. ఏడు సంవత్సరాలు తర్జన భర్జన పడిన తరువాత 2019 నవంబరులో ఈ కూటమిలో చేరకూడదని మోదీ సర్కార్ నిర్ణయించింది. ముందు ఎట్టిపరిస్థితిలోనూ చేరకూడదని రైతు, వ్యవసాయ కార్మిక, పారిశ్రామిక కార్మికులు, ఇతరులూ స్పష్టం చేశారు. చైనా ఉన్న ఏ వాణిజ్య కూటమిలోనూ చేరకూడదని పారిశ్రామికవేత్తలు గట్టిగా పట్టుబట్టారు. దాంతో ఈ కూటమికి మన దేశం దూరంగా ఉంది. అయితే ఇప్పటికీ ఆర్‌సిఇపి మన దేశానికి ఆహ్వానం పలుకుతూనే ఉంది. గతంలో వ్యతిరేకించిన కార్పొరేట్ శక్తులే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్‌ట్రంప్ దెబ్బతో పునరాలోచన చేయాలని కోరుతున్నాయి. వారెందుకు నాడు వ్యతిరేకించారంటే ఒకటి, చైనాతో అప్పటికే ఉన్న వాణిజ్యలోటు మరింత పెరుగుతుంది, రెండు, ఆ కూటమిలోని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ తమ పాడి ఉత్పత్తులకు మన మార్కెట్‌ను తెరవాలని డిమాండ్ చేస్తున్నాయి. రాజకీయంగా, ఆర్థికంగా ఎంతో సున్నితమైన అంశం. మూడవది, సేవా రంగానికి ఇతర దేశాలు తమ మార్కెట్లను తెరిచే అంశంపై మన ప్రతిపాదనలకు ప్రత్యేకించి నిపుణుల రాకపోకలకు సంబంధించి తగిన మద్దతు రాకపోవటం.

అయితే, ఇప్పుడు కార్పొరేట్లలో పునరాలోచనకు పరిస్థితులేమైనా మారాయా? ఒక్క మాటలో చెప్పాలంటే లేదు. చైనాతో వాణిజ్య లోటు ఆరేళ్ల క్రితం 48.6 బిలియన్ డాలర్లు ఉంటే ఇప్పుడు వంద బిలియన్ డాలర్లకు చేరింది. వ్యవసాయం, పాడి పరిశ్రమలపై మన వైఖరిలో అప్పుడూ ఇప్పుడూ ఒకటిగానే ఉంది. అందుకే ఆస్ట్రేలియా, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవటానికి మోడీ సర్కార్ భయపడుతోంది. నయా ఉదారవాదం ప్రకారం మనకు లబ్ది కలిగించే సేవారంగ మార్కెట్‌లను తెరవాలన్న మన ప్రతిపాదనలకు ఇతర దేశాలు సుముఖంగా లేవు. దీని అర్థం ఎవరి రక్షణ చర్యలకు వారు కట్టుబడి ఉన్నారు. ఈ స్థితిలో పునరాలోచన చేయాలని కొందరు ఎందుకు కోరుతున్నారంటే ట్రంప్ ఇచ్చిన షాక్‌తో ప్రభావితమైన రంగాలకు ఏం చేయాలో తోచక ఈ ప్రయత్నం ఏమైనా ఉపయోగపడుతుందా అని భావిస్తున్నారని చెప్పవచ్చు. పోనీ చేరితే వెంటనే ఏమైనా ప్రయోజనం ఉంటుందా అంటే ఉండదు. దాని నిబంధనావళి ప్రకారం 2022 నుంచి ఇరవై సంవత్సరాల వ్యవధిలో నాడున్న పన్నులను 92శాతం తగ్గించాల్సి ఉంటుంది. అదే విధంగా ఎగుమతి, దిగుమతుల కోటాలను ఖరారు చేస్తారు.

ఇక రెండో ఆర్థిక కూటమి సిపిటిపిపిని చూద్దాం. దీనిలో ఆర్‌సిఇపిలో ఉన్న కొన్నింటితో పాటు ఇతర దేశాలు ఉన్నాయి. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, వియత్నాం, సింగపూర్, బ్రూనీ, కెనడా, మలేసియా, జపాన్, చిలీ, పెరూ, బ్రిటన్, మెక్సికో ఉన్నాయి. వీటి మధ్య ఒప్పందం 2018లో ఉనికిలోకి వచ్చింది. దీని ప్రకారం 99శాతం వరకు పన్నులను తగ్గించాల్సి ఉంటుంది. ఆర్‌సిఇపి కంటే నిబంధనలు గట్టిగా ఉన్నాయి. అంతకు ముందు ట్రాన్స్ పసిఫిక్ పార్టనర్‌షిప్ (టిపిపి) పేరుతో కుదిరిన ఒప్పందం నుంచి అమెరికా వైదొలగటంతో అది మూలనపడి దానిస్థానంలో కొత్తగా ఉనికిలోకి వచ్చింది. దీనిలో సభ్యత్వంకోసం చైనా దరఖాస్తు చేసినప్పటికీ దానికి ఇచ్చే అవకాశం లేదు. ఎందుకంటే ఆర్థిక సేవారంగాన్ని తెరవాలన్న నిబంధనతో పాటు సమాచారాన్ని స్వేచ్ఛగా ఇచ్చిపుచ్చుకోవాలని, ప్రభుత్వరంగ సంస్థల గుత్తాధిపత్యాన్ని తొలగించాలనే షరతులు ఉన్నాయి. వాటిని చైనా అంగీకరించటం లేదు. అమెరికా, చైనా రెండూ లేవు గనుక మనం చేరితే ఉపయోగం ఉంటుందన్న ఆశతో సిపిటిపిపిలో చేరితే ఎలా ఉంటుందని మన కార్పొరేట్లు ఆలోచన చేస్తున్నారు.

ఏ దేశానికైనా ఒక దీర్ఘకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలు ఎత్తుగడలు అవసరం. అందువల్లనే అమెరికా మనమీద పెద్ద ఎత్తున ఒత్తిడి తెస్తున్నది. దాన్ని తప్పించుకొనేందుకు మాటల్లేవ్, మాట్లాడుకోవటాలు లేవు అన్నట్లుగా ఐదేండ్ల క్రితం అన్ని సంబంధాలను తెంచుకున్న చైనాతో తిరిగి చేయి కలపటం, అవసరమైతే రష్యా, చైనా, భారత్ ఒక కూటమిగా ఏర్పడతాయనే సందేశాన్ని షాంఘై సహకార సంస్థ సమావేశాల సందర్భంగా ఇచ్చారు. అయితే అమెరికాతో సంబంధాలకు కూడా తహతహలాడుతున్నారు. అందుకే చైనా, రష్యా బహిరంగంగా చెప్పనప్పటికీ ప్రతి అడుగూ అనుమానంతో వేస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం, ఐరోపా సమాఖ్యతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవాలని, స్థానిక గిరాకీని పెంచేందుకు పరిశ్రమలకు మద్దతు ఇవ్వాలని, అదనపు రిస్కులను తీసుకోకుండా అన్ని దేశాలతో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో గరిష్టంగా లబ్దిపొందేందుకు చర్యలు తీసుకోవాలని మనకార్పొరేట్లు కోరుతున్నారు. పదేండ్ల మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా పిలుపులు ఘోరంగా విఫలమయ్యాయి. దీంతో చైనా ప్లస్ 1పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు.

బహుళజాతి కంపెనీలు ముందుకు తెచ్చిన ఈ వ్యూహం వాణిజ్యపరమైనది. సరఫరా వ్యవస్థ లేదా గొలుసులో చైనాను విస్మరించలేరు. చైనాలో కార్మికవేతనాలు పెరుగుతున్నందున, ఇతర నిబంధనలతో ఉత్పాదక ఖర్చులు పెరుగుతున్నాయి. అయితే 140 కోట్ల జనాభా ఉన్న మార్కెట్‌ను వదులుకోలేరు. అందుకే చైనాతో పాటు మరొక దేశంలో తమ కార్యకలాపాలను ప్రారంభించాలన్నదే చైనా ప్లస్ 1 అర్థం. మన దేశంలో యాపిల్ కంపెనీ కార్యకలాపాలకు కారణమిదే. వియత్నాం, ఇండోనేషియా, థాయ్‌లాండ్ ఇలా ఏది అనుకూలంగా ఉంటే దాన్ని ఎంచుకోవచ్చు. మన విషయానికి వస్తే సానుకూల, ప్రతికూల అంశాలు ఉన్నాయి. యువజనాభా గణనీయంగా ఉండ టం, కార్మికవేతన ఖర్చు తక్కువ(2023 సర్వే ప్రకారం చైనా కంటే వేతనాలు 47శాతం తక్కువ.) ఉత్పాదకతతో ముడిపెట్టిన ప్రోత్సాహకాలు ఉన్నాయి. రోడ్ల వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు. ఇవి సానుకూల అంశాలు కాగా సవాళ్లు కూడా ఉన్నాయి. 2013 నుంచి చైనాలో వేతనాలు పెరుగుతున్నందున కంపెనీలు మన దేశాని కి వస్తాయని చెప్పినా వాటి జాడలేదు. నియంత్రణలు ఎక్కువ (అంబానీ, అదానీలకు ఎవరూ పోటీ రాకూడదు, అందుకే అమెజాన్ అధిపతి బెజోఫ్‌కు గతంలో మోడీ కనీసం దర్శన భాగ్యం కూడా కల్పించలేదు) మౌలిక సదుపాయాలు అంటే '' తోలు '' వలిచే రోడ్లు మాత్రమే కాదు. వియత్నాం, థాయ్‌లాండ్ వంటి చిన్నదేశాల నుంచి కూడా మనకు పోటీ ఎక్కువగా ఉంది. కబుర్లు ఎక్కువ ఆచరణ తక్కువ. మొత్తంగా చూసినపుడు సమర్థుడైన నావికుడిగా భావించి మన నావను నరేంద్రమోదీకి అప్పగిస్తే ఇప్పుడది చుక్కాని లేనట్లు ఎటు పోతుందో తెలియకుండా నడి సముద్రంలో ఉంది. చిత్రం ఏమిటంటే దీనికి కూడా నెహ్రూ కారణమని చెప్పగల సమర్థులుంటే నిజమే అని నమ్మే అమాయకులు పుష్కలంగా ఉండటం అసలైన సమస్య !

# పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం




దేశ భద్రతకు ప్రజల కోసం విధి నిర్వహణలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ, సత్యాన్ని, ధర్మాన్ని, న్యాయాన్ని కాపాడే బాధ్యతగా ధైర్యంతో శత్రువులను తిప్పికొట్టడం పోలీసుల త్యాగాలకు నిదర్శనంగా చెప్పవచ్చు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే సరిహద్దుల్లో పోలీసులు మేల్కొని ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణపై కాపలా కాస్తుంటారు. ఎండా, వాన, చలి మరియు రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రజల కోసం జీవిస్తూ, ప్రజల ప్రాణాల భద్రత కోసం పోలీసులు చేస్తున్న త్యాగాలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అందుకే ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న 'పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం' జరుపుకుంటారు. 1959 అక్టోబర్ 21న భారత్, చైనా సరిహద్దు ప్రాంతంలో డిఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్‌కు చెందిన 21 మంది పోలీసుల బృందం సరిహద్దులో విధులు నిర్వహిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలోసి ఆర్‌పిఎఫ్ దళం హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో వారిని దీటుగా ఎదుర్కొని పోరాటం చేశారు. ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. వారి త్యాగాలకు గుర్తుగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు జరుపుకుంటున్నాం. భారత జవాన్లు సుమారు 2500 మైళ్ల పొడవైన సరిహద్దును టిబెట్ ప్రాంతంలో పోలీస్ సిబ్బంది బాధ్యతతో కాపలా కాస్తున్నారు. భారత్ – చైనా సరిహద్దులోని ఆక్సయ్ చిన్ ప్రాంతాన్ని హాట్ స్ప్రింగ్ ప్రాంతం అంటారు. ఈ ప్రాంతం 16 వేల అడుగుల ఎత్తులో, రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్య ఉంటుంది. దీనిని వేడి నీటి బుగ్గ అని కూడా పిలుస్తారు. ఈ ప్రాంతం అమరవీరుల జవానుల త్యాగాలకు ప్రతీకగా నిలిచింది. దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతియేటా ఈ ప్రాంతం వద్ద పోలీస్ అమర వీరులకు నివాళులర్పించడం ఆనవాయితీ. దేశాన్ని కాపాడే వారు సైనిక జవాన్లు అయితే, అంతర్గత శక్తులనుండి ప్రజలను కాపాడి, వారి భద్రత కు భరోసా ఇస్తూ, సామాజిక ఆస్తులు రక్షించేది మన పోలీసులు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోలిస్తే పోలీసుల విధులు భిన్నంగా ఉంటాయి. నిత్యం అప్రమత్తం గా ఉండాలి. పని గంటలలో తేడా ఉంటుంది. మానసిక ఒత్తిడి ఉంటుంది. ఒత్తిడికిలోనై అనారోగ్య సమస్యలు సైతం ఎదుర్కొంటారు. బందోబస్తు డ్యూటీలో పాల్గొనేవారు, డ్యూటీకి వచ్చింది మొదలుకొని ఇంటికి వెళ్లే వరకు విరామం లేకుండా పనిచేయాల్సిందే. కొన్ని సందర్భాల్లో సిబ్బంది కొరత కారణంగా, అత్యవసర పరిస్థితులలో సెలవులు మంజూరు కాకుండా విధి నిర్వహణలో ఉండాల్సిన పరిస్థితి ఉంటుంది. పోలీసులలో సిఆర్‌పిఎఫ్, రిజర్వు, బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, ట్రాఫిక్ వంటి పోలీస్ వర్గాలు తమ విధి నిర్వహణలో తమ ప్రాణాలు ఫణంగా పెట్టి, ప్రజల ఆస్తులను, దేశ సమగ్రతను, శాంతి భద్రతలను కాపాడుతున్నా రు. అందుకే భారత ప్రభుత్వం వారి స్మారకార్థం అమరుల కుటుంబాలకు ఆయా రాష్ట్రాల్లో సంక్షేమ నిధి కేంద్రాలు ఏర్పాటు చేశాయి. 'ఫ్లాగ్ ఫండ్' పేరుతో కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ప్రతి యేటా నిధిని వసూలు చేసి వారి సంక్షేమం నిధిలో జమ చేయడం జరుగుతుంది. ఆ తర్వాత ఈ సంవత్సరం జూన్ 15 తూర్పు లడక్ యొక్క గాల్వాన్ వ్యాలీలో భారత్‌కి చెందిన బీహార్ రెజిమెంట్ 16వ బెటాలియన్‌కు చెందిన కల్నల్ సంతోష్ బాబుతో కూడిన 20 మంది బృందం వీరమరణం చెందడం చరిత్రలో మర్చిపోలేని సంఘటన. తూర్పు లద్దాఖ్ ప్రాంతంలో భారత రహదారి నిర్మాణం పై చైనా దళాలు అభ్యంతరం వ్యక్తం చేయడం, లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్‌ఓసి) వద్ద దొంగ దెబ్బకొట్టి ఉద్రిక్తత దారితీసిన క్రమంలో మన జవాన్లు జరిపిన పోరాటం అజరామం. ఈ సంవత్సరం పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాల సంస్మరణలో భాగంగా ఈ నెల 21 న మొదలైన 'ఫ్లాగ్ డే' వేడుకలు 31వరకు నిర్వహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఈ ఫ్లాగ్ డే వేడుకల్లో భాగంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం, పోలీసుల విధులు, రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రజలు, యువత నుండి రక్తం సేకరించి ఆయా బ్లడ్ బ్యాంక్‌లకు ఇవ్వడం, నేరాల అదుపునకు ఎలా చర్యలు తీసుకోవాలి అనే విషయాల మీద విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. పోలీసులు వినియోగించే ఆయుధాలు, ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ, సైబర్ క్రైమ్, సాంకేతిక పరిజ్ఞానం, పోలీసుల త్యాగాలు మొదలైన అంశాలపై ప్రజలకు విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర పోలీసుల పాత్ర, వారి సేవలు అనే అంశం పై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహిస్తారు. యువత, విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నప్పుడే వారికి నిజమైన నివాళి.

**కామిడి సతీశ్ రెడ్డి**

## లేఖ

# పేద విద్యార్థులపై ప్రభుత్వ నిర్లక్ష్యం

రాష్ట్రంలో 'బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్' (BASS) పేరుతో దళిత, గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించాలన్న గొప్ప సంకల్పం, నేడు ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యం కారణంగా వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25వేల మంది ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు ఈ పథకం కింద 237 ప్రైవేట్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అభ్యసిస్తుంటే, ప్రభుత్వం ఆ పాఠశాలలకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కొండలా పేరుకుపోయాయి. గత రెండు, మూడు సంవత్సరాలుగా పేరుకుపోయిన ఈ బకాయిల మొత్తం సుమారు రూ.200కోట్లకు చేరుకోవడంతో, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. 1 నుంచి 5వ తరగతి విద్యార్థికి సుమారు రూ.28వేలు, రెసిడెన్షియల్ విద్యార్థికి రూ.42వేల వరకు ప్రభుత్వం చెల్లించాలి. కానీ, ఈ నిధులు సకాలం లో విడుదల కాకపోవడంతో, పాఠశాలల నిర్వహణ పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయింది. టీచర్ల జీతాలు, హాస్టల్ నిర్వహణ, విద్యార్థులకు భోజన సదుపాయాలు, రవాణా ఖర్చుల కోసం ప్రైవేట్ ఫైనాన్షియర్ల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి వస్తోందని యాజమాన్యాలు ఆవేదన చెందుతున్నాయి. ఈ అప్పుల ఒత్తిడి తట్టుకోలేక, పలు పాఠశాలలు అత్యంత అమానవీయంగా వ్యవహరించి, విద్యార్థులను తరగతులకు రానివ్వకుండా గేట్లు మూసివేసిన దృశ్యాలు రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించాయి. దీంతో, తమ పిల్లలకు మెరుగైన చదువులు ఆశించిన పేద తల్లిదండ్రులు, వారి బిడ్డలు పాఠశాలల బయటే నిలబడి కన్నీరు పెట్టుకోవాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది. విద్యార్థి సంఘాలు, ప్రతిపక్షాల నుండి తీవ్ర నిరసన వ్యక్తమైన తర్వాతే, ఈ అంశంపై ప్రభుత్వం మొక్కుబడిగా స్పందించింది. విద్యార్థులు వీధిన పడిన ఘటనలపై ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి రావడంతో, ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లకు హడావుడిగా ఆదేశాలు జారీ అయ్యాయి.

కలెక్టర్లు రంగంలోకి దిగి, విద్యార్థులను తరగతులకు అనుమతించాలని, బకాయిలు త్వరలోనే విడుదల అవుతాయని హామీ ఇవ్వాలని యాజమాన్యాలకు సూచించి, తాత్కాలికంగా సమస్యను సద్దుమణిగేలా చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, పేరుకుపోయిన బకాయిలను విడుదల చేసి, పేదల చదువులను నిలబెట్టాల్సిన నైతిక బాధ్యత పాలకులపై ఉంది.

**వెంకగారి భూమయ్య**

# కాదేదీ సుంకాలకనర్హం



ఎస్.బాబు
టిజిఎస్‌ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు

*భరత ఖండంబు చక్కని పాడి యావు*
*హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ*
*తెల్లవారను గడుసరు గొల్లవారు*
*పితుకుతున్నారు మూతులు బిగియగట్టి*

ఇది చిలకమర్తి లక్ష్మీ నరసింహం వారి పద్యం. ఈ పద్యం నాలుగు పాదాలలో తెల్లవారి దోపిడీ గురించి కవి చాలా చక్కగా వివరించారు. బెంగాల్ విభజన సందర్భంగా హిందూ ముస్లింలను తెల్ల దొరలు వేరు చేస్తున్న సందర్భంలో ఆశువుగా చెప్పిన పద్యమిది. మొఘల్ చక్రవర్తులైనా, పర్షియన్‌లైనా, ఫ్రెంచ్, డచ్, పోర్చుగీస్, ఈస్ట్ ఇండియా కంపెనీ వారు అయినా భారతదేశ సంపదను వివిధ రూపాల్లో దోచుకున్నవారే. నాడు బ్రిటిష్ తెల్లదొరలు ఇండియాను దోచుకుంటే, నేడు అమెరికా తెల్లదొరలు సుంకాల పేరుతో దోపిడీ చేస్తున్నారు. దేశ అవసరాల ను బట్టి దోచుకునేదే సుంకం. ఈ సుంకం, దోపిడీ కవలపిల్లలు. తమ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా నడుచుకునే దేశాలను తుదముట్టించాలనే దుర్మార్గపు ఆలోచన అమెరికా పెద్దన్నది. ఈ మధ్య కాలంలో అమెరికా అధ్యక్షుడు, చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు ఎక్కువగా చూస్తున్నట్టున్నాడు. ఆయన లాగే ఈయన కూడా పండితుడని అనుకుంటున్నాడు కాబోలు. చాగంటి వారు సహజ పండితులు. ట్రంప్‌కు పాండిత్యం ఎక్కువైతే బుద్ధికి పడిశం పడుతుంది. అదే ఈ సుంకాల తెగులు పొట్లపాదుకు బొంతపురుగులా పట్టింది. ఆదాయం లేని ఆలయాలు ఎలా మూసివేయబడతాయో ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైపోతున్న వారి దేశాన్ని బాగు చేయటానికి ఈ సుంకాల వేటతో బయలుదేరాడు ట్రంప్ మహాశయుడు.

పాలకులు ప్రజల నుండి సుంకాలు వసూలు చేయడం సర్వసాధారణం. కొన్ని దేశాలు ఇతర దేశాల ఎగుమతి, దిగుమతులపై విధించే సుంకాలు ఆయా దేశాలను, వారి ప్రజలను ఇబ్బంది పెట్టకూడదు. అధిక సుంకాలను విధించే అమెరికా వంటి దేశాలు వారి రెవెన్యూ జెనరేట్ చేయటం కోసం సుంకాల జూదం ఆడుతున్నారు. కాని ఈ ఆట పులి మీద స్వారీ చేయటమే. సుంకాల పులి స్వారీ చేస్తున్నవారిని ఎప్పుడైనా మింగే అవకాశం ఉంది. ప్రపంచ దేశాలలో చక్రవర్తులు, రాజులు, పాలకులు పాలితులపై విచిత్రమైన సుంకాలు రుద్దారు. 17వ శతాబ్దం లో రష్యాను ఏలిన జార్ చక్రవర్తులు ఆ దేశ పౌరుల గడ్డాలపై 100 రూబుల్ సుంకాలు విధించారు. రోమన్ సామ్రాజ్యాన్ని పరిపాలించిన నీరో చక్రవర్తి ఫిడేలు రాగాలు వాయించుకుంటూ మూత్రసేకరణపై పన్ను విధించారు.

ప్రపంచంలో అత్యధిక జనాభా ఇండియాలో ఉండటం వల్ల నదులలోని ఎక్కువ టిఎంసిల నీటిని ఇండియా వారు వాడుతున్నందున దానిపై నీటి టారిఫ్ ను పెంచుతానని ట్రంప్ అన్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. దక్షిణాఫ్రికా దేశం వారు బ్రహ్మచర్యంపై పన్ను విధించారు. ఆ రోజుల్లో వాజ్‌పేయ్, సల్మాన్ ఖాన్, రాహుల్ గాంధీ లేరు కాబట్టి బతికిపోయారు. పొరపాటున చాగంటివారి మహాభారత ప్రవచనం ట్రంప్ కనుక వింటే మహాభారతంలోని భీష్మ పితామహునికి, రామాయణంలోని ఆంజనేయస్వామికి బ్రహ్మచర్య సుంకం త్రేతాయుగం నుండి నేటివరకు చక్రవడ్డీతో చెల్లించాలంటారు. ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లండ్ దేశాల వారు పిరికితనంపై సుంకం చెల్లించాలంటూ హుకుం జారీ చేసారు. ఆ సమయంలో మన ఖడ్గతిక్కన గనుక దొరికి వుంటే ఈ సుంకం దెబ్బకి చిత్తైపోయేవాడు. అమెరికాలోని మిస్సోరీ రాష్ట్రంలో పిల్లలు లేని జంటల కు సంవత్సరానికి ఒక డాలర్ చొప్పున సుంకం చెల్లింపు ఇప్పటికీ అమలులో ఉంది. ఈ విషయం ట్రంప్ కు తెలిస్తే పిల్లలు లేని భారతీయుల జంటలను ఫెర్టిలిటీ సెంటర్లలో పట్టుకుని హెచ్1 బి వీసాదార్లకు కోటి రూపాయలు చెల్లించాలని అన్నట్లుగా వీరికి కూడా ట్రంప్ టారిఫ్ అమలులోకి తెచ్చేవారు. నదీనదాలు, నవగ్రహాలు, పంచభూతాలన్నింటికీ తానే అధిపతి అయినట్లు, గ్రీన్‌లాండ్ మెక్సికో దేశాలను ఆక్రమణ్ కరో అంటాడు. కెనడా దేశాన్ని అమెరికా లో కలుపుకుంటా అంటాడు. అదేమన్నా మెక్ డొనాల్డ్ విస్కీనా? సోడా కలుపుకుని తాగటానికి. చిన్నపిల్లలు చాక్లెట్ కావాలని అని అడిగినంత సులువుగా డొనాల్డ్ ట్రంప్ కూడా అఫ్ఘనిస్థాన్ లోని బగ్రామ్ వైమానిక స్థావరం తనకు కావాలంటాడు.

బంగాళాఖాతంలోని సెయింట్ మార్టిన్ ద్వీపంలోకి అమెరికా సైన్యాన్ని అనుమతించాలని బంగ్లాదేశ్‌పై ఒత్తిడి తెస్తాడు. భారత దేశాన్ని అష్టదిగ్బంధనం చేయాలని చీకటి బోన్లో సింహంలా చూస్తున్నాడు. అందుకే అమెరికాలో ఉంటున్న సుమారు లక్షమంది భారతీయ విద్యార్థుల ఎఫ్1 వీసాల కాలం చెల్లిందని, వారి దేశం నుండి వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నాడు. భారతదేశాన్ని వ్యతిరేకించే పాకిస్తాన్ తుర్కియేతో ట్రంప్ జతకట్టి మనపై సర్జికల్ స్ట్రైక్ చేసినా చేయవచ్చు. భారతీయులు విష్ణుసహస్రనామం, లలితాసహస్రనామం వల్లించినంత అనర్గళంగా ట్రంప్ మహాశయుడు వారి టారిఫ్‌లను 50 శాతం, 100శాతం సుంకాలను ప్రపంచదేశాలపై విధించటం చూస్తుంటే మహమ్మద్ బిన్ తుగ్లక్ గుర్తురాక మానడు.


భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎర్రకోటపై ప్రధాన మంత్రి మోదీ జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రధానమంత్రిగా తన రికార్డు కోసం 103 నిమిషాలు సుదీర్ఘమైన ప్రసంగం చేసి అక్కడికొచ్చిన జనాల్ని బాది మరీ చరిత్ర సృష్టించినందుకు ఆయన స్పీచ్ పై 50 శాతం సుంకం చెల్లించాలని అన్నా ఆశ్చర్యపోవాల్సిన పని లేదు. ట్రంప్ ముద్దుబిడ్డ అయిన Big Beautiful Bill (BBB) ద్వారా ఆ దేశ కార్పొరేట్ కుబేరుల కు 4.5 ట్రిలియన్ డాలర్ల పన్నులు తగ్గించి, ఆ నష్టాన్ని పూడ్చుకోవడం కోసం భారత్‌పై 50 శాతం సుంకాల పెంపు జరిగి ఉండవచ్చు.

న్యూయార్క్‌లోని స్టాట్యూ ఆఫ్ లిబర్టీ ఎత్తు 303 అడుగుల కంటే ఎక్కు వ ఎత్తులో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం 600 అడుగుల ఎత్తులో. 3వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఆ విగ్రహాన్ని నిర్మించటంతో ట్రంప్ హర్టయి ఉంటాడు. అది ఆయనకు నచ్చలేదేమో. అంతేకాకుండా ప్రపంచ పెద్దన్న పాత్ర పోషిస్తున్న ట్రంప్ 2 సార్లు ఎన్నికల్లో గెలిస్తే మోదీ 3 సార్లు ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి రావడం వలన కూడా ఆయన ఇగో దెబ్బతిని సుంకాల పెంపుకు కారణమై ఉండవచ్చు.

ట్రంప్ తన అధ్యక్ష పదవీకాలంలో 30,573 అబద్ధాలు ఆడారని, రోజుకు 21 అబద్ధాలు ఆడగల దిట్ట అని వాషింగ్టన్ పోస్ట్ పత్రిక గణాంకాలు రికార్డు చేసింది. దీన్ని మనం నమ్మాల్సిందే. ఎందుకంటే 9 నెలల్లో 7 యుద్ధాలు ఆపానని, పెహల్గాం దాడి జరిగిన తర్వాత ఆపరేషన్ సింధూర్ ఆగిపోవటానికి కారణం తానే అని అబద్ధాలు చెప్పుకున్నాడు. దానికి మోదీ ఒప్పుకోకపోవడంతో అది మనసులో పెట్టుకుని ఉన్న సుంకాలను డబుల్ చేశాడు. అనంత జ్ఞానానికి ద్వారం తెరవటం ఎంత ముఖ్యమో, అనంత అబద్ధాలకు హద్దులు విధించటం కూడా అంతే ముఖ్యం అంటారు ద్రావిడ యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుపతి రావు. డొనాల్డ్ ట్రంప్ లో ఎప్పుడూ 4 సింహాలు కనిపిస్తాయి. ఆయన మోసపూరిత దౌత్యం చేస్తున్నప్పుడు అందమైన క్లియోపాత్రా సివంగి రూపంలో కనిపిస్తుంది.

అధికారం నిలుపుకోవటానికి ఆయన ఆడే అబద్ధాలలో నీరో చక్రవర్తి సాక్షాత్కరిస్తాడు. దౌత్యంలో వ్యూహాత్మక మోసం చేస్తున్న సందర్భంలో ఇంగ్లండ్ రాణి ఎలిజబెత్ 1 కనిపిస్తారు. ఇక కనిపించని నాలుగో సింహం స్వయంగా ఆయన రూపమే. అమెరికా దేశానిది సామ్రాజ్యవాదం. వారు తమ దేశంలో ఉన్న సరుకు అమ్ముకునే బిజినెస్ మ్యాన్‌లు. ఈ సామ్రాజ్యవాదమనే దేశ బనియన్ ట్రీ క్రింద అభివృద్ధి చెందుతున్న దేశాల్లాంటి వృక్షాలు పెరగవు. అందుకే వారి స్నేహహస్తాన్ని వీడి బయటపడితేనే భారత్‌కు మంచి భవిష్యత్తు ఉంటుంది. ట్రంప్ వల్ల కంపు వస్తుందే తప్ప విజయం రాదనే విషయాన్ని తెలుసుకుంటే మంచిది.

## మంచుమయమైన మోర్తాడ్



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో మంగళవారం ఉదయం జాతీయ రహదారిపై ఉదయం పూట మంచు ఎక్కువగా కురవడంతో జాతీయ రహదారిపై ఆర్మూర్ వైపు నుంచి వచ్చే వాహనాలకు, అలాగే మెట్పల్లి వైపు నుంచి వచ్చే వాహనాలకు అటంకం ఏర్పడింది. వాహనదారులు ఒక్కొక్కరు రహదారి పక్కనే నిలబడి పోయారు. కొందరు పెద్ద పెద్ద వాహనదారులు లైట్లు వేసుకొని వచ్చారు. ఆర్టీసీ బస్సులు సైతం లైట్ల వెలుతురుతో బస్టాండ్‌కు వచ్చాయి. బస్సు డ్రైవర్ ను మెల్లగా రావడానికి కారణం ఏంటని పలకరించగా లక్కోరు గ్రామం నుంచి జాతీయ రోడ్డుపై మంచు ఎక్కువగా కురుస్తుందని చెప్పారు. మోటార్ సైకిల్ వాహనాలపై వచ్చే వారు మాత్రం నెమ్మది నెమ్మదిగా రావడం కనిపించింది. మోర్తాడ్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మాత్రం జాతీయ రహదారి మంచుతో కప్పబడి ఉంది. దీంతో ప్రజలకు ప్రయాణీకులకు ఎంతో ఇబ్బంది కలుగుతుందని పలువురు ప్రయాణికులు తెలిపారు.

## 25లోగా సిటిజన్ సర్వేలో పాల్గొనాలి

### కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం / నస్పూర్ :** తెలంగాణ రైసింగ్ విజన్ 2047లో భాగంగా చేపట్టిన సిటిజన్ సర్వే కార్యక్రమంలో ఈ నెల 25లోగా తమ అభిప్రాయాలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మీ స్వరం మీ దార్శనికత మా భవిష్యత్తు నినాదంతో రాష్ట్ర పౌరులు రాష్ట్ర పురోగతిని ఊహించుకునే అంశాన్ని ప్రభుత్వంతో పంచుకోవాలనే ఉద్దేశంతో ఈ సర్వే చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. 2047 నాటికి భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్రం జరుపుకునే నాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధికి రూపొందించే దీర్ఘకాలిక రోడ్డు మ్యాప్ అంశాలతో డాక్యుమెంటరీ తయారీలో భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి ఈ సర్వేలో సలహాలు సూచనలు అందించాలని కోరారు. ఈ నెల 25లోగా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన సూచించారు.

## ప్రాణహితలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం / కోటపల్లి/ చెన్నూర్ :** ప్రాణహిత నదిలో గల్లంతైన కాంగ్రెస్ యువ నాయకుడు దాగామ శ్రీశైలం (25) మృతదేహం లభ్యమైంది. మంచిర్యాల జిల్లా, కోటపల్లి మండలం, రొయ్యలపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం, దీపావళి సందర్భంగా మంగళవారం ఆలుగామ సమీపంలోని ప్రాణహిత నదిలో స్నానం చేస్తూ దురదృష్టవశాత్తు గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న రాష్ట్ర మంత్రి వివేక్ తక్షణమే సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కోటపల్లి ఎస్ఐ రాజేందర్ గాలింపు చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. సహాయక చర్యల్లో భాగంగా మహారాష్ట్ర అధికారులతో మాట్లాడి ఒక బోటును రప్పించడంతో పాటు గజ ఈతగాళ్లను రంగంలోకి దించారు. గల్లంతైన యువకుడి మృతదేహం అర్జునగుట్ట వద్ద లభ్యమైనట్లు వెల్లడించారు.

## కోడిపందాల్లో ముగ్గురిపై కేసు



**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** మండలంలో కోడి పందాలు నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పెంచికలపేట్ ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మొర్లిగూడ, కమ్మర్ గాం గ్రామాలలో సోమవారం సాయంత్రం విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ అనిల్‌కుమార్ నేతృత్వంలో పోలీసులు కోడి పందాల స్థావరాలపై దాడి చేశారు. ఈ దాడులలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పందాలకు ఉపయోగించిన మూడు కోళ్ళను స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలం నుంచి రూ.9,400 నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు, అదుపులోకి తీసుకున్న ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఈ దాడి కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులకు దిశానిర్దేశం



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని మంగళవారం రోజు మల్టీ జోన్1 ఐజీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జి.జానకి షర్మిల మల్టీ జోన్ 1 ఐజికి పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం ఎస్పీ,పోలీసు అధికారులతో కలిసి జిల్లాలోని శాంతిభద్రతల పరిస్థితులు,నేర నియంత్రణ చర్యలు,పోలీస్ సిబ్బంది.పనితీరుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఐజీ జిల్లా పోలీస్ అధికారులతో సమావేశమై,అడిషనల్ ఎస్పీలకు,ఏఎస్పీ,ఇన్స్పెక్టర్లకు వివిధ అంశాలపై దిశానిర్దేశాలు జారీ చేశారు.జిల్లాలో శాంతిభద్రతలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని,ప్రజల భద్రత కోసం పోలీసులు అహర్నిశలు కృషి చేస్తుండడం అభినందనీయని పేర్కొన్నారు.

## 2047 సిటిజన్ సర్వేలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి : కలెక్టర్

**ప్రజాపక్షం/నిర్మల్ :** తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలలో తెలిపారు.తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు.ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో కేవలం వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారని పేర్కొన్నారు.భారతదేశానికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు,సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్2047 "సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర నిర్మాణంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు.

## కానిస్టేబుల్ ప్రమోద్ ప్రాణత్యాగం వెలకట్టలేనిది

### రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** పోలీసు సేవలు మరువలేనివని కానిస్టేబుల్ ప్రమోద్ ప్రాణత్యాగం వెల కట్టలేనిదని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. దొంగ రియాజ్‌ను పట్టుకునేందుకు సహకరించిన ఆసిఫ్‌కు హోంగార్డ్ ఉద్యోగం ఇవ్వాలన్నారు. పోలీసు అమరవీరుల ప్రతి కుటుంబానికి రూరల్ నియోజకవర్గంలో 200 గజాల స్థలం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఇప్పించారు. నగరంలోని సీపీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ గత మూడు రోజుల కిందట సిసిఎఫ్ కానిస్టేబుల్ ప్రమోద్‌కుమార్ ప్రాణాలకు తెగించి రియాజ్ అనే దొంగను పట్టుకోవటంతో రియాజ్ కానిస్టేబుల్ ప్రమోద్‌కుమార్‌పై దాడి చేసి చంపటం జరిగిందని ప్రమోద్ కుమార్ ప్రాణాలు తెగించి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అప్రమత్తమైన 48 గంటల్లో దొంగ రియాజ్‌ను పట్టుకోవటం జరిగిందన్నారు. దొంగను పట్టుకోవడానికి సహకరించి ఆసిఫ్‌కు తీవ్ర గాయాలు అవ్వటంతో ఆస్పత్రికి తరలించామని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. పోలీసు శాఖలో హోంగార్డుగా ఆసిఫ్‌కు ఉద్యోగం ఇవ్వాలని డీజీపీ శివధర్‌రెడ్డికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కోరారు. ఈ విషయంపై శివధర్‌రెడ్డి సానుకూలంగా స్పందించి హోంగార్డ్ ఉద్యోగం ఇస్తామని హామీనిచ్చారు.

# ధాన్యం సేకరణలో జాప్యం ఉండదు

### నిజామాబాద్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ వేగవంతంగా జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు గాను సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. బోధన్ మండలం పెగడాపల్లి, సాలూరా మండలం సాలంపాడ్ క్యాంప్‌లలో ఏర్పాటు చేసిన ఆన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు మిల్లులకు తరలించిన ధాన్యంపై నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకవచ్చిన రైతులను పలకరించి కొనుగోలు కేంద్రాల్లో ఏమైనాఇబ్బందులున్నాయా? అని ఆరా తీశారు. కౌలు రైతులకు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లలో ఒకింత జాప్యం జరుగుతోందని రైతులు కలెక్టర్ దృష్టికి తేగా కేంద్రం నిర్వాహకులకు కలెక్టర్ స్పష్టమైన సూచనలు చేశారు. డేటాలో కౌలు రైతుల పేర్లు లేని పక్షంలో వారి పంట సాగు చేశారా లేదా అన్నది వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ధృవీకరణ పత్రం అందించాలని రైతుల వివరాలలో ఏమైనా పొరపాట్లుంటే వాటిని కూడా సరి చేయాలని ఆదేశించారు. వరుస క్రమంలో రైతుల వివరాలు నమోదు చేసుకుని ఎఫ్ఎక్యూ ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని వెంటవెంటనే తూకం వేయించాలన్నారు. మిల్లుల వద్ద ధాన్యం వేగంగా దిగుమతి చేసుకుని సత్వరమే ట్రక్‌షీట్లు అందించేలా చూడాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. కాగా రైతుల అవసరాలకనుగుణంగా ఎన్ని కొనుగోలుకేంద్రాలనైనా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో, డీఆర్‌డీఓ సాయగౌడ్, జిల్లా వ్యవసాయాధికారి గోవింద్, తహసీల్దార్ విఠల్, ఎఓ సంతోష్ ఉన్నారు.

## ఒక గేటు ద్వారా నిజాంసాగర్ నీటి విడుదల



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ ప్రాజెక్టు ఒక గేటు ద్వారా 4,048 క్యూసెక్కుల నీటిని మంజీరాలోకి వదిలిపెడుతున్నట్లు ప్రాజెక్టు ఏఈ మంగళవారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. నిజాంసాగర్‌లోకి ఎగువ ప్రాంతం నుండి 4,048 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వస్తుండడంతో అదే మోతాదులో 4,048 క్యూసెక్కుల నీరు మంజీరాలోకి వదిలిపెడుతున్నామన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 1405.00 అడుగులు, 17,802 టీఎంసీలు కాగా అదే మోతాదులో నీటిని నిలకడగా ఉంచుతూ ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరదనీటిని మంజీరాలోకి వదులుతున్నామని పేర్కొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎస్‌పి జానకిషర్మిల



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అన్నారు.పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద జిల్లా ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి,అమరవీరులకు ఘన నివాళిని అర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో,రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు. అమరవీరుల స్థూపాలనికి పోలీసులు నివాళులర్పించారు.ఈ సంవత్సరం అమరులైన వారి పేర్లను అదనపు ఎస్పీ ఉపేందర్‌రెడ్డి చదివారు. అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్,నిర్మల్ ఏఎస్పీరాజేష్‌మీన,ఇన్స్పెక్టర్లు,ఆర్ఐలు,ఎస్ఐలు,ఆర్.ఎస్ఐలున్నారు.

## త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత : ఎఎస్‌పి చిత్తరంజన్



**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎఆర్ హెడ్ క్వార్టర్స్‌లో మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చిత్తరంజన్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు మరువలేనివని, వారిని స్మరించుకోవడమనందరిగౌరవ కర్తవ్యమ ని పేర్కొన్నారు. మొదట పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. కాగజ్ నగర్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వాహీదుద్దీన్ వీరమరణం పొందిన పోలీసుల పేర్లను చదివారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు అర్పించి, రెండు నిమిషాల మౌనం పాటించారు. ఆర్.ఐ అడ్మిన్ పెద్దన్న, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఆసిఫాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, ఇతర సిఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

## పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి

### కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం/నస్పూర్:** విధి నిర్వహణలో పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అమర వీరుల దినోత్సవ నిర్వహించారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరంకలెక్టర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణ త్యాగాలకు వెనుకాడకుండాసేవలందించే పోలీసులు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. అదనపు డిసిపి (అడ్మిన్) శ్రీనివాస్, మంచిర్యాల ఎసిపి ప్రకాష్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఒ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిసిఒ, స్పెషల్ పార్టీ, ఎఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు నివాళి

### ఐజి చంద్రశేఖర్‌రెడ్డి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహరహం శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెల కట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని మల్టీజోన్ ఐజి ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, సీపీ సాయిచైతన్య అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ అమరులైన పోలీసులను స్మరించుకోవడం వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతిఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో సీపీ ఆధ్వర్యంలో కార్యక్రమంలో మల్టీజోన్ ఐజి కలెక్టర్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సీపీ సాయిచైతన్యలతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఐజి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విరామం లేకుండా అనునిత్యం ప్రతి క్షణం పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో నిమగ్నమై ఉంటారన్నారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు సమర్థవంతంగా అందాలంటే శాంతిభద్రతలు నెలకొన్నప్పుడే సాధ్యపడుతుందన్నారు. సీపీ సాయిచైతన్య మాట్లాడుతూ ఈ యేడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు అమరులయ్యారన్నారు. అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఏసీపీలు, సిఐలు ఎస్సైలు పోలీసుసిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు తదపాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** పోలీసు దైర్య సాహసాలకు ప్రజలు అండగా ఉండాలని కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని ఎస్పీ పరేడ్లో పోలీసు అమరవీరుల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్కు ,జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ అమర వీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. పోలీస్ అమర వీరుల కుటుంబాల సభ్యులనుసన్మానించారు. కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ సంగారెడ్డి పోలీస్ అంటేనే దైర్యానికి చిరునామ అన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఐదుగురు అమరులైనట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో 1959జరిగిన చైనా దళాల దాడిలో ప్రా ణాలు కోల్పోయిన 10మంది వీరుల స్మారకార్థం ఈ రోజును జరుపుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. అదనపు ఎస్పీ రఘునందన్ రావు, శ్రీనివాస్‌రావు, సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్ ,జహీరాబాద్ డిఎస్పీ సైదానాయక్ పటాన్‌చెరు , డిఎస్పీ ప్రభాకర్ నారాయణఖేడ్, డిఎస్పీ వెంకట్‌రెడ్డి, ఎంఆర్ డిఎస్సీ నరేందర్ ,అడ్మినిస్ట్రేటీవ్, అధికారి , ఇ కళ్యాణి ఎస్‌బి ఇన్స్పెక్టర్ కిరణ్, డిసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, జిల్లా ఇన్స్పెక్టర్స్ ఆర్ఐలు రామరావు, పరేడ్ కమాండర్,రాజశేఖర్, రెడ్డి, పరేడ్ కమాండర్, డానియల్, అమరుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేశారు. ఎస్సై ముత్యాల రమ వివరాల ప్రకారం.. ఏఆర్పీ క్యాంప్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు మంగళవారం పోలీసులు సిబ్బందితో దాడి నిర్వహించగా ఏడుగురు పేకాట రాయుళ్లను పట్టుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి 10550 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించేవారిపై, అలాగే దీపావళి పండగ సందర్భంగా పేకాట ఆడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## పాపన్నపేట పోలీసు అమరవీరులను మరువలేము

**ప్రజాపక్షం/పాపన్నపేట:** గత 26 సంవత్సరాల క్రితం పాపన్నపేట పోలీస్ స్టేషన్ పై నక్సలైట్లు దాడి చేసి పోలీసులను పొట్టన పెట్టుకున్నారు. ఈ దాడిలో అమరులైన పోలీసులను పాపన్నపేట గడ్డ మర్చిపోలేముంటుంది. 1999 సెప్టెంబర్ 13న రాత్రికి రాత్రికి స్టేషన్ పై దాడి చేసి అందరితో కలుపుగోలుగా ఉండే పోలీసులు మరణించారు అనే వార్త విన్న పాపన్నపేట ప్రజానీకం సెప్టెంబర్ 14న వినాయక చవితి పర్వదినం జరుపుకోలేరు పూర్తిగా పాపన్నపేట శోకసంద్రంలో మునిగిపోయింది. అప్పటినుండి ప్రతి పోలీస్ అమరవీరుల దినోత్సవం నాడు వారిని స్మరించుకుంటారు.



పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేము

పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని పోలీస్ స్టేషన్లో అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ, 1999 సెప్టెంబర్ 13న పాపన్నపేట పోలీస్ స్టేషన్ ను మావోయిస్టులు పేల్చివేయడం చాలా బాధాకరమన్నారు.ఈ ఘటనలో అమరులైన పోలీసులు హెడ్ కానిస్టేబుల్ రఘునందన్, కానిస్టేబుళ్లు అబేద్ హుస్సేన్, రాంచందర్,ప్రసాద్, నర్సింలు చిత్రపటాలకు నివాళులు అర్పించారు.వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ వివిధ ఘటనల్లో అమరులైన పోలీసులను ఎప్పటికీ మరువబోమన్నారు. పగలు రాత్రి తేడా లేకుండా శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.

# నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి సాధ్యం

### మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/రేగోడ్:** శాస్త్రవేత్తలు పరిశీలించి అందిస్తున్న విత్తనాలతోనే అధిక దిగబడులు పొందచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. మంగళవారం రేగోడ్ రైతు వేదికలలో జాతీయ ఆహార భద్రత నూనె గింజల పథకం కింద మంజూరైన రాయితీ శనగ, సన్‌ఫ్లవర్ విత్తనాలను కలెక్టర్ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట ఉత్పత్తులను బట్టి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు అకాల వర్షాల కారణంగా జిల్లాలో మూడు లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారని రైతుల కోసం గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అల్లాదుర్గం, రేగోడ్, పెద్ద శంకరం పేట మండలాలో పత్తి పంట నష్టపోన రైతులకు పరిహారం రానుందని, పత్తిని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకునేందుకు వ్యవసాయ శాఖ ప్రత్యేక యాప్ కేటాయించిందని అన్నారు. రైతులు పండించిన పత్తిని నేరుగా సిసిఐకి కేంద్రాలకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరకు పంటలను విక్రయించుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవకుమార్ మాట్లాడుతూ మేలైన రకం శనగ సన్ఫ్లవర్ విత్తనాలతో పాటు మందులను రాయితీ పై ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులు నూనె గింజలు పప్పుదినుల పంటలు అ ధికంగా పండించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిదేవకుమార్,ఏడిఏటెక్నికల్ వినయ్, రాంప్రసాద్,ఏవో టెక్నికల్ హర్ష, యాదగిరి, జావిద్, ఏఈఓలు భూలక్ష్మి, మహేష్,కావ్య,తాసిల్దార్,దత్తారెడి, ఫిరోజ్ పిసిసి మెంబర్ మున్నూరు కిషన్ రైతులు పాల్గొన్నారు.



### పశువుల వైద్యశాల తనిఖీ

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రంలోని సోమవారం పశువుల వైద్యశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. వైద్యులు సమయపాలన పాటించాలని అన్నారు. కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ సమయంలో వైద్యులు అందుబాటులో లేరు. సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రైతు సంక్షేమమే సిఎం ధ్యేయం

### 'ఆత్మ'కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని జహీరాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి తెలిపారు. మంగళవారం జహీరాబాద్ సమీపంలోని రంజోల్ వేదికలో రైతులకు యాసంగి విత్తన పంపిణి కార్యక్రమంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో రైతులకు ఉచిత విత్తన పంపిణి కార్యక్రమం లేకుండేదని ఇప్పుడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటు పడుతుందని అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా శనగ, కుసుమ, వేరు శనగ, తదితర విత్తనాలను పంపిణి చేస్తుందని తెలిపారు. ఇంకా ఉద్యాన శాఖ తరపున కూడా అనేక రాయితీ పథకాలు పంపిణి చేసి ధ్రువీకరించబడిన కుసుమ, విత్తనాలను పండించిన తరువాత పంట కాలానికి మిగితా రైతులకు అందజేయాలని కోరారు. అలాగే ఈ విత్తనాన్ని 3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య, వినోద్, కుమార్, విస్తరణ, అధికారి, ప్రదీప్, కుమార్, వీరేందర్, శివప్రియ ,వరలక్ష్మి రైతులు చంద్రశేఖర్, సంజీవ రెడ్డి, రాములు ,మహిపాల్ ,మల్లన్నసయూద్ అహ్మద్, ప్రభాకర్, వెంకట్, నరసింహా రెడ్డి, వీరరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి: కలెక్టర్ పిలుపు

ఈ నెల 25వ తేదీతో ముగియనున్న సర్వే

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేను చేపట్టింది.గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగియనున్నది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఒక ప్రకటనలో తెలిపారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు: కలెక్టర్

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:**విధులు సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులకు సూచించారు.మంగళవారం నారాయణరావుపేట మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేసి అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు.మెడికల్ ఆఫీసర్,హెచ్ఇఒ ఎక్కువ రోజులు ఫీల్ వెళ్తున్నట్లు రిజిస్టర్‌లో రాస్తూ విధులకు రాకుండా గైహాజరవుతు తప్పించుకోవడానికి టూర్ అని చెప్పి వెళ్తున్నారని గ్రహించిన కలెక్టర్ రిజిస్టర్‌లో కంప్లైంట్ రాసి మెడికల్ ఆఫీసర్,హెచ్ఇఒపై కఠిన చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఒ కు ఫోన్ ద్వారా ఆదేశించారు.చేసే వృత్తికి న్యాయం చేయాలని విధులు సక్రమంగా నిర్వహించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు: కలెక్టర్



**ప్రజాపక్షం/కరీంనగర్:**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం మానకొండూర్ మండలంలోని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్, మెడిసిన్ స్టోర్స్, వ్యాక్సిన్లు నిల్వ చేసే గది, లేబర్ రూం, వార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలోని పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవల గురించి పిహెచ్‌సి వైద్యాధికారి సాయి ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల వివరాలు అడిగారు. స్కానింగ్ పూర్తయి ఆరు నెలలు గడిచిన మహిళలకు మరో దఫా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నా రు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రతి నెల ఉచిత మందులు ఉంటాయని విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. ఆవరణలో చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు లేకుండా ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వారి వెంట డిఎంహెచ్‌వో వెంకటరమణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, వైద్యులు సాయి ప్రసాద్, వెంకటేష్, తహసీల్దార్ విజయ్ తదితరులున్నారు.

## పోలీసు అమరవీరులకు ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి నివాళి



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంధర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పోలీసు అమరవీరుల స్థూపం వద్ద ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల సేవలు చాలా విశిష్టమైనవని, వారి ద్వారానే సమాజంలో అన్నివేళల్లో మతసామరస్యాన్ని సంరక్షిస్తూ శాంతిభద్రతలను నెలకొల్పుతూ సమాజ అభివృద్ధికి అన్ని వేళల్లో చేయూతనిస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం అమరులైన పోలీసు కుటుంబాలకు అన్ని రకాలుగా చేయూతనివ్వడం చాలా స్పూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ అమూల్యమైన పోలీసు కుటుంబాలకు అండగా ఉండాలని, వారి కుటుంబ సభ్యుల అభివృద్ధికి చేయూతనివ్వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు విఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు వారి వెంట ఉన్నారు.

## తెలంగాణ రైసింగ్ విజన్ 2047 సర్వేలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**తెలంగాణ రైసింగ్ విజన్ 2047 సర్వే నందు ప్రతి ఒక పౌరుడు పాల్గోన్ని తమ అభిప్రాయాన్ని తెలియజేయాలనీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.దేశానికి స్వాతంత్రం లభించి 100 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి తెలంగాణ రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం తెలంగాణ రైసింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 2047 నాటికి మన తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగా చూడాలనుకుంటున్నారో ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను తెలంగాణ రైసింగ్ 2047 సర్వే నందు తెలియజేయాలని అన్నారు. ఈ సర్వేలో ఇప్పటివరకు తెలంగాణ ప్రాంతం నుంచి మూడు లక్షల మంది పాల్గొని తమ అభిప్రాయాలు తెలిపారని, అక్టోబర్ 25 తో సర్వే గడువు ముగుస్తుందని కలెక్టర్ తెలిపారు.అక్టోబర్ 25 లోపు జిల్లాలోని అన్ని వర్గాలకు చెందిన మేధావులు, సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులు విద్యార్థులు, యువత ప్రతి ఒక్కరు తెలంగాణ రైసింగ్ 2047 రీసెంట్ డాక్యుమెంట్ సంబంధించి తమఅభిప్రాయాలను https://www.t elangana.gov .in/tela nganarising/ లింక్ నందు సర్వేలో పాల్గొని తెలియజేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం:ధర్మపురి సిఐ

**ప్రజాపక్షం/ధర్మపురి :** విధి నిర్వహణలో దేశ ప్రజల రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరమీరుల త్యాగాలు చిరస్మరణీయమని జగిత్యాల జిల్లా ధర్మపురి సిఐ ఎలపాటి రాం నర్సింహారెడ్డి అన్నారు.ధర్మపురి పట్టణంలో మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల శాంతి స్థూపం వద్ద అమరులకు పుష్పాలు జల్లి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సిఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్ లు మాట్లాడుతూ.. ధర్మపురి సర్కిల్ పరిధిలో కానిస్టేబుల్ కోమల్ రెడ్డి తోపాటు మరో నలుగురు పోలీస్ సిబ్బంది నక్సల్స్ చేతిలో హతమైన ఘటనలను,వారి కుటుంబ త్యాగాలను ఎవరూ మర్చిపోరాదని అన్నారు.ఎస్సైలు ఉదయ్ కుమార్,రవీందర్,ఏఎస్సైలు,హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## కులగణన చేసిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ఇవ్వాలి

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**2024లో కులగణన చేసిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ఇప్పటివరకు రాలేదని, వెంటనే ఇప్పించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా శాఖ మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం సమర్పించింది. అదే విధంగా సిటీ కాంపెన్సేటరీ అలవెన్స్(సిసిఏ) వర్తింపజేయాలని ట్రెజరీస్ డిడి నాగరాజుకి వినతి పత్రం సమర్పించారు. కరీంనగర్ కార్పోరేషన్‌లో విలీనమైన గ్రామాలలో (కార్పోరేషన్ డివిజన్లలో) పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు సిటీ కాంపెన్సేటరీ అలవెన్స్ వర్తింపజేయాలన్నారు. ఈ సంధర్భంగా ట్రెజరీ డిడి నాగరాజు మాట్లాడుతూ కేవలం కరీంనగర్ కార్పోరేషన్‌లో విలీనమైన గ్రామాల్లో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు మాత్రమే సిసిఏకు అర్హులని, కాగా ఈ నెలలో ఆధార్ అప్‌డేషన్, హెచ్‌ఆర్‌ఏ పెంపు బిల్లులు ఉన్నందున నవంబర్ 2025 నెల వేతనాల బిల్లులో సిసిఏ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్‌మోహన్, జిల్లా కమిఈ సభ్యులు ఎ.దామోదర్, ఆర్.శంకరయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తూముల తిరుపతి, కె.రాజమౌళి, వి.రాంకిరణ్, భుజన్ చందర్ తదితరులున్నారు.

## హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

* సర్వాంగ సుందరంగా 250 పడకల ప్రభుత్వ ఆసుపత్రి
* పూర్తి స్థాయిలో అన్ని విభాగాల వైద్యుల ఏర్పాటు
* హుస్నాబాద్‌కు నర్సింగ్ కాలేజి

బిసి ,రవాణశాఖ మంత్రి పొన్నం



**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** హు స్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని , విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చేసి హుస్నాబాద్‌ను అభివృద్ధి కి కేరాఫ్ అడ్రస్‌గా తీర్చి దిద్దుతామ ని తెలంగాణ బిసి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు.మంగళ వారం ఆయ న హుస్నాబాద్‌లో నూతనంగా ని ర్మించ తలపెట్టే 250 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడతూ హుస్నాబాద్‌లో ఇప్పటికే ఎల్లమ్మ చెరువు ఆధునీకరణ, కొత్తపెల్లి నుండి హుస్నాబాద్ వరకు ఏర్పాటు చేసే 4 వ రుసల రోడ్డు పనులు , 10 కోట్లతో మహాసముద్రం గండి ఆధునీకరణ, పనులు ప్రారంభమైనట్లు తెలిపా రు. అలాగే గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ ల నిర్మాణానికి ప్రజలు సహకరించాలని కోరారు. హుస్నాబాద్‌లో 8 2 కోట్లతో నిర్మించే నూతన ప్రభు త్వ అసుపత్రిని నాల్గు జిల్లాల మధ్యలో ఉన్నందున ప్రభుత్వ ఆసుపత్రిని సర్వాంగ సుందరంగా నిర్మాణం పూర్తి చేసుకుంటామని అన్నారు. అలాగే హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి 38 మందితో అన్ని విభాగాల వైద్యులను నియమించుకుంటామని తెలిపారు. అలాగేహుస్నాబాద్‌లో నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేసుకుంటామని ఈ ప్రాంత నిరుద్యోగ యువతీయువకులను మంచి భవిశ్యత్తును అందిస్తామని అన్నా రు. పట్టణంలో కొత్త చెరువు, పల్లె చె రువు, ఎల్లమ్మ చెరువును, ఇండోర్ స్టేడియంను పూర్తిగా ఆధునీకరించుకుని అలాగే మహాసముద్రం గండి చెరువును ఆధునీకరించి పర్యాటకు ల సందర్శన క్షేత్రంగా తీర్చిదిద్ది టూరిస్ట్ కేంద్రంగా మారుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభు త్వ వైద్యాధికారి రమేశ్‌రెడ్డి , ఆర్‌డి ఒ రాంమూర్తి, ఎంఆర్ఒ లక్ష్మ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సహకార సంఘం చైర మన్ బొల్లిశెట్టి శివయ్య, మార్కెట్ క మిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందుపాల్గొన్నారు.

## పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాపక్షం/పెద్దపల్లి :** శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులనీ,శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ ముందుకు వెళ్లే యోధులనీ ,విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. సోమవారం రోజురామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్‌డిసిపి అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రామగుండం పోలీస్ కమిషనర్ తో పాటు మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్, ఎన్‌టిపిసిసి ,ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్ప గుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శస్త్ర చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అమరవీరుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలను అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబందించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖనిఎ సి పి ఎం రమేష్, మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఒ శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు ఎస్‌ఐలు ఆర్‌ఐలు ఆర్‌ఎస్‌ఐలు సిపిఓ సిబ్బందిస్పెషల్‌పార్టీ ఎఆర్ సిబ్బంది, పాల్గొన్నా రు.

## పోలీసుల త్యాగాలు మరువలేనివి

కరీంనగర్‌లో ఫ్లాగ్‌డే నిర్వహణ



**ప్రజాపక్షం/కరీంనగర్:**పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీసు కమిషనరేట్ కేంద్రంలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం ఫ్లాగ్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ అధ్యక్షత వహించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పోలీసుల త్యాగం మరువలేనిదని కొనియాడారు. ఈ సంధర్భంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులందరికీ నమస్సుమాంజలి తెలియజేశారు. సిపి గౌష్ ఆలం ఐపిఎస్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా ఉండేదని, ఎంతో మంది ప్రాణ త్యాగం ఫలితంగానే ఈ రోజు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని తెలిపారు. ఈ సంధర్భంగా దేశ రక్షణ కోసం, సమాజంలో శాంతి భద్రతలు కాపాడడంలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులను స్మరించుకుని నివాళులు అర్పించామని తెలిపారు. దేశ్యాప్తంగా 191 మందికి పైగా అన్ని విభాగాల పోలీసులు అమరులయ్యారని, వారి త్యాగాలు ఎప్పటికీ వృ థాకావని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉ ంటుందని హామీ ఇచ్చారు. వారిని స్మరించుకు ంటూ ఈ నెల 31 వరకు పది రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం అమరవీరుల విగ్రహానికి కరీంనగర్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించా యి. దేశ వ్యాప్తంగా అమరులైన పోలీసులను స్మరి ంచుకున్నారు. కరీంనగర్ పోలీసు కమిషనర్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించా రు. కార్యక్రమానికి హాజరైనవారంతా పోలీసు అ మరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషా లు మౌనం పాటించారు. అమరవీరుల కుటుంబ సభ్యులతో సిపి మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారుల కు సూచించారు. కార్యక్రమంలో డిసిపిలు వెంకటరమణ, భీంరావులతో పాటు కమిషనరేట్‌లోని పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులు పరిరక్షించడం ప్రతీఒక్కరి బాధ్యత

నెహ్రూ, ఇందిరాగాంధీల చొరవతోనే ప్రాజెక్టుల నిర్మాణం

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:**ప్రభుత్వ ఆస్తులు అన్యకాంతం కాకుండా వాటిని పరిరక్షించడం మనందరి బాధ్యత అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్ పట్టణంలోని ఎస్సారెస్పీ క్యాంప్ ఆఫీస్ చుట్టూ రూ.28.64 లక్షలతో నిర్మించ తలపెట్టిన ప్రహరి గోడ నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎస్సారెస్పీ ప్రాజెక్టును ప్రధాని నెహ్రూ చొరవతో నిర్మించిన అనంతరం ప్రధాని ఇందిరాగాంధీ 1981లో ప్రారంభించడం జరిగిందన్నారు.అలాగే, ఎస్సారెస్పీ, కాకతీయ మెయిన్ ,ఉపకాల్వల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాలు బీడు భూముల నుండి సాగుకు నోచుకొని సస్యశ్యామలం అయ్యాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. లోయర్ మానేరు డ్యాం నిర్మాణం సైతం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగిందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. రెండు లక్షల రుణమాఫీ, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు, సాగునీటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు చేపదుతూ అనుక్షణం రైతుల వెన్నంటి ఉంటున్నామని చెప్పారు. త్వరలోనే సుల్తానాబాద్ లోని ఎస్సారెస్పీ క్యాంప్ ఆఫీసులకు నూతన భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామని చెప్పారు. సుల్తానాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, దన్నయక దామోదర్ రావు, గాజుల రాజమల్లు, కల్లేపల్లి జానీ, పడాల అజయ్ గౌడ్, పన్నాల రాములు, కుమార్ కిషోర్, దున్నపోతుల రాజయ్య, చింతల రాజు, ఎండీ రఫిక్ ఎండీ మోబిన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, డిఈఈ, ఏఈ,తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం : కలెక్టర్


**ప్రజాపక్షం/జగిత్యాల:**విధి నిర్వహణలో దేశరక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డేను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ ఎస్పి పోలీసు అధికారులు అమరవీరుల కుటుంబసభ్యులతో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం సాయుధ పోలీసులు శోక్ శస్త్ర చేసిమరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబసభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటివరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన పోలీసు అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి అశోక్‌కుమార్ మాట్లాడుతూ..అక్టోబర్ 21 నుండి 31 వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల లో అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు. కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడివారి కుటుంబసపరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది. డిఎస్‌పిలు వెంకటరమణ, వెంకటరమణ, రఘుచందర్, రాములు, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు కిరణ్‌కుమార్, వేణు సైదులు , సిఐలు, ఎస్‌ఐలు పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల్లా వెలుస్తున్న మెడికల్ షాపులు !

జనరిక్ మందులు అమ్ముకుంటూ లక్షలు గడిస్తున్న వ్యాపారులు

అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?

ప్రజల ఆరోగ్యంపై బేరమా..!



**ప్రజాపక్షం/పెద్దపల్లి:**పెద్దపల్లి జిల్లాలో మెడికల్ వ్యాపారం రోజురోజుకీ పుంజుకుంటోంది.ముఖ్యంగా జిల్లా కేంద్రంతో పాటు వివిధ పట్టణాలు, మండలాల పరిధిలో మెడికల్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయనే ఆరోపణలు ఊపందుకుంటున్నాయి. లక్షల్లో పెట్టుబడులు పెట్టి, నెలకు వేలల్లో అద్దెలు చెల్లిస్తూ దుకాణాలు నడిపే మెడికల్ యజమానులు ఎలాంటి లాభాలు ఆర్జిస్తున్నారనే సందేహం ప్రజల్లో నెలకొంది.పెద్దపల్లి జిల్లాలో దాదాపు 650కు పైగా మెడికల్ షాపులు, జిల్లా కేంద్రంలో సుమారు 75 మెడికల్ స్టోర్లు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. వీటిలో చాలామంది వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా, ఒరిజినల్ మందులకు బదులు జనరిక్ మెడిసిన్ విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారని వినియోగదారులు మండిపడుతున్నారు.జనరిక్ మందులు సాధారణంగా తక్కువ ధరకే అందుబాటులో ఉన్నా, వాటిని అధిక ధరలకు విక్రయిస్తూ కొందరు వ్యాపారులు వందకు వంద శాతం లాభాలు ఆర్జిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. కస్టమర్లను ఆకర్షించడానికి 10 నుండి 20 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్నామని చెబుతున్నా, వాస్తవానికి తక్కువ నాణ్యత గల మందులు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రజలకు అనుమానం రాకుండా ప్యాకేజింగ్, డిజైన్, లేబుల్స్ మారుస్తూ ఒరిజినల్ మందుల ముసుగులో జనరిక్ మందులు విక్రయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితులపై అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో వ్యాపారులు మరింత బలపడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో డ్రగ్ కంట్రోల్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మెడికల్ షాపులు ఆడిందే ఆటగా, పాడిందే పాటగా నడుస్తున్నాయి. ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రజల ఆరోగ్యమే ప్రమాదంలో పడుతోందని స్థానిక వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రంలోని కొంత మంది మెడికల్ యజమానులు తమ దుకాణాలను సూపర్ మార్కెట్ తరహాలో ముస్తాబు చేసి, బ్యూటీ ప్రొడక్ట్స్ నుండి బేబీ కేర్ వస్తువుల వరకు విక్రయిస్తూ ఆదాయ మార్గాలను విస్తరిస్తున్నారని తెలుస్తోంది. కానీ ప్రధానంగా మందుల విక్రయంలో నైతికత పాటించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.జిల్లాలోని మెడికల్ షాపులన్నింటినీ క్రమపరచి, వారి లైసెన్స్‌లు, బిల్లింగ్ వ్యవస్థ, మందుల నిల్వ స్థితి తదితర అంశాలపై సమగ్ర తనిఖీలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల ప్రాణాలకన్నా లాభాలు ముఖ్యం కాదు. వైద్య రంగంలో ఇలాంటి నిర్లక్ష్యం అసహ్యకరమైందని వైద్య వర్గాలే వ్యాఖ్యానిస్తున్నాయి.ఇక అధికారులు ఈ అంశంపై స్పందించాల్సిన సమయం ఆసన్నమైందని పౌర సంఘాలు హెచ్చరిస్తున్నాయి. మందుల మార్కెట్లో వ్యాపారులు, డీలర్లు కలిసి ధరలను నిర్ణయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, దీనిపై జిల్లా యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

జిల్లాలోని ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే, మెడికల్ షాపుల వద్ద కొనుగోలు చేసే మందుల బిల్లులను తప్పనిసరిగా తీసుకోవాలని, ప్యాకేజింగ్, తయారీ సంస్థ వివరాలు పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు.ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేసే మెడికల్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ మరింత ఊపందుకుంటోందని "మందుల పేరుతో మోసం – ఆరోగ్యమే బలి!"అంటూ జిల్లా వ్యాప్తంగా వినియోగదారుల ఆగ్ర హం ఉధృతమవుతోంది.జనరిక్ మందులు విక్రయించడం తప్పే,వినియోగదారులు తమ దృష్టికి తీసుక వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం.పెద్దపల్లి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్,ఈ నేపథ్యంలో పెద్దపల్లి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్‌ను సంప్రదించగా,ఒరిజినల్ మందులకు బదులుగా జనరిక్ మందులు విక్రయించడం తప్పే.ఈ విషయంలో వినియోగదారులు తమ దృష్టికి తీసుకురాగానే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. ఎవరికైనా ఇలాంటి అనుమానాలు ఉంటే 8333818142 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# ఆసిఫ్ వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది


డిజిపి శివధర్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కానిస్టేబుల్ ప్రమోద్‌ను చంపిన రియాజ్ నిందితుడిని పట్టుకునే ప్రక్రియలో గాయపడ్డ సయ్యద్ ఆసిఫ్‌ను అబిడ్స్‌లోని గ్రీన్ ఫీల్డ్ మల్లారెడ్డి ఆసుపత్రిలో మంగళవారం రాష్ట్ర డిజిపి బి.శివధర్ రెడ్డి, శాంతిభద్రతలు అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్‌లు పరామర్శించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ..''ఆసిఫ్ ఆరోగ్య పరిస్థితి పరవాలేదు. ఒక ఎముక తప్ప మిగతా ఏమి లేని పరిస్థితులలో హాస్పిటల్‌కి వచ్చాడు. డాక్టర్లు ఆపరేషన్ చేసి మళ్ళీ చెయ్యిని ఒరిజినల్ షేప్‌కు తీసుకొని వచ్చారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. అసిఫ్ ట్రీట్మెంట్‌కు అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వం భరిస్తుంది. అసిఫ్ చాలా గొప్ప సాహసం చేశాడు. క్రిమినల్ చేతిలో కత్తి ఉన్న ధైర్యంగా అతనిని పట్టుకున్నాడు.'' అని అన్నారు. అసిఫ్ వెల్డింగ్ పని చేసుకొని జీవించేవాడని, అసిఫ్ ధైర్యాన్ని పోలీసు శాఖ ప్రశంసించిందని, పోలీస్ డిపార్ట్మెంట్ తరఫు నుంచి మేము చేయవలసిన సాయం చేస్తున్నాం అని పేర్కొన్నారు. రెండు, మూడు రోజుల్లో హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అవుతాడు. కోలుకోవడానికి మాత్రం రెండు, మూడు నెలలు సమయం పట్టే అవకాశం ఉందిని తెలిపారు.

### రియాజ్ ఎన్‌కౌంటర్ కేసు.. సుమోటోగా స్వీకరించినహెచ్‌ఆర్‌సి డిజిపికి నోటీసులు జారీ

కానిస్టేబుల్ ప్రమోద్‌కుమార్ హత్య కేసులో నిందితుడైన రియాజ్ నిజామాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన ఘటనపై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. ఈ మేరకు డిజిపి నోటీసులు జారీ చేసింది.ఎన్‌కౌంటర్‌పై ఆయా దిన పత్రికలలో వచ్చిన కథనాలను ఆధారంగా తీసుకుని ఈ కేసు నమోదు చేసినట్లుగా హెచ్‌ఆర్‌సి ఒక ప్రకటనలో తెలిపింది. పోలీస్ కానిస్టేబుల్ ఎం. ప్రమోద్ కుమార్ హత్య కేసులో ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన రియాజ్ నిందితుడు.. ఇటీవల రియాజ్‌ను అరెస్టు చేసిన పోలీసులు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. రియాజ్, సాయుధ రిజర్వ్ కానిస్టేబుల్ సర్వీస్ ఆయుధాన్ని లాక్కునేందుకు ప్రయత్నించాడని, పారిపోవడానికి ప్రయత్నించాడని, ఆ తర్వాత పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారని, ఫలితంగా అతను మరణించాడని పోలీసులు ఆరోపించారు.ఈ సంఘటనకు దారితీసిన పరిస్థితులు, ఏదైనా మెజిస్టీరియల్ లేదా జ్యుడీషియల్ విచారణ స్థితి, ఎన్‌కౌంటర్ మరణాలపై సుప్రీంకోర్టు, జాతీయ మానవ హక్కుల కమిషన్, మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్నదా, ఎఫ్ఐఆర్, పోస్ట్‌మార్టం నివేదిక కాపీలతో సహా నవంబర్ 24లోపు సమర్పించాలని కమిషన్ తెలంగాణా డిజిపి బి.శివధర్‌రెడ్డిని ఆదేశించింది.

# ఈసారి 30 లక్షల మంది అధికంగా ప్రయాణం



మీడియా సమావేశంలో రైల్వే జిఎం సంజయ్‌కుమార్ శ్రీవాత్సవ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** దసరా, దీపావళి, ఛట్ పండుగల సందర్భంగా గత ఏడాదికంటే ఈ సారి 30 లక్షల మంది రైల్వే ప్రయాణికులు అధికంగా ప్రయాణించారని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ తెలిపారు. సికింద్రాబాద్ రైల్‌నిలయంలో తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికుల రద్దీ పెరగడంతో రైల్వే శాఖ ప్రయాణికుల సౌకర్యార్థ్యం సేవలను పెంచుతూ సుమారుగా 12 వేల ప్రత్యేకమైన రైళ్లను నడిపిందని తెలిపారు. ముఖ్యంగా దక్షిణ మధ్య రైల్వే, ఈ పండుగ సీజన్లోలో విస్తృతమైన ఏర్పాటు చేసిందన్నారు. ప్రత్యేక రైళ్లను నడపడంతో పాటుగా, రద్దీని తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాయని తెలిపాయి. ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలు చేర్చడానికి రైల్వే శాఖ అన్ని రకాల చర్యలు చేపట్టిందన్నారు. సుమారుగా 973 ప్రత్యేకమైన రైళ్లను నడపడంతో పాటుగా, మరిన్ని పాసింగ్ త్రు స్పెషల్ సర్వీస్లను అందించామన్నారు. అలాగే పలు మార్గాలలో నడిచే, సాధారణ రైళ్లకు అదనపు కోచ్లను కూడా ఏర్పాటు చేసింది. ఈ స్పెషల్ సర్వీస్‌లన్ని నవంబర్ నెలాఖరు వరకు కొనసాగుతాయని స్పష్టం చేసింది. సికింద్రాబాద్ స్టేషన్ నుండి ప్రతి రోజు సుమారుగా 1.50లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారన్నారు. మన నగరం నుండి బయలుదేరే ప్రత్యేక రైళ్లు ప్రధానంగా హైదరాబాద్, సికింద్రాబాద్, లింగంపల్లి, కాచిగూడ, చర్లపల్లి ప్రధాన స్టేషన్ల నుండి బయలుదేరుతాయని, అదేవిదంగా జోన్ పరిధిలోని అన్ని ఆరు డివిజన్‌లలో ప్రధాన స్టేషన్‌లలో ప్రత్యేక హోల్డింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేశామన్నారు. 24 గంటలు సర్వలెన్స్ సిద్ధంగా ఉండి, కమాండ్ కంట్రోల్ ను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. పండుగ రోజులలో సాధారణ, మధ్య తరగతి ప్రయాణికులకు అవసరమైన రైళ్లను, దక్షిణ మధ్య రైల్వే అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా,రైళ్ళో బాణాసంచా, కిరోసిన్, పెట్రోల్, గ్యాస్ సిలిండర్ వంటి మండే పదార్థాలను రైళ్లలో తీసుకెళ్లడం నిషేధమని స్పష్టం చేశారు. పండుగ సీజన్లో రైల్వే శాఖ ప్రయాణికుల సౌకర్యం కొరకు ప్రత్యేక 12 వేల రైళ్లను దక్షిణాది నుండి ఉత్తరా భారతానికి ప్రయాణికుల కొరకు ఏర్పాటు చేశామని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పిఆర్‌ఒ ఎ.శ్రీధర్ వివరించారు.




# పారదర్శకత పెంపు లక్ష్యంగా.. ఎన్నికల సంఘం కీలక చర్యలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గత ఐదు నెలల వ్యవధిలో భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా, ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా చేయాలనే లక్ష్యంతో 30కిపైగా సరికొత్త కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ చర్యలు ఓటర్లకు మరింత సౌకర్యం కల్పించడం, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం, ప్రజల్లో ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా చేపట్టారు. ఈ కార్యక్రమాలు ఓటర్ విద్య, సాంకేతికత వినియోగం, దివ్యాంగుల సౌకర్యం, ఎన్నికల ప్రవర్తన నియమావళి వంటి అనేక అంశాలను కలిగి ఉన్నాయి.

**ప్రధాన చర్యలు..**

* మొబైల్ డిపాజిట్ సౌకర్యం ఓటు వేసేందుకు వచ్చే ఓటర్ల మొబైల్‌ల డిపాజిట్ సౌకర్యంకు చర్యలు
* స్పష్టమైన ఓటర్ సమాచారం స్లిప్పులు ఓటర్లకు తేలికగా అర్థమయ్యే విధంగా సమాచారం చేరేలా
* రియల్‌టైమ్ ఓటర్ టర్నౌట్ అప్‌డేట్స్ పారదర్శకతతో కూడిన సమాచారం అందించడానికి.
* పోలింగ్ స్టేషన్ పరిమితి ప్రతి కేంద్రంలో గరిష్టంగా 1,200 ఓటర్లు మాత్రమే, రద్దీ తగ్గించడానికి.
* వన్ స్టాప్ డిజిటల్ ప్లాట్‌ఫారం అన్ని ఎన్నికల సేవలు, ఫిర్యాదుల పరిష్కారం ఒకే వేదికలో.
* ఇవిఎం బ్యాలెట్ పేపర్ మార్గదర్శకాలు సవరణ ఏకరూపత, స్పష్టత కోసం.
* పోలింగ్ స్టేషన్‌లలో వెబ్‌స్ట్రీమింగ్ ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించేందుకు.
* ఉపఎన్నికల ముందు ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ తాజా ఓటర్ వివరాలు అందుబాటులో ఉండేందుకు. ఈ అన్ని కార్యక్రమాలు భారత ఎన్నికల సంఘం స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక, పారదర్శక, సమగ్ర ఎన్నికల నిర్వహణకు అంకితభావంతో ఉన్నదనే విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాయి.






































# స్థానికం
REGIONAL NEWS
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## శాంతియుత సమాజ నిర్మాణమే లక్ష్యం



ప్రజాపక్షం/ భద్రాద్రి కొత్తగూడెం : శాంతియుత సమాజ నిర్మాణమే పోలీసుల లక్ష్యమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) సందర్భంగా పోలీస్ అమరులకు ఎస్‌పి రోహిత్ రాజ్‌తో కలిసి కలెక్టర్ నివాళులర్పించారు. హేమచంద్రాపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమం సందర్భంగా పోలీస్ పరేడ్ కమాండర్ లాల్‌బాబు ఆధ్వర్యంలో సాయుధ పోలీసుల గౌరవ వందనాన్ని కలెక్టర్, ఎస్‌పి స్వీకరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడి చనిపోయిన పోలీస్ అమర వీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలు ఒడ్డిన అమరవీరుల సేవలు అభినందనీయమన్నారు.

## పేద విద్యార్థుల విద్యకు వేమూరి సత్యనారాయణ చేయూత

రూ.70వేలు విలువైన ల్యాప్‌టాప్ అందజేత



ప్రజాపక్షం/వైరా: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు వేమూరి సత్యనారాయణ గత పది సంవత్సరాలుగా ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నారు. వైరా మండలం సిరిపురం కెజి గ్రామం వాస్తవ్యులు, వైరా పట్టణ నివాసి రిటైర్డ్ అధ్యాపకులు వేమూరి సత్యనారాయణ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు, ఎంబిబిఎస్, బిటెక్ చదువుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన పలువురు ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఇతోధికంగా ఆర్థిక సహాయం చేస్తూ ఒకవైపు ప్రభుత్వ విద్యకు చేయూత అందిస్తూ మరోవైపు ఉన్నత విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు. పేద విద్యార్థి కొత్తపల్లి ధనుష్‌కుమార్‌కు రూ.70వేలు విలువ చేసే డెల్ కంపెనీ ల్యాప్‌టాప్ అందజేశారు. జెడ్పిహెచ్‌ఎస్ సిరిపురం(కెజి)లో పదో తరగతి చదువుతున్న 20 మంది పేద విద్యార్థుల విద్యా అవసరాలకు రూ.10వేలు అందజేశారు. వేమూరు సత్యనారాయణను ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేమూరి సత్యనారాయణ, మార్పు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, సోషల్ వర్కర్ షేక్ లతీఫ్, ఉపాధ్యాయులు సూర్యదేవర సురేష్, మూడు వసురామ్, విద్యార్థి కొత్తపల్లి ధనుష్‌కుమార్, కొత్తపల్లి సీత, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నవరం అంగన్‌వాడీకి సన్మానం



ప్రజాపక్షం/కొణిజర్ల : మండల పరిదిలోని అన్నవరం గ్రామం అంగన్‌వాడీ టీచర్‌కు సన్మానం జరిగింది. అన్నవరం గ్రామంలో అంగన్‌వాడీ విధులు నిర్వహిస్తున్న జర్పుల పుష్ప సేవలను ఖమ్మం నగరంలోని సత్యసాయిబాబా సేవా సంస్థల వారు గుర్తించారు. మంగళవారం సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సత్యసాయిబాబా సంస్థల ఆధ్వర్యంలో అంగన్‌వాడీగా విశేష సేవలందించిన పుష్పను సన్మానించి సత్కరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనర్ మాధవీలతరెడ్డి, ఖమ్మం అర్బన్ సిడిపిఓ వీరభద్రమ్మ,డాక్టర్ ఉమాకుమారి, సింధు, శిల్ప పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



ప్రజాపక్షం/బూర్గంపాడు: తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన పూర్తిగా ఆంధ్రాలో ఉన్న కిన్నెరసాని పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుక్కునూరు తహసీల్దార్ రమేష్ బాబు, ఎస్ఐ రాజారెడ్డిలు హెచ్చరించారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ బూర్గంపాడు నుండి పదుల సంఖ్యలో ట్రాక్టర్లు లారీలతో ఆంధ్ర ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని, తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అక్రమార్కులు ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని, 24/7 రెవెన్యూ పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారి సమాచారం తమ దృష్టికి తేవాలని కోరారు.

## వ్యాపారుల సిండికేట్ దోపిడీపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/మణుగూరు: మున్సి పాలిటీ పరిధిలోని కూరగాయ దుకాణాల వ్యాపారులు అధిక ధరల తో ప్రజలను జలగల దోచుకుంటున్నారని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కూరగాయ దుకాణాల వ్యాపారుల దోపిడీని అరికట్టాలని తహశీల్దార్ అద్దంకి నరేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో దుకాణ దారులు ఇష్టారాజ్యాంగ అధిక రేట్లతో సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. పండుగ సందర్భాలలో కూరగాయల మార్కెట్ లో అధిక ధరలతో ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచుతూ, ప్రజలను ఆర్థిక దోపిడీ చేస్తున్నారని, సంబంధిత అధికారులు ఈ దోపిడిని అరికట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు.ప్రతి దుకాణంలో ధరల పట్టికను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వైద్యం వికటించి మూగజీవాలు మృత్యువాత



ప్రజాపక్షం/కారేపల్లి: వైద్యం వికటించి మూగ జీవాలు మృత్యువాతకు గురైనట్లు బాధిత రైతులు మంగళవారం కారేపల్లి పశు వైద్యశాలలో ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గిద్దేవారిగూడెం గ్రామానికి చెం దిన జరుపల లాల్‌సింగ్ తన మేకకాలుకు ముల్లు గుచ్చుకోవడంతో కారేపల్లి ప్రభుత్వ పశు వైద్యశాలకు తీసుకొచ్చాడు. వైద్య సిబ్బంది మేకకు ఇంజక్షన్ చేశారు. మేక నాలుగు కాళ్లు చచ్చుపడిపోవడంతో తిరిగి కారేపల్లిలోని పశు వైద్యశాలకు తీసుకువెళ్లాడు. నాగరాజు తన ఇంట్లో పెంచుతున్న పందెం కోడికి పశు వైద్యశాలలో ఇంజక్షన్ చేపించాడు. కొద్దిసేపటికే కోడి మృతి చెందడంతో పశు వైద్యశాలకు తీసుకెళ్లి ప్రాంగణంలో పెట్టి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని వైద్య సిబ్బందికి చెప్పి వెళ్లిపోయాడు. ఇదిలా ఉండగా ఈనెల 19న సామ్య తండాలో వాంకుడోత్ రాముకు చెంది బర్రె దూడకు పశువైద్య సిబ్బంది నట్టల నివారణ మందులు వేశారు.

# పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వ పాలన

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ప్రజాపక్షం/కూసుమంచి:పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పాలన చేస్తున్నదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ దురిశెట్టితో కలిసి కూసుమంచి మండలంలో మంగళవారం ఆయన పర్యటించి పలు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నేలపట్ల గ్రామంలో ముదిగొండ రోడ్డు నుండి కొత్త చెరువు వరకు రూ 1కోట్ల 75లక్షలతో బీటీ రోడ్డు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. మునిగేపల్లి నుండి వీరేంద్ర స్వామి దేవస్థానం వయా వెంకటాపురం మీదుగా 8కిలో మీటర్ల మట్టి రోడ్డు రూ 3 కోట్లతో మంజూరు చేశామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. నేలపట్ల గ్రామంలో రూ 34లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించామని, మరో 15లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంగన్వాడీ భవనానికి రూ 8లక్షలు, గ్రామానికి మరమ్మతు పనులకు రెండు లక్షల రూపాయలు, ప్రజా ప్రభుత్వంలో గడిచిన 22 నెలల కాలంలో మొత్తంగా రూ 6 కోట్ల 31లక్షల రూపాయలు నేలపట్ల గ్రామ అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందన్నారు. ధర్మతండ గ్రామం లో రూ 3 కోట్ల 75లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. లోక్యతండా నుండి ధర్మ తండా వరకు కోటి 26లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన రోడ్డు ప్రస్తుతం టెండర్ దశలో ఉందని, వర్షాకాలంలోపు ఆ రోడ్డు శంకుస్థాపన చేస్తామని, రాబోయే వర్షాకాలంలోపు ఈ రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. గత 22 నెలల కాలంలో ప్రజల ఆశీర్వాదంతో ధర్మతండా గ్రామానికి రూ 46లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మించుకున్నామని అన్నారు. రూ 20లక్షలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మించామని, మొత్తం ధర్మతండా గ్రామానికి రూ 5కోట్ల 95లక్షల నిధులు అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందన్నారు. పేదల ఆశీర్వాదంతో వచ్చిన ప్రజా ప్రభుత్వం పేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, ఉగాది నుండి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, నూతనంగా రేషన్ కార్డులు లేని కుటుంబాలకు రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో నూతన సభ్యుల పేర్ల నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతును రాజు చేయడంలో భాగంగా మొదటి ఏడాదిలో 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రూపాయల 2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని, ప్రస్తుత సీజన్‌లో కూడా బోనస్ ఇవ్వడానికి క్యాబినెట్ నిర్ణయించిందని, రాబోయే వారం నుండి పది రోజులలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు. ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని, పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, మన నేలపట్ల గ్రామంలో మొదటి విడత క్రింద 18ఇండ్లు మంజూరు చేశామని, పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఇందిర మ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. ఆర్అండ్‌బి ఎ ఎస్ఈ యాకోబ్, పీఆర్ ఎస్ఈ వెంకటరెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# భూ సేకరణ సమస్యలు పరిష్కరించాలి

భూ సేకరణపై కలెక్టర్ సమీక్ష



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : జాతీయ రహదారి 163 జి నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జాతీయ రహదారి 163జి పెండింగ్ భూసేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు.అమరావతి నాగపూర్ జాతీయ రహదారి 163జి క్రింద వైరా, బోనకల్, చింతకాని మండలాల్లో చెల్లింపులకు సంబంధించి ఉన్న పలు సమస్యలకు పరిష్కారం చూపించామని ఇక్కడ భూ బదాలాయింపు జరిగినందున పనులు త్వరగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెంలో 2.32 హెక్టార్ల భూ సేకరణ త్రీడి గెజిట్ ప్ర చురించి నవంబర్ చివరి నాటికి అవార్డ్ పాస్ చేసి భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వి.వెంకటాయపాలెం గ్రామంలో 9.98 హెక్టార్లకు సంబంధించి అవార్డ్ పాస్ చేశామని వీరికి పరిహారం అందించి నవంబర్ 15 నాటికి అట్టి భూమిని జాతీయ రహదారి వారికి బదలాయించాలన్నారు. భూ సేకరణ చట్టం ప్రకారం అర్బిట్రేషన్ పెంచే అవకాశం ఉందని దీనిపై రైతులకు అవగాహన కల్పించి భూ సేకరణ వేగవంతం చేయాలన్నారు. రైతులకు పరిహారం అందించే సమయంలో ఆ ప్రాంతంలో అత్యధికంగా జరిగిన రిజిస్ట్రేషన్ విలువ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చిం తకాని మండలం వందనం గ్రామంలో పెండింగ్ స్ట్రక్చర్ పరిహారం చెల్లింపు వేగవంతం చేయాలని ఆర్అండ్‌బి , అటవీశాఖ, హార్టికల్చర్ విభాగాలు క్షేత్ర స్థాయిలో వెంటనే పర్యటించి చెల్లించాల్సిన పరిహారం సంబంధించిన నివేదికను తయారు చేయాలన్నారు. ఖమ్మం విజయవాడకు సంబంధించి ప్యాకేజి 2 క్రింద ఎర్రుపాలెం మండలంలోని రేమిడిచర్ల, ఎర్రుపాలెం, తక్కెళ్లపాడు గ్రా మాల్లో రీ సర్వే ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని దీనిని ఆర్డీవో పర్యవేక్షించాలని ఆదేశించారు. తీర్థాల, రేగులచలక, కామంచికల్, మల్లెమడుగు, రఘునాథపాలెం గ్రామాలకు సంబంధించి కోర్టు స్టే జూన్ 10న ముగిసిన నేపథ్యంలో పరిహా రం సంబంధిత కోర్టులో డిపాజిట్ చేసి భూ సేకరణ ప్రక్రియ అక్టోబర్ నెలాఖరులో పూర్తి చేయాలన్నారు. బైపాస్ సెక్షన్లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించిన పక్షంలో వన్‌టైం ఇంప్రూవ్‌మెంట్ పనులు చేపట్టాలని ఎన్‌హెచ్ అధికారులకు కలెక్టర్ సూచించారు.నేషనల్ హైవే పిడి దివ్య, తహసీల్దార్లు , కలెక్టరేట్ భూ సేకరణ విభాగం సెక్షన్ అధికారులు, రెవెన్యూ,, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రూ.5లక్షల చెక్కును అందజేసిన మంత్రి పొంగులేటి



ప్రజాపక్షం/కూసుమంచి: మండలంలోని పెరిక సిం గారం గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం దేవల కొండలరావు అనే వ్యక్తి వి ద్యుత్ షాక్‌తో మరణించా రు. ఈ విషయాన్ని స్థానిక మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు సంబంధిత విద్యుత్ అధికారుల మంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఇన్సూరెన్స్ ఐదు లక్షల చెక్కును మంజూరు చేయించారు. విద్యుత్ ఇన్సూరెన్స్ చెక్కును తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కును కూసుమంచి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. విద్యుత్ శాఖ డిఈ నాగేశ్వరరావు, ఏడిఏ కోకియా నాయక్, మండల నాయకులు చాట్ల పరుశురాం,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏడుకొండలు, లక్ష్మీ నారాయణ, ఏర్ల నరేష్, వెంకటస్వామి, వీరబాబు, పాల్గొన్నారు.

## ఎండిపోతున్న పంటలను కాపాడాలి

తెలగవరం మైనర్‌పరిధి రైతులు ధర్నా



ప్రజాపక్షం/తల్లాడ : మండల పరిదిలోని తెలగవరం మైనర్ కింద పంటలు పొట్టదశలో ఉండి ఎండిపోతున్నాయని సాగర్ కాలువ చివరిభూములైన రేజర్ల, అంజనాపురం గ్రామాల రైతులు మంగళవారం తల్లాడ ఎన్ఎస్‌పి కార్యాలయం ఎదుటు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పంటలు ఎండిపోతున్నా ఎన్ఎస్‌పి అధికారులు పట్టించుకోవడంలేదని వేల రూపాయలు పెట్టుబడి పెట్టి కళ్లముందే పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి సాగర్‌కాలువ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ఎస్‌పి డిఇ స్పందించి సిబ్బందిని సమస్య ఉన్న ప్రాంతానికి పంపించి సమస్యను పరిష్కరిస్తానని హామినిచ్చారు. ఈకార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, అనుమాల కృష్ణయ్య, నరేష్, చల్లా నాగేశ్వరరావు, చందు, అంకుల్ నరేష్, కోట సుందర్‌రావు, ఏకుపాటి హనుమంతురావు,కాటయ్య,ముత్తయ్య, అంకుల్ అంకయ్య,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసమే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు


ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇన్‌చార్జి గ్రంధి ప్రవీణ్



ప్రజాపక్షం/వైరా: తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం ప్రత్యేకంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ తెలంగాణలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా కల్వ సుజాతను ఆర్యవైశ్య ఆడబిడ్డను నియమించడం జరిగిందని, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇంచార్జి గ్రంధి ప్రవీణ్ అన్నారు. సోమవారం వైరాలో విలేకరులతో ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఏ సంవత్సరాల ఆర్యవైశ్యుల కలను కాంగ్రెస ప్రభుత్వం ఆర్యవైశ్యులను గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహించే విధంగా కృషి చేసిన కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతను వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. పేద ఆర్యవైశ్యులకు అండగా ఉండి బలపడే విధంగా ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామని, అదేవిధంగా నిరుపేద ఆర్యవైశ్యులకు విద్య వైద్యం అందేవిధంగా కార్పొరేషన్ ద్వారా చూడడం జరుగుతుందన్నారు. ఖమ్మం జిల్లాలో ఆర్యవైశ్యుల అందరి సూచనలు, సలహాలతో కలిసి ముందుకు పోతామని, అలాంటి సూచనలు సలహాలతో కలిసి ముందుకు పోతామని, ఎలాంటి విబేదాలు లేకుండా ఉంటామని ఆయన అన్నారు. అదేవిధంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వ పనితీరును తెలుపుతూ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా ఖమ్మం జిల్లా నిధులు తీసుకొచ్చి నిరుపేద ఆర్యవైశ్యులకు ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాఘవరావు, తాటికొండ రాము, కొణతం రాజారావు, మైలవరపు శ్రీను, గొండేల రవి, రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా గురుకులంలో విద్య

గురుకుల పాఠశాల జాయింట్ సెక్రటరీ శారద



ప్రజాపక్షం/వైరా: తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మౌళిక వసతులపై సమీక్షించేందుకు తెలంగాణ సాంఘిక సంక్షేమ వెల్ఫేర్ గురుకుల పాఠశాల సెక్రటరీ కృష్ణ ఆదిత్య జిల్లా వారీగా స్పెషల్ ఆఫీసర్లు నియమించడం జరిగిందని సాంఘిక సంక్షేమ గురుకుల జాయింట్ సెక్రటరీ శారద అన్నారు. సోమవారం వైరాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆమె తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో, ఉపాధ్యాయులతో విడివిడిగా ఆమె సమావేశమై వసతులను విద్యార్థుల విద్య అభ్యసించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో వసతులు ఏ విధంగా ఉన్నాయి అనే దానిపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆగస్ట్9న నేలకొండపల్లి ఖమ్మం గురుకుల పాఠశాలను తనిఖీ చేస్తామని, సోమవారం వైరా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. పాఠశాలలో కోతుల ప్రాబ్లం విపరీతంగా ఉందని, పాఠశాల భవనాలు పెచ్చులు ఊడి పడుతున్నాయని, డార్మెటరీ సరిగా లేదని, శిధిలావస్థలో వచ్చిందని విషయాలను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అయితే పాఠశాలలో చెట్లు ఎందుకు సరికారని ప్రిన్సిపాల్ సమతను ప్రశ్నించడం జరిగిందని, విద్యార్థుల వినతుల మేరకు కోతుల బెడద నుంచి తట్టుకునేందుకు చెట్లు పై భాగం నరకడం జరిగిందని అన్నారు. పాఠశాలలో సమస్య పరిష్కారానికి మున్సిపాల్ కమీషనర్ సహాయం తీసుకునేందుకు చూస్తామని, అదే విధంగా పాఠశాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుకు స్థానిక శాసనసభ్యులు రాందాస్‌నాయక్, జిల్లా కలెక్టర్‌కు కలిసి వినతి పత్రం అందించడం జరుగుతుందని అ న్నారు. గురుకుల పాఠశాలలో విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లో కూడా పెద్ద ఎత్తున రాణిస్తున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 14 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 9 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు ఉన్నాయని, జిల్లా స్పెషల్ ఆఫీసర్‌గా పాఠశాలల యమొక్క మౌలిక వసతుల సాధన కోసం ఏర్పాటు కోసం పూర్తిస్థాయిలో ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ఇప్పటికే పెద్ద ఎత్తున విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రతి పేద విద్యార్థికి కార్పొరేట్ ధీటుగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యానం అని తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య

ప్రజాపక్షం/ రఘునాథపాలెం : వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం రఘునాథపాలెం మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. రఘునాథపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపిన వివరాల ప్రకారం... వివిపాలెం గ్రామానికి చెందిన వివాహిత మహిళ బోడా సుశీల (28), మరో మహిళతో కలిసి సోమవారం కొణిజర్ల మండలం అమ్మపాలెంలో పొలంలో పత్తి తీసేందుకు వెళ్లింది. వివిపాలెం గ్రామానికి చెందిన వినయ్ (రౌడీ షీటర్) పొలం వద్దకు వెళ్లి సుశీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి వేధింపులకు పాల్పడ్డాడు. సుశీల ఎదిరించడంతో ఆమె దాడి చేశాడు. ఈ క్రమంలో పొలం నుంచి ఇంటికి వచ్చిన సుశీల తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని సిఐ తెలిపారు. మృతురాలికి భర్త, కుమారుడు ఉన్నాడు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఇదిలా ఉండగా వినయ్ సుశీలను పొలం నుంచి బలవంతంగా తీసుకెళ్లి అమ్మపాలెంలో వదిలి వెళ్లాడని సుశీల మరణంపై పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు ఆరోపించారు. పోస్టుమార్టంలో మృతురాలిపై గాయాలు ఉన్న వాటిని పరిగణలోకి తీసుకోకుండా ఉరేసుకుని మృతిచెందిందని కేసును పక్కదారి పట్టిస్తున్నారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న సిఐ ఉస్మాన్ షరీఫ్, ఎస్ఐలు, సిబ్బంది వెళ్లి కుటుంబ సభ్యులకు సర్దిచెప్పి సుశీల మృతిపై పూర్తి విచారణ చేపట్టి న్యాయం చేస్తామని సంబంధిత వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## ప్రమాదకరంగా బిసి కాలనీ వాటర్ ట్యాంక్



ప్రజాపక్షం/వైరా: వైరా మండలం గరికపాడు గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న వాటర్ ట్యాంకు కార్మికుల పాలిట శాపంగా మారిందని చెప్పవచ్చును. గత నాలుగు సంవత్సరాలుగా గరికపాడు బిసి కాలనీలోనే ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ శిధిలావస్థలో పగిలి పెచ్చులు పడుతూ దర్శనమిస్తుంది. వాటర్ ట్యాంక్ శుభ్రం చేయడానికి కార్మికులు లోపలికి వెళితే బయటకు వస్తారో చచ్చిపోతారో తెలియని పరిస్థితి అలాంటి సమయంలో ప్రాణాలను పనంగా పెట్టి వాటర్ ట్యాంక్ క్లీన్ చేయడానికి వెళ్లిన కార్మికులకు లోపల నరకం కనబడుతుంది. కాళ్లకు చేతులకు శుభ్రం చే స్తుంటే ఇనప రాడ్లు, బయటకు వచ్చి తగులుతా ఉన్నాయి. కార్మికులు ప్రమాదానికి కూడా గురైన సందర్భాలు ఉన్నాయి. మరో పక్క లోపల భాగంలో పెచ్చులు ఊడి మీద పడుతూ ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆ ట్యాంకు లోన కూడా ఏ విధంగా ఉందో ఎంత ప్రమాదకరంగా ఉందో ఆలోచించాలి. వాటర్ ట్యాంక్ రిపేర్ చేయమని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు పలుసార్లు నివేదిక అందించిన ఎలాంటి చలనం రాలేదు.గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న ఓ హెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ ప్రక్కన కల్వర్టు ని ర్మించే క్రమంలో ట్యాంకు నుంచి కాలనీకి వెళ్లే పైపులైన్‌ను తొలగించారు. తర్వాత కాల్వ నిర్మాణం పూర్తయిన ఇంతవరకు కూడా నీటి పైపులైన్‌కు కలెక్షన్ ఇవ్వలేదు. దీంతో మిషన్ భగీరథ అధికారులకు ఆర్అండ్‌బి అధికారులకు పైప్‌లైన్ కలెక్షన్ కోసం ఎన్నిసార్లు గ్రామస్థులు విన్నవించుకు న్న ఎలాంటి ప్రయోజనం కలగలేదు. కాంట్రాక్టర్ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎస్సీ కా లనీకి త్రాగు నీటి సరఫరా కటకటగా మా రింది. దీం తో కాలనీ ప్రజలు త్రాగునీటి కోసం అల్లాడుతున్నారు.బిసి కాలనీలో ప్రమాదకరంగా కనిపిస్తున్న వాటర్ ట్యాంకు, ఎస్సీ కాలనీలో ఉన్న వాటర్ ట్యాంకు కలెక్షన్ కట్, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో త్రాగునీటికి అల్లాడుతున్న ఎస్సీ కాలనీ ప్రజలు ఇప్పటికైనా జిల్లా అధికారులు జోక్యం చేసుకొని గరికపాడు గ్రామంలో ఉన్న త్రాగునీటి ట్యాం కును పూర్తి అదేవిధంగా ఎస్సీ కాలనీకి తక్షణమే నీరు ఇచ్చే విధంగా కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి. అధికార యంత్రాంగం వీటిపై దృష్టి సారించి గరికపాడులోని సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



# స్థానికం

REGIONAL NEWS

వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## ప్రమాదకరంగా మారిన కరంటు వైర్లు



**ప్రజా పక్షం/నెక్కొండ:** మండలంలోని ముదిగొండ శివారులో వ్యవసాయ బావవి వద్ద కరంటు వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. కాగా ఈ వైర్లు ట్రాక్టర్కు తాకి స్వల్ప నష్టం కలిగింది. ఈ సంఘటనలో ఒక వ్యక్తి గాయపడగా ట్రాక్టర్ పాక్షికంగా దెబ్బతిన్నట్లు సమాచారం. విద్యుత్ శాఖాధికారులకు రైతులు ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వైర్లను పైకి ఉండేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

## దీపావళి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వెలుగుల పండుగ దీపావళి సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అంగరంగ వైభవంగా వేడుకలను జరుపుకున్నారు. బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయిని రాజేందర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తరువాత ఆనందోత్సాహాల మధ్య బాణసంచా కాల్చి, ప్రజలతో కలిసి పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయానికి పెద్ద సంఖ్యలో హాజరైన కార్యకర్తలు, అభిమానులు, నగర ప్రజలకు ఎమ్మెల్యే దంపతులు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండుగా సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు నిండాలని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పండుగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ శాంతి, ఆనందంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే బాణసంచా కాల్చాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## వంట మనిషి పోస్టులకు దరఖాస్తులు

**ప్రజా పక్షం/నెక్కొండ:** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల మోడల్ స్కూల్ ప్రధాన వంట మనిషి, సహాయ వంట మనిషి పోస్టుల ఖాళీగా ఉన్నాయని పాఠశాల ప్రత్యేకాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు మాత్రమే ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రధాన వంట మనిషి పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణత, సహాయ వంట మనిషి పోస్టుకు ఏడవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని దరఖాస్తులను ఈనెల 25 సాయంత్రం 4 గంటల లోపు సమర్పించాలని కోరారు. అర్హత గల మహిళలు వెంటనే త్వరగా దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో తెలిపారు.

## కెజిబివిలో బోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ మామునూరు శ్రీధర్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూవరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు ఆదేశాల మేరకు వర్ధన్నపేట కెజివిబి పాఠశాల కుక్కుకం హెల్పర్ 03 పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నామని ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత 7వ తరగతి చదివీ ఉండాలన్నారు. మహిళలు 18 నుంచి 45 వయస్సు కలవారై ఉండాలన్నారు. అక్టోబర్ 25వ తేది వరకు దరఖాస్తులను వర్ధన్నపేట కెజివిబి పాఠశాలలో, ఇల్లంద, స్పెషల్ ఆఫీసర్ కరుణశ్రీ అందిచాలని తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9618513384 సంప్రదించాలన్నారు.

## పురుగుల మందుతాగి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన రేణ శ్రీనివాస్ సోమవారం రాత్రి సుమారు 10.45 నిమిషాలకు తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగానని తన ఫోన్ ద్వారా తెలుపగా రాత్రికిరాత్రే సంఘటన స్థలానికి చేరుకొని 108 అం బులెన్స్ ద్వారా ఏరియా హాస్పిటల్ హుజురాబాద్ తీసుకెల్లగా అప్పటికె మృతి చెందాడని వై ద్యులు తెలుపారని కుటంబసభ్యులు తెలుపగా,మంగళవారం మృతుని కుమారుడు రేణ శ్రీకాంత్ వేలేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు కేసునమెదు చేసి దార్యాప్తు చేయడం జరుగుతోందని ఎసైఏ సురేష్ తెలిపారు. కుటుంబ సభ్యులు వివరాల ప్రకారం రేణ శ్రీనివాస్ వ్యవసాయం చేసుకుంటూ జీవనాన్ని గడుతున్నక్రమంలో ఆర్థిక భారం ఎక్కువై జీవితంపై విరక్తిచెంది పురుగుల మందుతాగి మృతిచెందాడని మాతండ్రిగారైన రేణ శ్రీనివాస్ మృతిపై ఎవరిమీద ఎలాంటి అనుమానాలు లేవని మృతుని కుమారుడు శ్రీకాంత్ తెలిపారు.

## భార్య కాపురానికి రాలేదని.. మనస్తాపంతో భర్త ఆత్మహత్య



**ప్రజాపక్షం/గణపురం:** భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపనతో భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన గణపురం మండలంలో చోటు చేసుకున్నది. గణపురం ఎస్సై రేఖ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం. గణపురం మండల పరిధిలోని నగరంపల్లి గ్రామానికి చెందిన మంగ నరేష్ (35) అనే వ్యక్తి భూపాలపల్లి భాస్కర్ గడ్డకు చెందిన భాగ్యలక్ష్మీతో 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి కూతురు, కుమారుడు ఉన్నారు. కాగా మూడు నెలల క్రితం భార్యా భర్తల మధ్య గొడవ జరగడంతో భాగ్యలక్ష్మి తన ఇద్దరు పిల్లలతో కలిసి భూపాలపల్లిలోని తల్లి ఇంటికి వెళ్లిపోయింది. ఈ నెల 19న భార్యను ఇంటికి తిరిగి రమ్మని ఒప్పించేందుకు నరేష్ భూపాలపల్లికి వెళ్లాడు. ఆమె రాననడంతో నరేష్ తిరిగి ఇంటికి వచ్చాడు. అదే రోజు నరేష్ పని ఉందని తల్లిదండ్రులకు చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. బయటకు వెళ్ళిన నరేష్ మూడు రోజుల నుండి సమాచారం లేక పోవడంతో ఆందోళన చెందిన అతని తల్లిదండ్రులు కొడుకు ఆచూకీ కోసం ప్రయత్నం చేశారు. కాగా, మంగళవారం బస్వరాజుపల్లి సమీపంలోని జగ్గమ్మ కుంటలో చేపలు పట్టేందుకు వెళ్లిన మత్స్యకారులు నరేష్ మృతదేహం కనబడడంతో పోలీసులకు, తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై రేఖ అశోక్, సిబ్బందితో కలిసి మృతదేహాన్ని బయటకు తీసి, శవపరీక్ష నిమిత్తం భూపాలపల్లి మార్చురీకి తరలించారు. మృతుడి తండ్రి పోషయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

# అమరుల త్యాగాలు వృథా కావు

జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్



**ప్రజాపక్షం / జనగామ:** పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం జనగామ బస్టాండ్ చౌరస్తా సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఆహర్నిశలు శ్రమిస్తూ అసువులు బాసిన పోలీస్ అమర వీరుల త్యాగాలకు అనేకమని, వారికి సమాజం ఎ ల్లవేలలా రుణపడి ఉంటుందన్నారు. తమ ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తూ అమరులైన పోలీస్ అమరుల్ని స్మరించుకోవడం, వారి త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని కలెక్టర్ అన్నారు. విరామం లేకుండా అనునిత్యం పోలీస్లు శాంతి భద్రతల పరిరక్షణ కాకుండా జిల్లాలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో అలాలే ఆకావ వర్షాలు వచ్చినప్పుడు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ అధికారులు భాగస్వామ్యం అవుతున్నారన్నారు. ప్రతి రోజు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ముందుకు వెల్ల పోలీసులు అధికారులు స్ఫూర్తిదాయకం అన్నారు. పోలీస్ అధికారుల త్యాగాలు వృదా కాకుండా వారి స్ఫూర్తితో మరింత బాధ్యతగా శాంతి భ ద్రతల పరిరక్షణ ధ్యేయంగా విధుల్లో నిమగ్నం కావాలన్నారు. ముందుగా పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళ్లు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి పండరి చేతన్ , స్టేషన్ఘనపూర్, వర్ధన్నపేట, ఎసిపిలు, డివిజన్లోని సిఐలు, ఎస్ఐలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

**పిఎండిడివైకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడం**

వ్యవసాయ ఉత్పత్తులు మెరుగు పరచి స్థిరమైన పద్ధతులను ప్రోత్సహిస్తూ గ్రామీణ జీవనోపాధిని మెరుగు పరచడానికి రూపొందించిన సమగ్ర వ్యవసాయ కార్యక్రమం అయినా ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకానికి ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఆదేశించారు. పిఎండిడిఇవైకె కార్యక్రమం అమలుకై వివిధ శాఖల ద్వారా చేపట్టే కార్యచరణపై సమీక్షించారు. జిల్ల అభివృద్ధి కోసం వివిధ శాఖల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవాలే క్షేత్ర స్థాయిలో పరిశీలిచాఇ కార్యాచరణను త్వరగా రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, గ్రామీణాభివృద్ధి, పరిశ్రమల శాఖ అధికారులు సిపిఓ, డిసిఓ, జిల్లా మార్కెటింగ్ మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

**రైతులకు విత్తనాల పంపిణీ :** ప్రధానమంత్రి దన్ ధాన్య కృషి యోజన కార్యక్రమంలో భాగంగా జాతీయ ఆహార భద్రత పోషన్ మిషన్ వరి, జాతీయ తిఇనదగిన నూనెల మిషన్ వేరుశనగ పథకాల కింద రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వార్ బాష షేక్ తెలిపారు. జిల్లాలోని 12 మండలాల్లో కూడా విత్తనాల పంపిణీ జరగగా ప్రత్యేకంగా పిఎండిడికెవైలో భాగంగా జాతీయ ఆహార భద్రత పోషణ జాతీయ నూనె, తినదగిన నూనె గింజల పథకం కిద విత్తనాలు పంపిణీ చేయడం జరిగుతుందన్నారు.

## 'తెలంగాణ రైజింగ్ -2047' సిటిజన్ సర్వేలో పాల్గొనండి

హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్



**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన 'తెలంగాణ రైజింగ్ 2047' సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని,ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత దేశ స్వాతంత్య్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 20 47 సిటిజన్ సర్వేను చేపట్టిందని ఆ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www .telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ లో సందర్శించి ప్రతి ఒక్కరు తమ సలహాలు ,సూచనలను అందించాల్సిందిగా కోరారు.తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను టిజిఒ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. టిజిఒ అధ్యక్షులు శ్రీనివాస్ కుమార్ గారు, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వరరావు, మేన శ్రీను, సంజీవరెడ్డి, భాను ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కోల రాజేష్ కుమార్, బాలరాజు, రవీందర్ సింగ్, నవీన్, కోశాధికారి రాజేష్ కుమార్, మాధవరెడ్డి, హాజరయ్యారు.

## బిసి రిజర్వేషన్లు పార్లమెంట్ ఆమోదించేదాకా ఐక్యంగా ఉద్యమించాలి

బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం / వరంగల్ :** బిసిలకు స్థానిక సంస్థలలో , విద్యా ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్ లో ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చే వరకు బిసిలంతా ఐక్యంగా ఉద్యమించాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. 18వ తేదీన స్వచ్ఛందంగా సంపూర్ణంగా జరిగిన తెలంగాణ బంద్ చరిత్రలో నిలిచి పోతుందన్నారు. బిసిల బందుకు మద్దతు ప్రకటించి ప్రత్యక్షంగా పాల్గొన్న పార్టీలకు ప్రజా సంఘాలకు ,ఎస్సి, ఎస్టి, అగ్రవర్ణాల పేదలు సైతం బందులో పాల్గొని మనస్ఫూర్తిగా సంఘీభావం ప్రకటించినందుకు వారందరికీ అభినందనలు తెలియజేశారు. బిసి రిజర్వేషన్ల పై శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపించిన బిజెపి ప్రభుత్వం స్పందించకుండా పార్లమెంట్లో ఆమోదించి రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చకుండా బిసిలకు తీరని ద్రోహం తలపెట్టిందన్నారు. శాసన సభలో బిల్లును బలపరిచిన బిజెపి కేంద్రంలో వ్యతిరేకించటం వారి ద్వంద వైఖరికి నిదర్శనమని అలాంటి వారు బందులో పాల్గొనడం విడ్డూరంగా ఉందని హంతకులే సంతాప సభ నిర్వహించినట్టుగా ఉందన్నారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు తమ బిసి వ్యతిరేక వైఖరిని విడనాడ కుంటే బిసి ద్రోహులుగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. ముఖ్యమంత్రి అన్ని రాజకీయ పార్టీల బిసి సంఘాల అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానమంత్రి పై ఒత్తిడి పెంచేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. రిజర్వేషన్లు సాధించేదాకా ఐక్య పోరాటాలు నిర్వహించేందుకు బిసి హక్కుల సాధన సమితి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తుందన్నారు.

# పోలీస్ అమరవీరులకు ఘన నివాళి



**ప్రజాపక్షం/ములుగు:** విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసి అమరులైన పోలీసులకు ములుగు జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ ఐపిఎస్ అమరవీరుల కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీస్ అధికారులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ మనం పోలీస్ ఫ్లాగ్ డేను గంభీరంగా పాటిస్తున్నామని, ఈ రోజు మన దేశశాంతి భద్రత కోసం ప్రజల రక్షణ కోసం తన ప్రానాలను అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకునే రోజు 1959 అక్టోబర్ 21 రోజు లడాక్లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా దళాల దాడిలో పది మంది ధైర్యవంతులైన భారతీయ పోలీసులు సరిహద్దులను కాపాడుతూ వీరమరణం పొందారు. ఆ ఘటన స్మారకార్థంగా ప్రతి సంవత్సరం ఈ రోజు దేశవ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డేని నిర్వహిస్తామన్నారు. ఈ రోజు మనం తలవంచు ఆ వీరుల త్యాగానికి నివాళులు అర్పిస్తున్నామన్నారు. వారి పేర్లు స్మారక స్థూపాలపై చెక్కబడి ఉంచవచ్చు కానీ వారి ఆత్మ వారి ధైర్యం వారి సేవ మనందరిలో సజీవంగా ఉన్నాయన్నారు. పోలీస్ సేవల అనేది ఉద్యోగం కాదని, అది ఒక బాధ్యత అన్నారు. త్యాగం, ప్రజాసేవ పట్ల అంకితభావం, ప్రతి పోలీస్ అధికారి విధులకు బయలుదేరినప్పుడు తేదీన భద్రత కోసం కృషి చేయడానికి తమ ప్రాణాన్ని పణంగా పెట్టి ప్రజల భద్రత కోసం కృషి చేయడానికి సిద్ధంగా ఉంటాడన్నారు. ఇదే మన వృత్తి యొక్క మహత్యమన్నారు. ములుగు జిల్లా సవాళ్లతో కూడిన అడవి ప్రాంతాలు మావోయిస్టు ప్రభావిత మండలాలు, దూర గ్రామాలు ఉన్నప్పటికి మావోయిస్టు ప్రజలతో మండలాలు, దూర గ్రామాలు ఉన్నప్పటికి మన సిబ్బంది ధైర్యంగా నిబద్ధతతో విధులను నిర్వహిస్తున్నారన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ నేరాల నిరోధం వరదలు, అత్యవసర పరిస్థితులలో ప్రజలకు సహాయం చేయడంలో ములుగు పోలీసులు నిరంతరం ముందంజలో ఉన్నారన్నారు. ఈ రోజు మనం పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద నిలబడి త్యాగాన్ని స్మరించి వారి పరంపరను కాపాడడానికి మనమందరం ప్రతిజ్ఞ చేద్దామన్నారు. మన బాధ్యతలను నిజాయితీ క్రమశిక్షణ, కరుణ, నైతిక భావంతో నిర్వర్తిద్దామన్నారు. ఎందుకంటే మన అమరులు విలువల కోసం తమ ప్రాణాలను అర్పించారన్నారు. అనంతరం ములుగు డిఎస్పి రవీందర్ 2024 సంవత్సరం నుండి 2025 వరకు దేశవ్యాప్తంగా ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల వివరాలను తెలియజేస్తూ వారికి స్మరిస్తూ నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా ఎస్పి పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్చంతో నివాళులు అర్పించారు. అదేవిధంగా అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా పోలీస్ యంత్రాంగం, అందరూ పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పి పోలీస్శాఖ తరుపున బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమరవీరుల కుటుంబ సభ్యులు, డిసిఆర్పి డిఎస్పి కిషోర్ కుమార్, ములుగు డిఎస్పి రవీందర్, సిఐలు శ్రీనివాస్ దయాకర్, సురేష్, రమేష్, ఆర్యలు, స్వామి, సంతోష్, తిరుపతి, వెంకటనారాయణ, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

నివాళులర్పించిన ఎమ్మెల్యేలు, కలెక్టర్లు



**ప్రజాపక్షం/హనుమకొండ :** శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోఅమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు,వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద , స్నేహ శబరిష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహేత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి వరుణ్ రెడ్డి,ఎన్ సి సి గ్రూప్ కమాండర్ కర్నల్ సచిన్ అన్నారావు, కర్నల్ రవి,డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, ప్రభాకర్ రావు శ్రీనివాస్, బాలస్వామి,రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ. వి శ్రీనివాస్ రావుతో పాటు ఏ.సి.పిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్. ఐలు పోలీస్ . అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ స్పర్జన్ సారథ్యంలో సాయుధ పోలీసులు శోక్ శస్త్ర చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతి, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరులైన పోలీస్ అధికారులకు నివాళులు అర్పించగా, అమరవీరుల కుటుంబాలను గౌరవిస్తూ వారికి బహుమతులు అందజేశారు.అనంతరం పోలీస్ హెడ్క్వార్టర్ నుంచి అశోక జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యేలు, అధికారులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు, పోలీస్ ఉన్నతాధికారులు, అమరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేధిక ప్రాంగణంలో జాతీయ స్థాయిలో అమలవుతున్న జాతీయ ఆహార భద్రత, పోషణ మిషన్ (ప్యాడీ), జాతీయ నూనెగింజల మిషన్ (గ్రౌండ్నట్) కింద రైతులకు విత్తానాలను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సిఎం రేవంత్రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. రైతే దేశానికి వెన్నుముక, రైతు బలంగా ఉంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అందుకే ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా రైతులకు మద్దతుగా నిలుస్తుందన్నారు.రైతులు పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. రైతులకు అవసరమైన సహకారం అందించడానికి ఎల్లప్పుడు తాను ముందుంటానని, రైతు కష్టానికి గౌరవం దక్కేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఏఓ అంబికా సోని, ఎఎంసి చైర్పర్సన్ మంజుల భాస్కర్, ఎడిఏ పరుశురాం నాయక్, కర్ణాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుమారస్వామి, ఏఈఓలు వెంకటేష్, రాధిక, ప్రవళిక, మహేష్, దీపక్, రైతులు, తదితరులున్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామాలు, గిరిజన తండాల అభివృద్ధి ధ్యేయంగా ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. మండలంలోని పెద్దతండా బి, దుబ్బతండాలో స్ట్రీట్ లైట్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహకారంతో గిరిజన తండాలకు, గూడాలకు నిధులు మంజూరి చేయించారని ఈ నిధులతో తండా ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవి, హరిలాల్, ఏఎంసీ డైరక్టర్ అశోక్, అనిల్, అశోక్, మాణిక్యరావు, హాథీరామ్, వెంకట్, శ్రీను, నవీన్, సురేష్, రాజు, గణేష్చ చంద్రు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

వరుస లారీ ప్రమాదాలతో ప్రజల్లో భయాందోళన

**ప్రజాపక్షం/ తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో అతివేగంగా దూసుకొచ్చిన ఒక గ్రానైట్ లారీ జాతీయ రహదారిపై ఉన్న డివైడర్ను ఢీకొట్టడంతో తృటిలో పెను ప్రమాదం తప్పినట్లయింది. మంగళవారం పట్టణ కేంద్రంలో తెల్లవారు జామున బస్టాండ్ సమీపంలోని సిగ్నల్ వద్ద ఒక గ్రానైట్ లారీ అదుపు తప్పి రోడ్డు మధ్యలోని డివైడర్ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదం ధాటికి లారీ క్యాబిన్ పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది. ఢీకొట్టిన ప్రభావంతో లారీలో ఉన్న భారీ గ్రానైట్ రాళ్లు రహదారిపై ఒక్కసారిగా జాతీయ రహదారిపై పడ్డాయి. అదృష్టవశాత్తు ఆ సమయంలో ఎవరూ ఈ రహదారిపై లేకపోవడంతో తృటిలో పెనుప్రమాదం తప్పినట్లయింది. ఈ ఘటనలో లారీ ఇంజన్ భాగం ధ్వంసం కాగా, డ్రైవర్, క్లీనర్లు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తంలో వారిని ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న తొర్రూరు సీఐ టి.గణేశ్, ఎస్ఐలు జి.ఉపేందర్, శివరామకృష్ణ తమ పోలీసు సిబ్బందితో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి డ్రైవర్ నిద్ర మత్తే కారణమా లేదా వాహనంలో ఏదైనా సాంకేతిక లోపమా అన్న దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జాతీయ రహదారిపై పడి ఉన్న పెద్ద గ్రానైట్ రాళ్లను తొలగిస్తున్నారు.



**వరుస ప్రమాదాలతో భయాందోళన చెందుతున్న ప్రజలు....**

ఇటీవల మండలంలోని ఫత్తేపురం గ్రామ శివారులో నిద్రమత్తులో డ్రైవర్ కోళ్ల వ్యాన్ను రాంగ్ డైరెక్షన్లో నడపడంతో కోళ్ల వ్యాన్ బోల్తాపడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో పాటు సోమవారం దీపావళి పండుగ రోజు కూడా తొర్రూరు పట్టణంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద మరో లారీ డివైడర్ను ఢీకొట్టిన సంఘటన చోటు చేసుకుంది. అలాగే రెండు రోజుల క్రితం లారీ గొర్రెల మందపైకి దూసుకెళ్లిన ఘటనలో గొర్రెలు మృతి చెందిన సంఘటన మరువకముందే మంగళవారం గ్రానైట్ లారీ ఢీకొట్టడంతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. ఈ ప్రమాదాలకు కారణంగా నిద్ర మత్తులో వాహనాలను నడపడం ప్రాణాలకు ముప్పు తెస్తుందని సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రాత్రివేళల్లో వాహనాల నియంత్రణకు ప్రత్యేక పహారా వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ‘ఇందూ’ ఫ్లాట్లు,విల్లాలకు రిజిస్ట్రేషన్ చేయండి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఇందూ ప్రాజెక్ట్‌లోని (కూకట్‌పల్లిలోని 555 యూనిట్లుబండ్లగూడలోని 524 యూనిట్లు) ఫ్లాట్లు, విల్లాలకు రిజిస్ట్రేషన్లకు చర్యలు తీసుకోవాలని ‘ఇందూ’ప్రాజెక్ట్ గృహ యజమానులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అరణ్యహరితలో ఇందూ ప్రాజెక్ట్ యజమానుల సమావేశం జరిగింది.ఫ్లాట్లు,విల్లాలరిజిస్ట్రేషన్లవిషయంలోపదేళ్లుగా జరుగుతున్న జాప్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. 2006లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టులు అనేక సంవత్సరాలు నిలిచిపోయి, కొంతభాగం మాత్రమే2016నాటికి పూర్తయిందని, కొత్త మేనేజ్‌మెంట్‌బాధ్యతవహించేందుకునిరాకరించిందనియజమానులు తెలిపారు.



























Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com